తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

4-11-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 276 పేజీలు: 10+4 వెల: 6.50



వయనాడ్ ప్రజల్లో పోరాట పటిమ ఎక్కువ : ప్రియాంక 5లో

ఇరాన్‌పై చర్యకు అమెరికా భారీ యుద్ధ విమానాలు


# ఆధార్, రేషన్‌కార్డు ఉంటేనే ఉచిత గ్యాస్



## రెండు మూడు కనెక్షన్లు ఉన్నా రాయితీ ఒక్కదానికే

## కనెక్షన్లకు, కార్డుల మధ్య పొంతన లేదు: సిఎం చంద్రబాబు

## కెవైసి తప్పనిసరి అంటున్న డీలర్లు

**విజయవాడ నవంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** అర్హులైన ప్రతి లబ్ధిదారు కుటుంబానికి దీపం 2.0 కింద ఉచిత సిలిండర్ అందచేస్తామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ఇప్పటికే పథకాన్ని ప్రారంభించామన్నారు. ఈ పథకానికి ఆధార్, రేషన్ కార్డు తప్పనిసరి అన్నారు. ఈ దిశలో లబ్ధిదారులకు అవగాహన కలిగిస్తున్నట్లు వివరించారు. ఒక క్రమ పద్ధతిలో గత నెలలో బుకింగ్ ప్రారంభించామన్నారు. గత నెల 31వ తేదీనుంచి సిలిండర్లా అందించే ప్రక్రియను ప్రారంభించారు. ప్రతి నాలుగు నెలలకు ఒక పర్యాయం ఒకటి చొప్పున గ్యాస్ సిలెండర్లు ఇస్తామన్నారు. ఇందుకు సంబంధించి 'ఎక్స్' వేదికగా సిఎం చంద్రబాబు కీలక సమాచారం అందించారు. దీపం- పథకానికి సంబంధించి సంబంధిత అధికారులు ప్రజలకు అవగాహన కలిగిస్తున్నారన్నారు. ఈపథకానికి తాము అర్హత,.అనర్హతకు సంబంధించి అనుమానాలు నివృత్తి చేస్తున్నారనారు, రాష్ట్రంలోని మొత్తం రేషన్ కార్డులతో పోలిస్తే అర్హుల సంఖ్య తక్కువగా ఉంది. ఆధార్, రేషన్ కార్డు, గ్యాస్ కనెక్షన్ అధారంగా రాయితీ వర్తింపజేస్తున్నామని వాటి వివరాలు లేకపోవడంతోనే అర్హుల సంఖ్య తగ్గిందని అధికారులు వివరిస్తున్నారు. రాష్ట్రంలో 1.54 కోట్ల గృహ వినియోగ వంటగ్యాస్ కనెక్షన్లు ఉంటే. తాత్కాలిక అంచనా ప్రకారం ఉచిత సిలిండర్‌కు 1.08 కోట్ల కనెక్షన్లు అర్హత పొందాయి. కానీ, రేషన్ కార్డులు 1.48 కోట్లు ఉన్నాయి. కొంత మందికి గ్యాస్ కనెక్షన్ రేషన్ కార్డులున్నా ఆధార్ ఇవ్వకపోవడంతో అర్హత పొందలేకపోయారు. వీరంతా ఆధార్ అనుసంధానించుకుంటే దీపం 2.0 పథక అర్హుల సంఖ్య పెరుగుతుంది. వంటగ్యాస్ రాయితీ పొందాలంటే రేషన్ కార్డు ఆధార్ గ్యాస్ కనెక్షన్ తప్పనిసరి. కుటుంబ సభ్యులలో ఎవరి పేరుమీద కనెక్షన్ ఉందో ఆ వ్యక్తి పేరు రేషన్ కార్డులో ఉంటే రాయితీ వస్తుంది. భార్య పేరుతో రేషన్ కార్డు భర్తపేరుతో గ్యాస్ కనెక్షన్ ఉన్నా అర్హులే. ఒక రేషన్ కార్డులోని సభ్యుల పేర్లతో రెండు/మూడు కనెక్షన్లున్నా రాయితీ ఒక్క కనెక్షన్‌కే వర్తిస్తుంది. టిడిపఇఇ హయాంలో ఇచ్చిన దీపం కనెక్షన్లకూ దీపం 2.0పథకం వర్తిస్తుంది. గ్యాస్ రాయితీ జమకావాలంటే ఈ కెవైసి పూర్తి చేసుకోవాలి. సిలిండర్ అందాక 48 గంటల్లో ఇంధన సంస్థలే రాయితీ సొమ్మును లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తాయి. సమస్యలుంటే 1967 నంబరుకు ఫోన్ చేయొచ్చు. గ్రామ/వార్డు సచివా లయాల్లో తహసీల్దారు కార్యాలయాల్లో పౌర సరఫరాల అధికారుల్ని సంప్రదించవచ్చు. వంట గ్యాస్ రాయితీ పొందేందుకు కెవైసి తప్పనిసరి అని ఇంధన సంస్థల డీలర్లు స్పష్టం చేస్తున్నారు. దీంతో లబ్ధిదారులు పెద్దఎత్తున గ్యాస్ డీలర్ల వద్దకు వెళ్తుండటంతో రద్దీ తలెత్తుతోంది. ప్రభుత్వం దీనిపై దృష్టి సారించాలి. గతంలో గ్యాస్ సిలిండర్ డెలివరీ సమయంలో ఈ కెవైసి తీసుకోవాలనే ప్రతిపాదన వచ్చింది. తర్వాత దాన్ని అమలు చేయలేదు. ఇప్పటికైనా ఆ విధానం అమలయ్యేలా చూడాలి. గ్రామ/వార్డు సచివాలయ సిబ్బందితో అయినా ఈ కెవైసి తీసుకోవాలి.



## ముహూర్తం సమీపిస్తున్నవేళ

# మొగ్గు హ్యారిస్‌కే!

## అమెరికాలో ట్రంప్, హ్యారిస్ పోటాపోటీ

**వాషింగ్టన్, నవంబరు 3:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోలింగ్‌కు తేదీ సమీపిస్తున్నకొద్దీ అటు రిపబ్లికన్లు, ఇటు డెమొక్రాట్లలోప్రచారం హోరాహోరీ సాగుతోంది. రెండుసార్లు హత్యాయత్నంతో ట్రంప్‌కు సానుభూతి పెరిగిందని భావించినా ఆయన చేసిన వివాదాస్పద ప్రకటనలు కొంత ఆయనకు అవరోధం అయ్యాయి. పైగా డెమొక్రాట్లనుంచి రెండోసారి పోటీనుంచి బైడెన్ తనంతతాను తప్పుకుని ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్‌ను ఎండార్స్ చేసినప్పటినుంచీ కూడా ట్రంప్‌కు ప్రచారంలోను, >>2



ఆదివారం చిన్నారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న హోంమంత్రి అనిత

## చిన్నారిపై హత్యాచారం

# అత్యంత బాధాకరం

## హత్యాచారానికి గురైన పాప తల్లిదండ్రులకు రూ. 10 లక్షల పరిహారం చెక్కు అందించిన హోంమంత్రి అనిత

**వడమాలపేట, నవంబరు 3 ప్రభాతవార్త:** చిన్నారిపై జరిగిన సంఘటన దురదృష్టకరమని బాధిత తల్లి దండ్రులను క్షమాపణ అడిగానని హోంమంత్రిగా వంగలపూడి అనిత పేర్కొన్నారు. ఆదివారం వడమాలపేట మండలం ఏఎం పురం ఎస్టీ కాలనీకి వెళ్లి చిన్నారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా చిన్నారి తల్లిదండ్రులకు రూ.10 లక్షలు చెక్కును అందజేశారు. జరిగిన సంఘటన దురదృష్టకరమని బిడ్డను తీసుకురాలేకపోయినా మీ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. హంతకుడికి కచ్చితంగా రెండు, మూడు నెలలలోనే శిక్ష పడుతుందని ధైర్యం చెప్పారు. పది వరకు చదువుకున్న పాప తండ్రి మధు ఏదైనా చిన్నఉద్యోగం ఇప్పించామనికోరగా ఎంపీ డి.ప్రసాద రావు హామీ ఇచ్చారు. అలాగే ఎస్టీ కాలనీ ఇల్లు మంజూరు చేయిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం హోంమంత్రి మీడియాతో మట్లాడుతూ ముఖ్యమంత్రి ఇలాంటి హత్యాచారాలపై ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నా రన్నారు. గత ప్రభుత్వంలో అనేక హత్యా >>2

## ఇరిగేషన్.. ఇండస్ట్రీ

# ఇదే మా నినాదం

- భోగాపురం-మూలపేట మధ్య కోస్టల్ కారిడార్
- జిల్లాలో టైటానియం కాంప్లెక్స్ ఏర్పాటుకు సన్నాహాలు
- వలసల నివారణే లక్ష్యం
- కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు



ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**శ్రీకాకుళం, నవంబరు 3 ప్రభాతవార్త:** వలసలను నివారించడమే ధ్యేయంగా శ్రీకాకుళం జిల్లా సమగ్రాభివృద్ధికి ఎన్డీఎ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు స్పష్టం చేశారు. భోగాపురం ఎయిర్‌పోర్టు, మూలపేట పోర్టులను అనుసంధానిస్తూ కోస్టల్ కారిడార్ నిర్మాణానికి డిపిఆర్‌లు రూపొందిస్తున్నామని అన్నారు. తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇరిగేషన్, ఇండస్ట్రీ ఈ రెండు మా ప్రాధాన్యతలని అన్నారు. జిల్లాలో నాలుగు ప్రధాన నదులున్నాయని వీటిపై గడచిన ఐదేళ్లలో ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని అన్నారు.

వంశధార ఫేజ్ 2, స్టేజ్ 2 పనులను జూన్ 2025 నాటికి పూర్తి చేయడమే లక్ష్యమని అన్నారు. పలాస మండలంలో కేదారిపురం వద్ద మూడు కిలోమీటర్ల పైపులైన్ వేసి పలాస కాశీబుగ్గ జంట పట్టణాలకు మంచినీటి అందిస్తామని, బాహుదానిపై పలు కీలక పనులు కోసం రూ.30 కోట్లు అవసరమని, ఈదుపురంలో ఎత్తిపోతల పథకం, 11 ఓపెన్ హెడ్ ఛానెళ్లు, పైడిగాం ప్రాజెక్ట్ అభివృద్ధికి ఈ నిధులు వెచ్చిస్తామని అన్నారు. మూలపోర్టు సమీపంలో పదివేల ఎకరాల ల్యాండ్ బ్యాంక్ ఉందని, 20 వేల కోట్ల టర్నోవర్ జరిగేలా బీచ్ సాండ్ ప్రాజెక్టులు అభివృద్ధి చేస్తామని అన్నారు. ఇసుక నుంచి ముఖ్య ఖనిజాలను వేరుచేసే టైటానియం కాంప్లెక్స్‌ను ఇక్కడ స్థాపిస్తామని అన్నారు. మూలపేట సమీపంలో ఎయిర్‌పోర్టు నిర్మాణానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. నరసన్నపేట జమ్ముజంక్షన్‌నుంచి ఇచ్ఛాపురంవరకు జాతీయ రహదా >>2





## 11 నుంచి

# అసెంబ్లీ

## అదే రోజున బడ్జెట్

**విజయవాడ నవంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 11 నుంచి ప్రారంభం కానున్నాయి. అదే రోజు ఉదయం 10 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టనుంది. ఇప్పటివరకూ ఉన్న ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఈ నెలాఖరులతో ముగియనుంది. ఈ నేపథ్యంలో పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు.

కనీసం పదిరోజుల పాటు సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. బడ్జెట్‌తో పాటు ఇతర బిల్లులను సభ ముందుకు తీసుకురానుంది. ఇప్పటికే అసెంబ్లీలో చర్చించే అనేకంశాలు, బిల్లులకు సంబంధించి మంత్రి మండలి ఆమోదం తెలిపింది. అసెంబ్లీ సమావేశాలకు ముందు ఈ నెల8న మంత్రి మండలి సమావేశమయ్యే అవకాశం ఉంది.

## అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్

## భూసేకరణకు

# కన్సల్టెన్సీ

**విజయవాడ నవంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూసేకరణ రూపొందించే కీలక బాధ్యతను సీఆర్డీయే ఫైనాన్షియల్ కన్సల్టెంట్‌కి అప్పగించనున్నట్లు ఆ సంస్థ అధివర్గాల సమాచారం ఆసక్తిగల సంస్థల నుంచి బిడ్‌లు ఆహ్వానిస్తూ శనివారం నోటిఫికేషన్ జారీచేసింది. బిడ్‌ల దాఖలుకు ఈ నెల 28 వరకు గడువు వచ్చింది. 2018లో నోటిపై చేసిన ఎలైన్‌మెంట్ ప్రకారం ఐఆర్ఆర్ నిర్మాణానికి అవసరమైన భూమి కోసం భూసేకరణ విధానాల్లో దేన్ని అనుసరిస్తే మంచిదన్న విషయాన్ని కన్సల్టెన్సీ >>2

## నిర్బంధ సెలవుపై గనుల అధికారులు!

**విజయవాడ నవంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** గనుల శాఖలో పలువురు అధికారులను సెలవుపై పంపే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. ఆ దిశలో ఉత్తర్వులు సిద్ధమవుతున్నాయి, గత ప్రభుత్వ హయంలో ఏకపక్షంగా వ్యవహరించారనే ఆరోపణలు పలువురు అధికారులపై తలెత్తాయి. వారి కొందరిపై ఇప్పటికే ప్రభుత్వం శాఖాపరంగా చర్యలు తీసుకుంది. కొందరు అధికారులు కేసులను ఎదుర్కొంటున్నారు. 12 మంది అధికారులను గత వారం సెలవులోపంపారు. ఇదే కోవలో మరి కొంత మంది అధికారులపై చర్యలు తీసుకునే దిశలో తాజాగా మరో జాబితాను సిద్ధం చేసినట్లు కీలక సమాచారం. వీరంతా గత ప్రభుత్వంలో ఆనాటి అధికార పార్టీ నేతలతో అత్యంత >>2

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

## - మంత్రి జనార్ధన్‌రెడ్డి

**రాయచోటి, నవంబరు 3, ప్రభాతవార్త:** అన్నమయ్య జిల్లా రాయచోటి కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ఆదివారం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆధ్వర్యంలో రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖామంత్రి మరియు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బసి జనార్ధన్‌రెడ్డి అధ్యక్షతన ప్రారంభమైన జిల్లా అభివృద్ధి సమీక్షా కమిటటీ సమావేశంలో ఆయన ప్రసంగించారు. రెవెన్యూ, పిజిఆర్ఎస్, సామాజిక పింఛన్లు, పౌరసరఫరాలు, దీపం-2, అన్నా క్యాంటీన్లు, ఉచిత ఇసుక విధానం అమలు, రోడ్లు భవనాలు, రవాణా, వ్యవసాయ అనుబంధ శాఖలు, వైద్య ఆరోగ్యం, ఎడ్యుకేషన్, పంచాయతీరాజ్, ఎంజిఎన్ ఆర్ఇజిఎస్, ఆర్‌డబ్ల్యూఎస్, స్కిల్ డెవలప్‌మెంట్, గ్రామ వార్డు సచివాలయాలు, సంక్షేమం తదితర అంశాలపై చర్చించారు. సిఎం నారా చంద్రబాబు నాయుడు అన్నమయ్య జిల్లాకు నన్ను ఇన్‌ఛార్జి మంత్రిగా నియమించడం జరిగింది. అన్నమయ్య జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 4 స్థానాల్లో ఎన్డీఎ కూటమి విజయం సాధించి అధికారాన్ని కైవసం చేసుకోవడంలో అన్నమయ్య జిల్లా >>2

## ద్రవిడ వర్సిటీ ఔట్‌సోర్స్ ఉద్యోగుల

# భవిష్యత్తు డోలాయమానం!

## అనుమతులు పొందిన పోస్టుల కంటే అధికంగా ఉద్యోగులు

## కాంగ్రెస్..వైకాపా పాలనలో ఇష్టారాజ్యంగా ఉద్యోగాల కల్పన!

## ప్రభుత్వానికి నివేదిక అందించనున్న విచారణ కమిటీ

## ప్రభుత్వం పైనే ఉద్యోగుల ఆశలు!



**కుప్పం, నవంబరు 3 ప్రభాతవార్త:** ద్రవిడ భాషలు, సంస్కృతి పరిరక్షణ కోసం ఏర్పాటైన ద్రవిడ విశ్వవిద్యాలయంలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వంపై పూర్తి నమ్మకాన్ని పెట్టుకున్నారు. 27 సంవత్సరాల చరిత్ర గల ద్రవిడ వర్సిటీలో గత కొన్నేళ్లుగా ఔట్ సోర్సింగ్ విధానంలో చిత్తూరుకు చెందిన గౌసియా ఏజెన్సీ కింద 254మంది పనిచేస్తున్నారు. వీరిలో పలువురు అటెండర్లు, వాచ్‌మెన్లు, గార్డెనర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, సెక్యూరిటీ గార్డులుగా ఉన్నారు. ప్రస్తుతం సుమారు 15-16 ఏళ్లుగా పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులు కూడా ఉన్నారు. 2004-14 మధ్యకాలంలో కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రంలో అధికారంలో వచ్చింది.

ఆ పదేళ్ల కాలంలో వర్సిటీలో అప్పటి నేతల పలుకుబడులు ఉపయోగించి అత్యధిక సంఖ్యలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ద్రవిడ వర్సిటీలో చేరి పోయారు. ఒదశలో ద్రవిడ వర్సిటీలో విద్యార్థులు తక్కువ, ఉద్యోగులు ఎక్కువగా ఉన్నారనే చర్చ సైతం జరిగింది. అప్పట్లో ద్రవిడ వర్సిటీకి దూర విద్యా విధానం (డిస్టెన్స్ ఎడ్యుకేషన్) కాసుల పంట కురిపించేది. ఈ నేపథ్యంలో దూర విద్య విభాగంకు వచ్చిన నిధులతోనే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు చెల్లిస్తూ వచ్చేవారు. ద్రవిడ వర్సిటీ దూరవిద్యా విధానంలో చేపట్టిన పిహెచ్‌డి ప్రవేశాలు, పట్టాల ప్రదానం గతంలో వర్సిటీ ప్రతిష్టను దేశవ్యాప్తంగా దిగజార్చాయి. ద్రవిడ వర్సిటీ సర్టిఫికెట్లు అంటేనే పలు రాష్ట్రాల్లో అప్పట్లో ప్రవేశాలు లభించడం కష్టంగా మారింది. ఈ నేపథ్యంలో దూరవిద్య విధానంలో ప్రవేశాలు తగ్గడంతో ఆదాయం కూడా గణనీయంగా తగ్గిపోయింది. తదనంతరం అధికారంలో వచ్చిన తెలుగుదేశం పార్టీ హయాంలో కూడా >>2

# ఇసుక అక్రమ రవాణాపై కొరడా

## మాఫియా వెనుక ఎవరున్నా చర్యలు: అధికారులకు సిఎం కీలక ఆదేశాలు

**విజయవాడ నవంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** ఇసుక పాలసీని ఓ ప్రహసనంగా మార్చే దిశలో వ్యవహరిస్తున్న కొందరు నాయకులు, ప్రజా ప్రతినిధులు తమ వైఖరిని మార్చు కోవాలని సిఎం నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. ఇసుక లభ్యత అధికంగా ఉండే ఎన్టీఆర్ జిల్లాలో ప్రభుత్వ విధానాలను పరిహాసం చేసే దిశలో కొందరు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు వైఖరి ఉందని ఆయన మండిపడ్డారు. ఆయన ఆ మేరకు ఇసుక మాఫియాను ప్రోత్సహిస్తున్నట్లు అభియోగాలు ఎదుర్కొంటున్న టిడిపి నేతలను, వారికి అండగా నిలుస్తున్నారనే విమర్శలున్న ప్రజా ప్రతినిధులను నేరుగా హెచ్చరించినట్లు కీలక సమాచారం. ఇసుక విధానంలో ఏపీలో నూతన ప్రభుత్వం పూర్తి మార్పులు చేసింది. సినరేజీలేకుండా ఇసుకను ప్రభుత్వం అందిస్తోంది. తవ్వకాలకు సంబంధించి వాహనాలు ఇతర అంశాల్లో కొన్ని మార్గదర్శకాలను విధించింది. అయితే ఇందుకు భిన్నంగా ఇసుక తవ్వకాలు, అక్రమ రవాణా జరుగుతుంది.

ఈ వ్యవహారంపై అధికార పార్టీ నేతలపై వస్తున్న విమర్శలు నేపథ్యంలో సిఎం చంద్రబాబు ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటుచేసి, వారిని హెచ్చరించారు. అటువంటి వారిపై చర్యలుంటాయని స్పష్టం చేసారు. ఇసుక అక్రమ నిల్వలు. రవాణాకు పాల్పడే వారెవ్వరైనా చర్యలు తీసుకోవాలని, వారిపై కేసులు నమోదు చేయాలని సంబంధిత అధికార యంత్రాంగాన్ని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ జిల్లాలో ఇసుక అక్రమ రవాణాపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. ఆయన ఆదేశాలను అనుసరించి ఏపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనాలు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. అక్రమంగా ఇసుక నిల్వ ఉంచిన రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు చేపట్టాలని పోలీసులకు జారీ చేసిన ఆదేశాల్లో స్పష్టం చేసారు. ఈ క్రమంలో టెక్నాలజీ సాయంతో పటిష్టమైన నిఘా పెట్టాలని ఆదేశించింది.

అనధికారిక ఇసుక డంప్‌లను నిల్వ ఉంచిన, అక్రమంగా తరలించిన వారిపై కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలను సిపి రాజశేఖర్ బాబు ఆదేశించారు. మైలవరం, నందిగామ, జగ్గయ్యపేటలో ఇసుక మాఫియా ఆగడాలపై వరుస ఫిర్యాదుల నేప థ్యంలో సిపి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశారు. ఇసుక అక్రమ రవాణా అడ్డుకొనేందుకు టాస్క్ ఫోర్స్, లా అండ్ ఆర్డర్ పోలీసులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. ఇసుక రవాణాచేసే టిప్పర్లకు ఉన్న జీపీఎస్‌లను కమాండ్ కంట్రోల్‌కు అనుసం ధానం చేసి పర్యవేక్షణ చేయాలని అధికారులకు సీపీ ఆదేశాలు జారీ చేశారు. సీఎం చంద్రబాబు ఇసుక అక్రమ రవాణా అంశానికి సంబంధించి కొందరు శాసనసభ్యులకు, ఒక మంత్రికి ఇసుక వ్యవహారాల్లో తలదూరుస్తున్న వారిని దూరంగా పెట్టాలని నేరుగా ఆదేశించినట్లు సమాచారం.



ఆదివారం వయనాడ్‌లో నిర్వహించిన బహిరంగ సభకు హాజరైన ప్రియాంక గాంధీ

# మొగ్గు హ్యారిస్‌కే!

>> పాపులారిటీలో కూడా కొంత వెనుకబాటు తనమే కనిపిస్తోంది మరో 48 గంటల్లోపోలింగ్‌కు వస్తున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఇపుడు స్వింగ్‌స్టేట్స్ పాపులారిటీ కీలకంగా మారుతోంది. చివరి రెండురోజుల్లోను ఇద్దరు అభ్యర్థులమధ్య ముఖాముఖీ పోటీ అత్యంత పతాకస్థాయికి చేరినట్లు తెలుస్తోంది. పెన్సిల్వేనియాలో ట్రంప్‌కు ఒకటిశాతం పెరిగి 49శాతంగా ఉంటే కమలా హ్యారిస్‌కు 48శాతం విజయావకాశాలు పెరిగాయి. అలాగే ఎగ్జిట్‌పోల్స్‌లో జార్జియా రాష్ట్రంలో డొనాల్డ్ ట్రంప్‌కు 50శాతం ఓట్లు పోల్ అవుతాయని అంచనావేస్తే కమలా హ్యారిస్ రెండుశాతం వెనుకబడి 48శాతం ఓట్లు సాధించగలరన్న అంచనాలు వస్తున్నాయి. ఇక నార్త్‌కరోలినా ప్రాంతంలో అటురిపబ్లికన్ ట్రంప్, ఇటు డెమొక్రాట్ అభ్యర్థి కమలా హ్యారిస్ ఇరువురు కూడా పోటాపోటీగా ఉన్నారు. 48శాతం ఇరువురికీ ఓట్లు పోల్ అవుతాయని పరిశీలకులు అంచనా. అయితే నార్త్‌కరోలినాలో మరికొన్ని గంటలు గడిచేసరికి హ్యారిస్ ఒకటిశాతం పాపులారిటీ పెంచుకుని 49శాతం ఓట్లు సాధించుకోగలరని చెపుతున్నారు. ఇక ఆరిజోనా రాష్ట్రం పరంగాచూస్తే ఆరిజోనాలో ట్రంప్ ముందంజలో ఉన్నట్లు తెలుస్తోంది. అదే డెమొక్రాట్ అభ్యర్థి కమలా హ్యారిస్ విస్కాన్సిన్‌లో విజయావకాశాల్లో ముందంజలో ఉన్నట్లు ఎగ్జిట్ పోల్ సర్వేలు వెల్లడిస్తున్నాయి. అలాగే నెవాడా, నెబ్రాస్కా, న్యూయార్క్, కాలిఫోర్నియా, లోవాల్లో కూడా ట్రంప్, హ్యారిస్ హోరాహోరీగా కొనసాగుతున్నారు. ఎన్నడూలేని విధంగా అధ్యక్ష ఎన్నికలపై రోజువారి అప్‌డేట్స్ వస్తుండటంతో ప్రపంచ దేశాలుసైతం అమెరికా అధ్యక్ష ఎన్నికలపై ఎంతో ఉత్కంఠతో ఎదురుచూస్తున్నాయి. 5వ తేదీ మంగళవారం పోలింగ్ జరుగుతుంది. ఇప్పటికే సుమారు ఎనిమిది కోట్లమంది ముందస్తుగా ఓటు హక్కు వినియోగించుకోవడంతో ఇక మిగిలిన వారికోసం అమెరికా పోల్ యంత్రాంగం విస్తృత ఏర్పాట్లుచేస్తోంది. గతనెల 27వ తేదీ మాడిసన్ స్క్వేర్‌లోజరిగిన సభలో ఒకరిపబ్లికన్‌వక్త ప్యూర్టోరికోను చెత్తతోపోల్చడంతోట్రంప్‌కు మైనస్ అయింది. ట్రంప్ మద్దతుదారులందరినీ బైడెన్ చెత్తతో పోల్చడం కూడా మరింత వివాదాలకు దారితీసింది. చివరకు ప్యూర్టోరికో వాగ్వాదాలు హ్యారిస్‌కే ప్లస్ అయింది. అంతేకాకుండా గతనెల 29న శ్వేతసౌధం వద్ద ఉన్న నేషనల్‌మాల్‌వద్ద జరిగిన పబ్లిక్‌మీట్‌లో హ్యారిస్ సభకు వేలాదిగా హాజరుకావడం కూడా రిపబ్లికన్లకు ఆందోళన పెంచుతోంది. నవంబరు ఐదో తేదీ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు వచ్చే ఏడాది జనవరిలోనే ప్రమాణ స్వీకారంచేస్తారు. విజయం సాధించిన 11 వారాల తర్వాతనే వారు ప్రమాణస్వీకారంచేయాల్సి ఉంటుంది.
తొలుత నవంబరులో ఎన్నికయిన అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం మార్చి 4వ తేదీ జరిగేది. ఇందుకోసం సుమారు నాలుగు నెలల సమయం పడుతూ ఉండేది. అమెరికాలోగ్రేట్ డిప్రెషన్ సందర్భంగా ఎదురయిన అనుభవాలు పరిగణనలోనికితీసుకుని ఎన్నికనుంచి ప్రమాణ స్వీకారానికిమధ్యలో ఉన్న గ్యాప్‌ను మూడునెలలకు కుదించారు. ఇందుకోసం 1933లో సవరణతెచ్చారు. ఆ సవరణ ప్రకారం నవంబరులో ఎన్నికైన అధ్యక్షుడు జనవరి 20వ తేదీ ప్రమాణస్వీకారంచేస్తారు.



కేదార్‌నాథ్ ఆలయం మూసివేస్తున్న సందర్భంగా ఆదివారం పోటెత్తిన భక్తులు

## దాతలను మరింత ప్రోత్సహించేందుకు

# టిటిడి కార్యాచరణ!

## అన్ని ట్రస్ట్‌లు, పథకాలకు విరాళాల సేకరణ

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రపంచ ప్రసిద్ధి గాంచిన హిందూ ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం దాతలను ప్రోత్సహించే దిశగా కార్యాచరణ సిద్దంచేస్తున్నట్లు తెలుస్తోంది. భక్తులకు సేవలందించడమేగాక ప్రజలకు అవసరమైన వైద్యం, విద్య పరంగా మెరుగైన సేవలందించేందుకు టిటిడి ఇప్పటికే చొరవ చూపుతోంది. ఇందుకోసం తిరుమల తిరుపతి దేవస్థానం అమలుచేస్తున్న పలు రకాల ట్రస్ట్‌లు, పథకాలను దాతల విరాళాలతోనే నిర్వహిస్తున్నారు.
ఎస్వీఅన్నప్రసాదం, ఎస్వీ ప్రాణదానం, విద్యాదానం, గోసంరక్షణట్రస్ట్, వేదపరిరక్షణ ట్రస్ట్, ఎస్వీ సర్వశ్రేయట్రస్ట్, బాలాజీ ఆరోగ్యవరప్రసాదిని ట్రస్ట్, కాటేజీ దాతల పథకం వంటి అనేక రకాల పథకాలు టిటిడి నిర్వహిస్తోంది. ఈ విభాగాలన్నిటికీ ఒక డిప్యూటీ ఇఒను నియమించి పర్యవేక్షిస్తోంది. వీటిల్లో ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు ఇప్పటికే దేశవిదేశాల్లోని కోటీశ్వరులైన, ధనవంతులైన భక్తులు దాతలుగా వేలకోట్లరూపాయలు విరాళాలుగా ఇచ్చారు. ప్రాణదానం ట్రస్ట్‌కు విరాళాలు అందుతున్నాయి. ఇదివరకు టిటిడి దాతల నుంచి నగదు రూపంలో (డిడిలు, చెక్కులరూపంలో)మాత్రమే విరాళాలు సేకరిస్తోంది. ఇలా పెద్దమొత్తంలో విరాళాలిచ్చిన దాతలకు టిటిడి పలు రకాల ప్రయోజనాలను కల్పిస్తోంది. తిరుమలకు వచ్చిన దాతలకు ఏడాదిలో వసతి, శ్రీవారి దర్శనంలో ప్రత్యేక సౌకర్యాలు కేటాయిస్తుంది. ఇప్పుడు టిటిడి అధికారులు ఎంతో ప్రతిష్టాత్మకంగా తిరుపతిలో శ్రీపద్మావతి చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని సుమారు 300కోట్ల రూపాయల అంచనాతో నిర్మిస్తోంది. ఇప్పటికే తిరుపతిలోని బర్డ్ ఆస్పత్రి ప్రాంగణంలో పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం ఏర్పాటుచేసి సుమారు వెయ్యిమందికి పైగా చిన్నపిల్లలకు ఉచితంగా గుండె శస్త్రచికిత్సలు నిర్వహించారు. ఇప్పుడు నిర్మించనున్న పద్మావతి మల్టీ సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణంలో భాగంగా అవసరమైన వైద్యపరికరాలు విరాళంగా అందించినా ఆ దాతలకు ప్రయోజనాలు అందించేలా ప్రణాళికలు గత పాలకమండలినే రూపొందించింది. వస్తురూపంలోకూడా విరాళాలిచ్చిన దాతలకు అన్ని రకాల ప్రయోజనాలు వర్తింపజేసేలా నిర్ణయించారు.
ఇప్పటికే పలురకాల ట్రస్ట్‌లు, పథకాలకు లక్షల మంది దాతలు ఉన్నారు. ఈ దాతలను మరింతగా ప్రోత్సహించి గోసంరక్షణతోబాటు ప్రాణదానట్రస్ట్‌ను, ఆరోగ్యవరప్రసాదినిని మరింత బలోపేతం చేసి పటిష్టంగా అమలుచేయడానికి చూస్తున్నారు. ఇప్పటికే టిటిడి తిరుమల వెంకన్నకు గోఆధారిత వ్యవసాయంతో పండించిన పంటల ఆహారపదార్థాలతో తయారుచేసిన నైవేద్యం సమర్పిస్తోంది. ఈ నైవేద్యం భక్తులకు పంపిణీచేస్తున్నారు. దాతలు తమ విరాళాలను ఈ హుండీ ద్వారా,ఆన్‌లైన్‌లో, తమతమ బ్యాంకు అకౌంట్ల నుంచి కూడా పంపే సౌలభ్యం తీసుకువచ్చారు.

# పనిచేయాలి

>> కీలకపాత్ర పోషించిందన్నారు. అందుకు అన్నమయ్య జిల్లా ప్రజలందరికీ ఎన్డీఎ ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలిపారు. అందరూ కలిసి కట్టుగా జిల్లా అభివృద్ధికి కృషి చేద్దామని ఆయన పేర్కొన్నారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఈ 4 నెలల కాలంలోనే ఏవైతే ప్రజలకు అందాలో మరియు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని వంద రోజుల్లో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంతో వాడవాడలో ప్రజలు ప్రభుత్వానికి నీరాజనాలు పలికారని తెలిపారు. లోకేష్‌బాబు నేతృత్వంలో విద్య ఐటీ రంగాల అభివృద్ధి చెందడంతో పాటు రాయలసీమను సస్యశ్యామలం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

# త్వరలో తెలంగాణ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క బస్సు యాత్ర

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, నవంబరు3:** త్వరలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బస్సు యాత్ర చేపట్టనున్నారు. డిసెంబర్ లేదా జనవరిలో తెలంగాణలోని 36 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ బస్సు యాత్ర చేయనున్నట్లు తెలిసింది. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన నేపథ్యంలో.. ఎన్నికలకు ముందు 2023లో చేసిన పాద యాత్రలో తాను పర్యటించిన ప్రదేశాలను సందర్శించనున్నారు. ప్రజలు ఎదుర్కొన్న సమస్యలు అధికారం వచ్చాక పరిష్కార మయ్యాయో లేదో వారిని అడిగి తెలుసుకోనున్నారు.

# అత్యంత బాధాకరం

>> చారాలు జరిగాయి. అప్పుడు రాని వారు అందరూ నేడు ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు రాజకీయ లబ్ధి కోసం పాకులాడడం సరైనది కాదని దేవుడు కూడా ఇలాంటి వారిని క్షమించడన్నారు. గత ప్రభుత్వ హయాంలో సీసీ కెమెరాలు నిర్వీర్యం చేసి గంజాయి, నకిలీ మద్యం విచ్చల విడిగా యువతకు అలవాటు అయ్యేలా చేశారని దాని పర్యవశానమే ఇలాంటి ఘటనలు అన్నారు. గత ప్రభుత్వ హయాంలో పోలీసు శాఖను నిర్వీర్యం చేశారని విమర్శించారు. మా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధి గల ప్రభుత్వమని బాధితుల పక్షాన నిలబడడమే కాదు, ఎలాంటి సంఘటనలు జరగకుండా మహిళలకు అండగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**వైఎస్సార్సీ హయాంలో పోలీసు వ్యవస నిర్వీర్యం**

పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేసింది గత వైసీపీ ప్రభుత్వం అని రాష్ట్ర హోంశాఖ మంత్రి అనిత అన్నారు. తిరుపతి జిల్లా వడమాలపేట మండలం అలివేలు మంగాపురం ఎస్టీ కాలనీలో గత రెండు రోజుల క్రితం అత్యాచారానికి గురై హత్య కావింపబడిన మూడేళ్ల బాలిక కుటుంబ సభ్యులను పరామర్శించి రాష్ట్ర ప్రభుత్వం తరపున పది లక్షల రూపాయల నష్ట పరిహారం అందించడానికి ఆదివారం రేణిగుంట విమానాశ్రయానికి వచ్చిన రాష్ట్ర హోంమంత్రి అనిత విమానాశ్రయ పోర్టికోలో విలేకరులతో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారు. ఆడపిల్లల రక్షణ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిత్తశుద్ధితో పని చేస్తున్నారన్నారు. సంఘటనలు జరిగిన 24 నుంచి 48 గంటల లోపు నిందితులను సరైన ఆధారాలతో పట్టుకుని రిమాండ్‌కు పంపుతున్నామన్నారు. అంతేకాకుండా అలాంటి వారికి త్వరితగతిన శిక్షలు పడడానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టు, ఫోక్సో యాక్టు అమల్లో ఉన్నాయన్నారు. ప్రత్యేక కోర్టు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి హై కోర్టును కోరినట్టు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో చిన్న పిల్లలు కూడా గంజాయి వ్యసనానికి బానిసలు అయ్యారన్నారు. ఎన్‌డీఏ ప్రభుత్వం వచ్చిన తరువాత గంజాయిని పూర్తిగా నియంత్రించగలిగామన్నారు. మహిళల రక్షణ శాంతిభద్రతల విషయంలో రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు చేపడుతున్న విధానం ప్రజారంజకంగా ఉందన్నారు. విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా దిశ యాప్ ఎక్కడుంది అంటూ విలేకరులనే ప్రశ్నించారు. దిశ యాప్ గతంలో ఫ్రెంట్ లైన్ అనే పేరుతో ఉండేదని ఆ యాప్‌ని దిశ యాప్‌గా వైసీపీ ప్రభుత్వం మార్పు చేసిందన్నారు.

# భూసేకరణకు కన్సల్టెన్సీ

>> సూచిస్తుంది. భూమి సేకరించాలంటే ఎంత ఖర్చవుతుంది? భూ సమీకరణ విధానాన్ని అనుసరిస్తే రైతులకు తిరిగి ప్లాట్లు ఇవ్వాలి కాబట్టి ఎంత భూమి తీసుకోవాలి? ఈ రెండు విధానాల్లోని సానుకూలప్రతికూలాంశా లేంటన్న విషయాన్ని అధ్యయనంచేసి కన్సల్టెన్సీ సంస్థ సిఫారసులు చేస్తుంది.

# ఇదే మా నినాదం

>> రిని ఆరు లైన్లుగా రూపొందిస్తామని, కళింగపట్నం-పార్వతీపురం రోడ్డు, అలాగే బత్తిలి-అలికాం రోడ్డు జాతీయ రహదారుల సంస్థ పరిధిలోకి వెళ్లేలా ప్రయత్నాస్తామని అన్నారు డోల-పోలాకి-నౌపడ రోడ్డు అభివృద్ధికి జాతీయ రహదారి సంస్థకు నిధులు అడిగామని, శ్రీకాకుళం నగరం చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు ప్రతిపాదన కూడా చేశామని అన్నారు. ప్రసాదం అనే కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టు ద్వారా జిల్లాలో అరసవిల్లి, శ్రీకూర్మం దేవాలయాలను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రపంచ ప్రసిద్ధ దేవాలయానికి ప్రసాదం పథకం ద్వారా నిధులు తెస్తామని టెంపుల్ సర్క్యూట్ టూరిజం అభివృద్ధి చేయాలి. కోడి రామ్మూర్తి స్టేడియం త్వరగా పూర్తి చేస్తాం. పాత్రునివలసలో 33 ఎకరాల్లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నాం. ఖేలో ఇండియా పథకంలో ప్రతిపాదనలు పూర్తి చేశాం. నాలుగు ప్రత్యేక సింథటిక్ స్పోర్ట్స్ మైదానాలు నిర్మిస్తున్నాం. మన జిల్లాకు చెందిన అంతర్జాతీయ క్రీడాకారిణి కరణం మల్లేశ్వరి సహాయాన్ని కోరాము. జిల్లాలో క్రీడాభివృద్ధికి ఆమె సమయాన్ని వెచ్చిస్తామన్నారు. అంతకు ముందు శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రం చుట్టూరింగ్ రోడ్డు ప్రతిపాదన సిద్ధమవుతుందని చెప్పారు. ఆముదాలవలస-శ్రీకాకుళం రోడ్డు నిర్మాణం కోసం ఇటీవల రూ.5.5 కోట్లు విడుదల చేశామని, ఇంకా రూ.10 కోట్లు విడుదల చేస్తామని, రోడ్డు నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయనున్నట్లు చెప్పారు. కోడి రామ్మూర్తి స్టేడియం, కరకట్టలు, వమరవెల్లి లిఫ్ట్ ఇరిగేషన్, జిల్లా కేంద్రంలోని ప్రధాన ముఖ ద్వారాలు, ప్రధాన కూడళ్లు, అరసవిల్లి, శ్రీకూర్మం దేవాలయాల అభివృద్ధిని వచ్చే రెండేళ్లలో పూర్తి చేసి చూపిస్తామని చెప్పారు.

# భవిష్యత్తు డోలాయమానం!

>> వచ్చిన నిధులతో వర్సిటీ అధికారులు తాత్కాలిక ఉద్యోగులకు వేతనాలు సర్దుబాటు చేసేవారు. గత వైఎస్సార్సీపాలనలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కష్టాలు అధికమయ్యాయి. నెలల తరబడి వేతనాలు అందకపోవడంతో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు వర్సిటీలో సమ్మె చేపట్టారు. ఓసారి ఆర్నెల్ల వేతనాలకు, మరోమారు ఏడాది కాలం వేతనాలకు తాత్కాలిక ఉద్యోగులు విధులు నిర్వహిస్తూనే సమ్మెను కొనసాగించారు. కాగా వేతనాలు అందక సుమారు ముప్పై మంది ఉద్యోగులు సెలవుపెట్టారు. ఈ నేపథ్యంలో మరలా సిఎం చంద్రబాబునాయుడు బాధ్యతలు చేపట్టగానే ఇచ్చిన హామీ మేరకు తాత్కాలిక ఉద్యోగులకు 2.86కోట్లమేర నిధులను వేతనాల రూపంలో మంజూరు చేశారు. అయితే వర్సిటీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాల సమస్యపై ఉన్నతాధికారులు నియమించిన కమిటీ ఇక్కడ పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఖ్య చూసి ఆశ్చర్యం వ్యక్తం చేసింది. కర్నూలు ఉర్దూ యూనివర్సిటీ విసి ఆచార్య షావలిఖాన్, తిరుపతి ఎస్వీయు మాజీ డిఆర్ వరదరాజులు శనివారం వర్సిటీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధించి వర్సిటీ ఉపకుల పతి ఆచార్య దొరస్వామి, రిజిస్ట్రార్ ఆచార్య కిరణ్‌కుమార్‌లతో చర్చించారు. కాగా వర్సిటీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలకు సంబంధించి ప్రభుత్వం గతంలోనే కేవలం 28మందికి మాత్రమే అనుమతులు ఇచ్చిందనే విషయం వెలుగుచూసింది.
అయితే ప్రస్తుతం 224మంది పనిచేస్తున్న నేపథ్యంలో వీరిలో ఇంకా ఎంతమంది ఉద్యోగులు వర్సిటీకి అవసరం అనే అంశంపై కమిటీ ప్రభుత్వానికి నివేదిక అందించనుంది. ఈ నేపథ్యంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల్లో ఎంత మందిని కొనసాగిస్తారనే ఉత్కంఠత నెలకొంది. అయితే మున్ముందు రాష్ట్ర ప్రభుత్వం ద్రవిడ వర్సిటీకి అనుగుణంగా ఇంజనీరింగ్ కాలేజ్ ఏర్పాటుతో పాటు వెటర్నరీ, అగ్రికల్చర్ కోర్సులు ప్రారంభించే అవకాశాలు మెండుగా ఉండడంతో పాటు వర్సిటీకి అనుబంధంగా కొన్ని కళాశాలలను గుర్తించనున్న నేపథ్యంలో మిగతా తాత్కాలిక ఉద్యోగులకు కూడా అక్కడే అవకాశం ఉంటుందని ఈనేపథ్యంలో ప్రభుత్వం తమను కూడా యధావిధిగా కొనసాగించి న్యాయం చేస్తుందని తాత్కాలిక ఉద్యోగులు భావిస్తున్నారు.

# అధికారులు!

>> సన్నిహితంగా ఉండి, వారు చెప్పినట్లు చేసి, లీజుదారులు క్వారీల యజమానులను ఇబ్బందులకు గురిచేసిన అధికారులు ఉన్నట్లు శాఖ పరమైన విచారణలో ప్రభుత్వం గుర్తించింది. ఇప్పుడు వీరినీ సెలవులో పంపాలని భావిస్తున్నారు. రెండోవిడత పంపేవారిలో కొందరు అసిస్టెంట్ డైరెక్టర్లు, అసిస్టెంట్ జియాలజిస్టులు, రాయల్టీ ఇన్‌స్పెక్టర్లు ఎక్కువగా గనులశాలఖ సర్వేయర్లు ఉంటారంటున్నారు. గతంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాల్లో పనిచేసిన ఏడి ఒకరు అప్పటి అధికార పార్టీనేతలకు పూర్తి స్ధాయిలో సహకరించినట్లు ఆరోపణలున్నాయి. ప్రస్తుతం ఆయన ఉమ్మడిగుంటూరు జిల్లాలో ఏడీగాఉన్నారు. ఆయన్ను సెలవుపై పంపుతారని సమాచారం. గతం ప్రభుత్వంలోని గనుల మంత్రి కోటరీలో వ్యక్తిగా పేరున్న ఓ కీలక అధికారిపై చర్యలు తీసుకోవాలని ఒత్తిళ్లు ఉన్నట్లు తెలిసింది.

## వారం - వర్జ్యం

తేది : 04-11-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
తదియ రా.11.25
అనూరాధ, ఉ.8.03
వర్జ్యం మ.2.03-3.45
దు.ము.12.22-1.08 2) మ.2.40-3.26
శుభసమయం : ఉ.6.00-7.00,
సా.3.50-4.30
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. ఆర్థిక పరిస్థితి కొంతవరకు అనుకూలం.

**వృషభం :** బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. మీలోని ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయి.

**మిథునం:** రుణవత్తిడులు ఎదురై చికాకులు పెడతాయి, కొంతవరకు తీరుస్తారు. సన్నిహితుల కలయిక.

**కర్కాటకం :** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**సింహం:** కుటుంబ సభ్యుల నుండి ధనలాభం పొందుతారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్పలాభాలు పొందుతారు.

**కన్య :** సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. సంతానం అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు.

**తుల :** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తిచేస్తారు. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుండును.

**వృశ్చికం:** రుణవత్తిడుల నుండి బయటపడతారు. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**ధనుస్సు:** ఆరోగ్యం, వాహనాల విషయాలలో కాస్త మెలకువ అవసరం. కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మకరం:** ఉద్యోగాలలో స్థానమార్పులు పొందుతారు. శ్రమానంతరం ఫలితం దక్కుతుంది. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**కుంభం:** గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా సాగుతాయి. అనుకోని అవకాశాలు పొందుతారు.

**మీనం :** శత్రువులు సైతం మిత్రులుగా మారి సాయం అందిస్తారు. నూతన వస్తు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Bodoland Territorial Council Secretariat, KOKRAJHAR
Results of 03/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:18
1st Prize Rs.100000/- 951641
2nd Prize Rs.7000/- 42686

SINGAM SERIES Dr No:18
1st Prize Rs.100000/- 199652
2nd Prize Rs.7000/- 49428

THE GOVERNMENT OF BODOLAND
Results of 03/11/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:18
1st Prize Rs.100000/- 926371
2nd Prize Rs.7000/- 87499

THANGAM SERIES Dr No:18
1st Prize Rs.100000/- 614989
2nd Prize Rs.7000/- 73227

KUIL SERIES Dr No:18
1st Prize Rs.100000/- 112961
2nd Prize Rs.7000/- 24549

ROSA SERIES Dr No:18
1st Prize Rs.100000/- 157486
2nd Prize Rs.7000/- 76485

ABBLE SERIES Dr No:18
1st Prize Rs.100000/- 738718
2nd Prize Rs.7000/- 82446

NALLANERAM SERIES Dr No:18
1st Prize Rs.100000/- 274147
2nd Prize Rs.7000/- 16175

[illegible]



# బిసి విద్యార్థి మృతిపై మంత్రి సవిత దిగ్భ్రాంతి

**విజయవాడ, నవంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయనగరం బీసీ హాస్టల్ విద్యార్థి ఆకస్మిక మృతిపై రాష్ట్ర బీసీ ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విద్యార్థి మృతకి గల కారణాలను తక్షణమే అందజే యాలని బీసీ సంక్షేమ శాఖాధికారులను మంత్రి ఆదేశించారు. ఈ మేరకు ఆదివారం ఆమో ఒక ప్రకటన విడుదల చేశారు. విజయ నగరం పట్టణంలో ఉన్న బీసీ హాస్టల్‌లో ఏడో తరగతి చదువుతున్న శ్రీకాకుళం జిల్లా రణస్థలానికి చెందిన కొణతాల శ్యామలరావు ఎప్పటిలాగే ఆదివారం ఉదయం బ్రేక్‌ఫాస్ట్ తిన్నాడన్నారు. కొద్ద సేపతి తరువాత కళ్లు తిరుగుతున్నాయని తోటి విద్యార్థులతో చెప్పి కుప్పకూలిపోయాడన్నారు. ఈ విషయం హాస్టల్ సిబ్బందికి విద్యా ర్థులు తెలపగానే స్థానిక మహారాజా ఆసుపత్రికి తరలించారన్నారు. శ్యామలరావును పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు తెలిపారన్నారు. గుండెపోటుతో మృతిచెంది ఉండొచ్చుననే అనుమా నాలు వైద్యులు వ్యక్తం చేశా రన్నారు. పోస్టుమార్టం తరువాత పూర్తి విషయాలు వెల్లడవుతాయని తెలపారు. శ్యామలరావు మృతిపై విద్యార్థి తండ్రికి హాస్టల్ సిబ్బంది ఫోన్ ద్వారా సమాచారమిచ్చినట్లు మంత్రి తెలిపారు. ఎంతో భవిష్యత్తు కలిగిన విద్యార్థి శ్యామలరావు మృతి బాధాకరమైన విషయమన్నారు. ఘటనపై పూర్తిస్థాయి వివరాలివ్వాలని తక్షణమే అందజే యాలని విజయనగరం జిల్లా బీసీ సంక్షేమ శాఖా ధికారులను ఆదేశించామన్నారు. విద్యార్థి కుటుం బానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి సవిత ఆ ప్రకటనలో తెలిపారు.

# రోడ్ల మరమ్మతులకు ఎస్‌డీఎంఎఫ్ నుంచి రూ.361 కోట్లు

**విజయవాడ నవంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో రోడ్లు అభివృద్ధి ఏపీ ప్రభుత్వం ఒక కార్యచరణతో ముందుకు వెళ్తుంది. అందులో భాగంగా భారీగా నిధులు మంజూరు చేసింది. తక్షణం పనుల ప్రారంభానికి ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ సిసోదియా కీలక ఉత్తర్వులు జారీ ఇచ్చారు. ఈ ఉత్తర్వుల్లో రాష్ట్రంలో ఆర్అండ్‌బీ శాఖ పరిధిలో దెబ్బతిన్న రహదారుల శాశ్వత పునరుద్ధరణతోపాటు జిల్లా ప్రధాన రోడ్లు, రాష్ట్ర హైవేల పనులకు ప్రభుత్వం రూ.360.76 కోట్లు మంజూరు చేసింది. రాష్ట్ర జిల్లా ప్రధాన రహదారులకు రూ.140 కోట్లు ఆర్అండ్‌బీ రహదారుల పునరుద్ధరణకు రూ. 220.76 కోట్ల చొప్పున రాష్ట్ర విపత్తు ఉపశమన నిధి నుంచి మంజూరు చేస్తూ రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ సిసోదియా శనివారం ఉత్తర్వులు జారీ ఇచ్చారు. రోడ్ల మరమ్మతులు , కంప తొలగింపునకు రూ.210 కోట్లకు పరిపాలన అనుమతులు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# తల్లి, కూతుళ్లపై దాడి.. నగలు, నగదు చోరీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 3, ప్రభాతవార్త:** తల్లి కూతుళ్ళపై గుర్తు తెలియని దుండగులు దాడి చేసి బంగారు వెండి నగలతోపాటు నగదు దోచుకుపోయిన ఘటన మండలంలోని, సాగిపాడులో జరిగింది. గోపాలపురం ఎస్సై సతీష్ తెలిపిన వివరాలు ప్రకా రం శనివారం రాత్రి సాగిపాడు గ్రామానికి చెందిన బమిడిపాటి శ్రీనివాస్ తన కుమార్తె సాయి సుప్రజాను హైదరాబాద్ బస్ ఎక్కించేందుకు కొయ్యలగూడెం తీసుకెళ్ళాడు. ఆ సమయంలో తన భార్య శారద, ఆమె తల్లి సూర్యకాంతం మాత్రమే ఇంట్లో ఉన్నారు. పథకం ప్రకారం ఇదే అదునుగా భావించిన దుండగులిద్దరు ఫేస్ మాస్క్‌లు ధరిం, టోపీలు పెట్టుకుని ఆ ఇంట్లోకి చోరబడి ఆ తల్లి కూతుళ్ళిద్దరిపై దాడి చేశారు. ఇనుప రాడ్లతో వారిద్దర్ని బలంగా కొట్టారు. దీంతో తీవ్ర రక్తస్రావమై రక్తపు మడుగులో వారు కొట్టుమిట్టాడుతున్న సమయంలో బీరువాలోని 30 కాసుల బంగారు వస్తువులు, వెండి వస్తువులతో పాటు సుమారు రూ.6 లక్షల నగదును దోచుకుపోయారని ఎస్సై తెలిపారు. ఆ పరిస్థితుల్లో తీవ్రంగా దెబ్బలుతిన్న తల్లికూతుళ్ళు.. గావు కేకలు పెట్టడంతో స్థానికులు విని పరుగున వచ్చి తీవ్ర గాయాలతో ఉన్న వారిని వైద్యం అందించేందుకు రాజమండ్రి ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి హుటాహుటీన వెళ్లి పరిశీలించారు. వెంటనే వేలిముద్ర నిపుణులను, పోలీస్ జాగిలాలను రప్పించి ఇంటిని, పరిసరాలను పరిశీలించారు. బాధితురాలు శ్రీనివాస్ భార్య శారద ఇచ్చిన ఫిర్యాదుపై దేవరపల్లి సిఐ నాయక్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సతీష్ వెల్లడించారు. కేసు దర్యాప్తుకు దేవరపల్లి ఎస్సై సుబ్రహ్మణ్యం కూడా సహకరించారు. ఈ ఘటనతో ప్రశాంతంగా ఉన్న ఈప్రాంతప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.

# రూ.44లక్షల విరాళంతో ఒకరోజు అన్నప్రసాదం వితరణ

## దాతపేరున,స్వయంగా వడ్డించే అవకాశం



**తిరుమల,నవంబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** ఏడకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం దేశవిదేశాల నుండి వస్తున్న భక్తులకు తిరుమల,తిరుపతిలో కలపి రోజుకు సరాసరి 2.50లక్షలమంది భక్తులు అన్నప్రసాదాలను స్వీకరిస్తున్నారు. లక్షలాదిమంది భక్తులకు రుచిగా,శుచిగా నాణ్యతతో కూడిన పదార్థాలతో అన్నప్రసాదాలను తిరుమల తిరుపతి దేవస్థానం అందిస్తోంది. భక్తుల రద్దీ,అన్నప్రసాదాలు స్వీకరిస్తున్న భక్తుల సంఖ్య కూడా పెరగడంతో అవసరమైన మోరకు దాతలైన భక్తుల కోరిక మేరకు అన్నప్రసాదం ట్రస్ట్‌కు ఒకరోజు విరాళ పథకం ప్రారంభించిన విషయం విదితమే.

**అన్నప్రసాద వితరణకు విరాళాల వివరాలు:** శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థమ్ తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు రుచిగా, శుచిగా అన్నప్రసాదాలు వడ్డించేందుకు దాతలు ముందుకు వస్తున్నారు. అంతేగాక పుట్టినరోజు, వివాహవార్షికోత్సవం, ఇతరత్రా ప్రాధాన్యత రోజుల్లో దాతలైన భక్తులు తమ పేరున భక్తులకు అన్నప్రసాద వితరణ చేసే అవకాశం కల్పించారు. ఇందుకు ఒకరోజు పూర్తిగా 44లక్షలు రూపాయలు విరాళం అందించాల్సి ఉంటుంది. ఉదయం అల్పాహారం కోసం 10లక్షలు రూపాయలు, మధ్యాహ్నం భోజనం కోసం 17లక్షలు, రాత్రి భోజనం కోసం 17లక్షలు అందించి దాతలు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించవచ్చు. విరాళం అందించిన దాత పేరును మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో ప్రదర్శిస్తారు. దాతలు కోరిక మేరకు వారే స్వయంగా ఒకరోజు ఇక్కడ అన్నప్రసాద వితరణ చేయొచ్చు. తిరుమలకొండకు వచ్చిన భక్తులు ఆకలి అనేది తెలియకుండా అక్షయ పాత్రలా వచ్చిన ప్రతి ఒక్క భక్తుడికి రుచిగా అన్నప్రసాదాలు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలోనేగాక మరికొన్ని ప్రాంతాల్లో అన్నప్రసాదాలు అందిస్తున్నారు.

**తిరుమలలో అన్నప్రసాదాలు ప్రాంతాలు:** దేశవిదేశాల నుండి ఏడుకొండలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు తిరుమలలో రుచిగా, శుచిగా పలు ప్రాంతాల్లో అన్నప్రసాదాల కౌంటర్లు ఏర్పాటుచేసి పంపిణీ చేస్తున్నారు. మాతృశ్రీ వెంగమాంబ అన్నప్రసాద భవనం, వైకుంఠం క్యూకాంప్లెక్స్ 1,2,లోని కంపార్టుమెంట్లు, వృద్ధులు,దివ్యాంగులు వేచి వుండే కాంప్లెక్స్, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన కంపార్టుమెంట్లు, ప్రదాన కల్యాణకట్టలో టీ,కాఫీ, పాలు అందిస్తున్నారు. అన్నప్రసాద భవనంలో ఉదయం 8.30గంటల నుండి 10.30గంటల వరకు చట్నీతో కలిపి ఉప్మా, పొంగళి, సేమ్యా ఉప్మా అందిస్తారు. ఉదయం 10.30గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ,తిరిగి సాయంత్రం 5గంటల నుండి రాత్రి 10.30గంటల వరకు చక్కెరపొంగలి, చట్నీ,అన్నం, కూర,సాంబారు,రసం ,మజ్జిగతో భక్తులకు వడ్డిస్తున్నారు. అన్నప్రసపాదాల తయారీకి రోజుకు 14నుండి 16.5టన్నుల బియ్యం, 6.5టన్నుల నుండి 7.5టన్నుల కూరగాయలు వినియోగిస్తున్నారు. తిరుపతిలో గోవింద రాజస్వామి ఆలయం, శ్రీనివాసం వసతిసముదాయం, విష్ణునివాసం కాంప్లెక్స్‌లు,రుయా ఆస్పత్రి, స్విమ్స్, ప్రసూతి ఆస్పత్రి,బర్డ్, ఎస్వీయూ ఆయుర్వేద ఆస్పత్రి, తిరుచానూరులోని అన్నప్రసాద భవనంలో భక్తులకు ఉచితంగా అన్నప్రసాదాలు అందిస్తున్నారు.

# నెల్లూరు జిల్లా సమీక్షా సమావేశంలో అలిగి వెళ్లిపోయిన ఎంపి వేమిరెడ్డి

**నెల్లూరు అర్బన్, నవంబరు 3, ప్రభాతవార్త:** నెల్లూరు నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా రివ్యూ మీటింగ్‌లో నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ఘోర అవమానం జరిగింది. అధికారుల తప్పిదంతో ఖంగుతిన్న మంత్రులు,జిల్లా పరిషత్ కార్యాలయంలో రివ్యూ మీటింగ్‌లో హోస్ట్‌గా వ్యవహరించిన నెల్లూరు రూరల్ ఆర్డివో మంత్రులకు స్వాగతం పలికే కార్యక్రమంలో భాగంగా బొక్కేలు సమర్పించి వేమిరెడ్డి పేరును విస్మరించడంతో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి స్టేజి మీద నుండి అలిగి వెళ్లిపోవడం జరిగింది. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని సముదాయించేందుకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రిపొంగూరు నారాయణ స్టేజి మీద నుండి స్వయంగా వెళ్లినా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మంత్రులను పట్టించుకోకుండా జిల్లా పరిషత్ కార్యాలయం నుండి బయటకు వెళ్లిపోయారు.



ఆదివారం జరిగిన నెల్లూరుజిల్లా సమీక్షా సమావేశం నుంచి అలిగి వెళ్లిపోతున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి. సముదాయిస్తున్న మంత్రి రామనారాయణ రెడ్డి

# డిసెంబరు 16న రైల్వే పెన్షన్ అదాలత్

## పెన్షనర్లు రేపటిలోగా వినతులు సమర్పించాలి

**గుంతకల్లు రైల్వే,నవంబరు 3,ప్రభాతవార్త:** దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న రైల్వే పెన్షనర్ల సమస్యలను పరిష్కరించేందుకై డిసెంబరు 16న రైల్వే పెన్షన్ అదాలత్-2024ను నిర్వహిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు సీనియర్ డిపిఓ జయశంకర్ చౌహాన్,సీనియర్ డిఎఫ్ఎం పగడాల వి రామిరెడ్డి,అఖిల భారత రిటైర్డ్ రైల్వేమెన్స్ ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్/గుంతకల్లు డివిజనల్ కార్యదర్శి డాక్టర్ వి సుంకప్ప, కోశాధికారి డాక్టర్ జి వీరన్నలు తెలిపారు. రైల్వేలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసినవారు,వారికి రావలసిన సెటిల్‌మెంట్ బకాయిలు,పెన్షన్‌కు సంబంధించిన సమస్యలు,వైద్య చికిత్సలకై రైల్వే ఆసుపత్రులలో ఆర్ఇఎల్‌హెచ్ఎస్ పథకంలో సమస్యలున్న వారు, ఉమ్మీద్ కార్డుల సమస్యలను ఎదుర్కొంటున్న వారు, మరణించిన ఉద్యోగిపై ఆధారపడిన వారు,తమ తమ సమస్యలను నిర్ణీత దరఖాస్తులో వివరించి ఈ నెల 5లోపు సంబంధిత ఆధార పత్రాలను జతచేసి,తెలుగు రాష్ట్రాల రైల్వే జోనల్ ప్రధాన కేంద్రంలో పనిచేసిన వారు తమ దరఖాస్తులను ప్రిన్సిపల్ చీఫ్‌పర్సనల్ ఆఫీసర్,దక్షిణ మధ్య రైల్వే,సికింద్రాబాద్ వారికి అలాగే జోన్ పరిధిలోని హైదరాబాద్,సికింద్రాబాద్, విజయవాడ, గుంతకల్లు,గుంటూరు,నాందేడ్ పనిచేసిన వారు ఆయా డివిజన్‌ల సీనియర్ డిపిఓలకు తిరుపతిలోని సిఆర్ఎస్,గుంటుపల్లి,లాలాగూడ వర్క్‌షాప్‌లలో పనిచేసే సిబ్బంది తమ తమ వర్క్‌షాప్ పర్సనల్ ఆఫీ సర్‌లకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఈ దరఖాస్తులను పర్స నల్, అకౌంట్స్,ఆయా విభాగాలకు చెందిన సం బంధిత ఉన్నతాధికారులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సెక్షన్ సిబ్బంది పెన్షనర్లకు న్యాయం చేసేందుకు సమ న్వయం తో పనిచేసి న్యాయం చేసేందుకు సాయశక్తులు కృషి చేస్తామని తెలిపారు.

# టిడిపి శాశ్వత సభ్యత్వం తీసుకున్న తెలుగు యువత ఉపాధ్యక్షుడు హాసీం బేగ్




**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్త:** జిల్లా టిడిపి కార్యాలయం లో రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు హాసీం బేగ్ టిడిపి పార్టీ శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్నారు. రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, కృష్ణా జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షులు,ఏపీఎస్ఆర్టీసి చైర్మన్ కొనకళ్ళ నారాయణల అధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ లక్ష రూపాయల శాశ్వత సభ్యత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు డాక్టర్ హాసీం బేగ్‌తో పాటు గొర్రెపాటి శ్రీనివాస్ చంద్,కొల్లు రవీంద్ర కుటుంబ సభ్యులు టిడిపి పార్టీ లక్ష రూపాయల శాశ్వత సభ్యత్వాన్ని సభ్యుల కరతాల ధ్వనుల మధ్య తీసుకున్నారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఆటవిక..అరాచకపాలన నడుస్తోంది

## 2027లో జమిలి ఎన్నికలు వస్తే విజయం మనదే

## ప్రభుత్వ మాజీ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి

## రెడ్‌బుక్ చూసి మా కుక్క కూడా భయపడదు: అంబటి

## అట్టహాసంగా భూమన ప్రమాణస్వీకారం



ఆదివారం ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్సార్సీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరిస్తున్న భూమన కరుణాకర్ రెడ్డి

**తిరుపతిరూరల్, నవంబరు 3 ప్రభాతవార్త:** రాష్ట్రంలో అటవిక...అరాచకపాలన కొనసాగుతుందని...కూటమి అధికారంలోకి వచ్చిన ఐదు నెలలు కాలంలో ప్రతిపక్ష పార్టీ నాయకులపై దాడులు, దౌర్జన్యాలు ఎక్కువైపోయాయని ప్రభుత్వ మాజీ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. ఆదివారం తిరుపతిలో ఉమ్మడి చిత్తూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా భూమన కరుణాకర్‌రెడ్డి ప్రమాణస్వీకారం అట్టహాసంగా జరిగింది. ప్రమాణస్వీకారానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసమే వైసిపి ఆవిర్భవించిందని, జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ దిశగా అడుగులు వేసారని గుర్తు చేసారు. రాష్ట్రంలో విద్య, వైద్యం కోసం వినూత్న దిశగా జగన్మోహన్‌రెడ్డి అడుగులు వేసారని, పార్టీలకు, కులాలకు మతాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు నెలలు కాలంలో దాదాపు 130 హత్యా చారాలు, హత్యలు జరిగాయని, రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయన్నారు. కోట్ల మంది హిందువుల మనోభావాలు దెబ్బతినేలా తిరుమల శ్రీవారి లడ్డులో కల్తీ జరిగిందని చెప్పడం చంద్రబాబు నాయుడు అబద్దపు ప్రచారానికి నిదర్శనమని పేర్కొన్నారు. తిరుపతిరూప రేఖలు మార్చిన ఘనత కూడా భూమనదే అన్నారు. రాష్ట్రంలో రాజకీయాలు భ్రష్టుపట్టాయని, చంద్ర బాబునాయుడు అమలు గాని హామీలు ఇచ్చి, మోసపూరిత హామీలతో కూటమి అధికారంలోకి వచ్చిందని యం.వి.సతీష్‌రెడ్డి దుయ్యబట్టారు. రిషికొండ పరిసర ప్రాంతంలోరూ.400కోట్ల రుపాయాలతో అద్భుత కట్టడం కట్టారని, తమకోసం కాదని, ప్రభుత్వ అవసరాల మేరకే భవనాలు నిర్మించారని విషయాన్ని చంద్రబాబు గుర్తు చేసుకోవాలన్నారు. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఓడించటానికి పులివర్తి నాని అంగబలం, ఆర్థిక బలం కలిగిన 25మంది ఏకమై సర్వశక్తులు ఒడ్డారన్నారు. జమిలి ఎన్నికలు వస్తే విజయం వైసిపిదే అని మాజీ ఎంపి విజయసాయిరెడ్డి అన్నారు. భూమన కరుణాకర్‌రెడ్డి ఎమ్మెల్యేగా, టిటిడి చైర్మెన్‌గా విస్తృతమైన సేవలు అందించారన్నారు. రెడ్‌బుక్ చూసి మా ఇంట్లో కుక్క కూడా భయపడదని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఎద్దేవ చేసారు. అమాయక ప్రజల మానప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేసారు. చిన్న బిడ్డల నుండి పెద్దవారి వరకు మహిళలపై అఘాయిత్యాలు జరుగుతుంటే ప్రశ్నించే పవన్ కళ్యాణ్ ఎక్కడ దాక్కున్నారని ప్రశ్నించారు. మాజీ మంత్రి రోజా మాట్లాడుతూ ఈవిఎం ప్రొడక్షన్స్‌తో కూటమి సర్కార్ ఏర్పడిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఆడ బిడ్డలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేసారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసిపి అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ చిత్తూరు, తిరుపతి జిల్లాలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకురావటానికి కృషి చేస్తానని తెలిపారు. పార్టీ కార్యకర్తలు, నాయకుల సమన్వయంతో పార్టీ బలలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. మాజీ మంత్రి నారాయణస్వామి మాట్లాడుతూ సర్వేలతో కాలం వెల్లబుచ్చకుండా పార్టీ క్యాడర్‌ను బలపరిచేలా ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో తిరుపతి ఎంపి గురుమూర్తి, మేయర్ డాక్టర్‌శిరీష, మాజీ ఎమ్మెల్యేలు కొరముట్ల శ్రీని వాసులు, బియ్యపుమధుసూదన్‌రెడ్డి, వైసిపినేత నూకతోటి రాజేష్, విజయానందరెడ్డి, భూమన అభినయ్‌రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం



# కొండనిండితే భక్తులకు కష్టాలే

## వరుస సెలవులతో వెంకన్న దర్శనానికి పడిగాపులు

**తిరుమల,నవంబరు 3 ప్రభాతవార్తప్రతినిధి:** వరుససెలవులు,వారాంతం కలసి రావడంతో కలియుగవైకుంఠం తిరుమల కొండపై భక్తులు దర్శన కష్టాలు తప్పడంలేదు. ఆదివారం కూడా కొండపై 1.30లక్షలమంది భక్తులు ఉన్నారు. కొండ పూర్తిగా భక్తజనసంద్రంగా మారింది. గత మూడురోజులుగా వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లలోని 32 కంపార్టుమెంట్లు నిండిపోయి భక్తులు వెలుపల క్యూలైన్లలో బారులుతీరారు. కిలోమీటర్లు క్యూలలలో, గంటలతరబడి నిరీక్షణ తప్పడంలేదు. స్వామివారి సర్వదర్శనానికి ఆదివారం మధ్యాహ్నానికి 20గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశ దర్శనానికి ఆరుగంటలపైగానే భక్తులు నిరీక్షిస్తున్నారు. ఆదివారం సాయంత్రం వరకు 49వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. ఇంకా 20వేలమంది భక్తులు అర్ధరాత్రివరకు దర్శనం చేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలిపాయి.



# ప్రజలు సంతోషంగా ఉండాలి

## మంత్రి నాదెండ్ల మనోహర్

**తిరుమల,నవంబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తెలుగురాష్ట్రాల ప్రజలకు మంచి జరగాలని, అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు రాష్ట్రమంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధిచెందేలా శ్రీవారి ఆశీస్సులివ్వమని వేడుకున్నానన్నారు. కటుంబంతో కలసి ఆదివారం ఉదయం విఐపి బ్రేక్‌లో వెంకన్నను దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. రంగ నాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి డిప్యూటీ ఇఒలు లోకనాథం, భాస్కర్ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# కపిలేశ్వర ఆలయంలో వేదోక్తంగా గణపతిహోమం

**తిరుమల,నవంబరు 3 ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా తిరుపతిలోని కపిలేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ఉదయం వేదోక్తంగా గణపతిహోమం ప్రారంభమైంది. కార్తీకమాసంతో ఆలయంలో నెలరోజులపాటు హోమమహోత్సవాలు నిర్వహిస్తారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన యాగశాలలో వినాయకస్వామి ప్రతిమకు విశేష అలంకరణలు చేశారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు అర్చక బృందం పూజ,జపం, గణపతిహోమం, లఘుపూర్ణాహుతి, నివేదన నిర్వహించారు. వినాయకునికి ప్రీతికరమైన కుడుములు, నెయ్యి అన్నం, అటుకులు, బెల్లం, అరటిపండ్లు తది తర అష్టద్రవ్యాలతో హోమం చేపట్టారు. 16 నామాలతో గణపతిని స్తుతించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ డిప్యూటీ ఇఒ దేవంద్రబాబు, ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.



ఆలయంలో లడ్డు తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఇఓ బాపిరెడ్డి

# శ్రీకాళహస్తీశ్వరాలయం ఇఒగా బాధ్యతలు స్వీకరించిన బాపిరెడ్డి

## ప్రసాదాల తయారీ కేంద్రం పరిశీలన

**శ్రీకాళహస్తి, నవంబరు 3 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం ఆలయ కార్యనిర్వహణాధికారిగా రెవెన్యూశాఖకు చెందిన టి.బాపిరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు బాధ్యతలు అప్పగించే కార్యక్రమాలను తిరుపతి ఆర్‌జెసి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డికి అప్పగించారు. ఆదివారం ఉదయం కుటుంబసభ్యులతో వచ్చిన ఆయనకు దక్షిణ గోపురం వద్ద స్వాగతం ఏర్పాటు చేసారు. స్వామి అమ్మవార్ల ఆలయంలో దర్శనం చేసుకున్న ఆయనకు గురు దక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించిన స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలను అందించారు. **నిత్యాన్నదాన పథకంలో భోజనం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇఒగా బాధ్యతలు స్వీకరించిన పాపిరెడ్డి దంపతులు మొదట కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించినట్లు సంతకాలు చేసారు. ఆయనకు వేదపండితులు సాదరంగా ఆశీర్వదించారు. కార్యాలయంలో స్వామి అమ్మవార్ల చిత్రపటాలకు పూజలు జరిపారు. ఆలయ కార్యాలయ ఉద్యోగులు ఇఒకు స్వాగతం పలికారు. ఆయనను దుశ్శాలువలతో ముంచెత్తారు. బాధ్యతలు స్వీకరించిన ఆయన మధ్యాహ్నం సామాన్యభక్తుల వలె నిత్యాన్నదాన పథకంలో భోజనం చేసారు. తరువాత భోజనంతయారి కేంద్రాన్ని పరిశీలించారు. పోటు సిబ్బందికి నాణ్యతలో రాజీ పడవద్దని భక్తులకు మంచి భోజనం అందించాలని సూచించారు.

**EASTERN POWER DISTRIBUTION COMPANY OF A.P. LTD**
Corporate Office, P&T Colony, Seethammadhara, Visakhapatnam-13.

**e-Tender Notice**

The APEPDCL invites e-Tender for the work of setting up of Grid Connected Solar Rooftop Systems for 166 Nos SC/ST residential consumers in Vadisaleru Village of Rangampeta Mandal in East Godavari district under Sub RESCO mode under PM Surya Ghar Yojana Scheme. Further details can be viewed in **www.apeprocurement.gov.in**. Contact Phone No: **0891 - 2582507/125/130/766.**

Advt-41 **Chief General Manager/EC & Solar Energy**

ఇతరులలో మంచిని చూడకపోవడం మనలో మంచితనం లేకపోవడాన్నే సూచిస్తుంది.

-మహాత్మాగాంధీ

# బంగ్లా ధోరణి సబబేనా?

ఒకప్పుడు భారత్ సాయంతో స్వేచ్ఛను సాధించుకున్న దేశం. భారత్ మద్దతుతో స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు పొందిన దేశం ఇప్పుడు భారత్‌పైనే కాలు దువ్వుతోంది. హిందూ మైనార్టీలకు అక్కడ రక్షణ కరవవుతోంది. బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా ప్రభుత్వం రద్దయిన తర్వాత ఏర్పడిన నోబెల్ శాంతిపురస్కారగ్రహీత మహ్మద్‌యూనస్ తాత్కాలిక ప్రభుత్వం పాలనను గాడిలో పెట్టాల్సిందిపోయి భారత్ నుంచివెళ్లి అక్కడ స్థిరపడిన హిందూ మైనార్టీవర్గాలపైనే దాడులకు ఉపక్రమించింది. అంతేకాకుండా హిందూ ధర్మప్రచారకర్త అయిన చిన్మయ కృష్ణ బ్రహ్మచారిపై దేశద్రోహం కేసు నమోదు చేసి ఉద్రిక్తతలను మరింతపెంచింది. ఆయన చేసిన నేరం ఏమిటంటే దేశంలో హిందూ మైనార్టీల హక్కుల పరిరక్షణకు తన వాణి వినిపించడం, మైనార్టీలపై జరుగుతున్న దాడులకు తీవ్ర నిరసన తెలియజేయడమే. హిందూ మైనార్టీలు అత్యధికంగా ఉన్నప్రాంతాల్లో ఇప్పటికీ దాడులుజరుగుతూనే ఉన్నాయి. తాత్కాలిక ప్రభుత్వ మద్దతుదారులు విధ్వంసాలకు పాల్పడుతున్నప్పటికీ ఈనోబెల్ గ్రహీత నోరుమెదపడంలేదు. సరికదా మరింతగా కేసులునమోదు అయ్యేందుకు ప్రోత్సాహం ఇస్తున్నట్లుగా ఉంది. చిన్మయతోపాటు ఇప్పుడు అక్కడ మరో 18 మందిపై దేశద్రోహం కేసులు నమోదుచేసింది బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం. ఇది వ్యూహాత్మకంగా మైనార్టీల అణచివేత అని, బంగ్లాదేశ్ ముస్లింలు అక్కడ మైనార్టీలపై యుద్ధం ప్రకటించారని సోషల్‌మీడియా కోడై కూస్తున్నా యూనస్ సర్కారుకు ఇవేమీ పట్టనట్లుగా ఉంది. బంగ్లాప్రభుత్వవైఖరిని నెటిజన్లు తీవ్రంగా దుయ్యబడుతున్నారు. కేవలం మైనార్టీ హక్కుల పరిరక్షణకు కృషి చేసిందుకే దేశద్రోహం కేసులు నమోదుచేస్తారా ఇదేనా నోబెల్‌గ్రహీత పాలన విధానం అంటూ ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. అయినా కూడా ఇప్పటివరకూ తాత్కాలిక చీఫ్‌నుంచి స్పష్టమైన వివరణ రాలేదు సరికదా స్పందన కూడా లేదు. దీన్ని బట్టిచూస్తుంటే పక్కా వ్యూహంప్రకారమే బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయని స్పష్టం అవుతోంది. హిందువు, బౌద్ధులు, క్రైస్తవులు ఇతర మైనార్టీలకు చెందిన ఆస్తులపైనే దాడులు జరుగుతున్నాయి. వారి ఆస్తులను ఆక్రమించుకుంటున్నా పట్టించుకునేవారే కరువయ్యారు. బంగ్లాదేశ్ హిందూ సొసైటీ మొత్తంగా ఈ దాడులను ఖండించింది. ప్రస్తుత తాత్కాలిక చీఫ్ విప్లవ ఇస్లామిస్టుల చేతిలో పావుగా ఉన్నాడని బంగ్లాదేశ్‌లో శతాబ్దాలుగా జీవిస్తున్న హిందువులనే టార్గెట్‌గా చేసుకుని జరుగుతున్న దాడులు పాలకుల వైఖరిని స్పష్టంచేస్తున్నాయని మైనార్టీలు గొంతెత్తి నిరసన తెలుపుతున్నా అక్కడ వినిపించుకునే వారే లేరు. కొందరు మైనార్టీలు వలసలు పోతుంటే మరికొందరు ఇతర మైనార్టీవర్గాలను కూడగట్టుకుని ప్రతిఘటనకు దిగుతున్నారు. అలాంటి వారినే ఇప్పుడు యూనస్ మద్దతుదారులు టార్గెట్‌చేసారు. ఎన్నికలు జరుగుతున్న అగ్రరాజ్యం అమెరికా కూడా బంగ్లాదేశ్ హిందువులపై జరుగుతున్న దాడులను ఖండించింది వెంటనే కట్టడిచేయకపోతే భవిష్యత్తులో ఎంతో ప్రమాదం ఉంటుందని కూడా హెచ్చరించింది. దేశంలో మధ్యంతర ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు గడిచినా మైనార్టీ వర్గాలపై దాడులు కట్టడి కాలేదు ప్రభుత్వం నుంచి ఎలాంటి చర్యలు లేవనే తెలుస్తోంది. కొన్ని పార్టీలు ఈ దాడులపై వ్యాఖ్యలుచేసేందుకు కూడా ఇష్టంగా లేవు. దేశవిదేశాల్లోని మైనార్టీలు కూడా బంగ్లాదేశ్‌లో జరుగుతున్న అరాచకాలపై ఆదేశ పాలకుల దృష్టికి తెచ్చి బంగ్లాపై ఒత్తిడి పెంచే ప్రణాళికలు అమలుచేస్తున్నా భారత్‌నుంచి మాత్రం సరైన స్పందన లేదనిపిస్తోంది. ఓపక్క లూటీలు, దోపిడీలు, దౌర్జన్యాలు ఎక్కువయిపోయినా కూడా అక్కడి మైనార్టీలే స్వీయరక్షణకు దిగి తమను తాము రక్షించుకునే పరిస్థితులు ఏర్పడ్డాయి. వేలాదిగా దాడులు దోపిడీలు స్వేచ్ఛగా సాగిపోతున్నాయి. ఇదంతా విప్లవ ఇస్లామిస్టువాదులేనని, వీరికి విదేశీ శక్తులు కూడా తోడువుతున్నాయన్న అనుమానాలు మరింత బలపడుతున్నాయి. హసీనా ప్రభుత్వాన్ని కూల్చేందుకు విదేశీ శక్తులు కూడా కుట్రలు చేసాయన్న ఆరోపణలు ఉన్న సంగతి తెలిసిందే. కేవలం రెండునెలల్లోనే 600కిపైగా మరణాలు నమోదయ్యాయి. ఈ దాడులు అల్లర్లపై సమగ్ర దర్యాప్తుచేయాలని ఐక్యరాజ్యసమితి ఆదేశాలు జారీచేసినా ఇప్పటికీ అమలుకు రాలేదంటే బంగ్లా ప్రభుత్వ వైఖరి ఏమిటో అందరికీ అర్థం అయింది. అందువల్లనే ఇప్పుడు మొత్తం మైనార్టీలన్నీ ఏకతాటిపైకి వచ్చి తమను తాము రక్షించుకునే బాటపట్టారు. దీనికితోడు భారత్‌ప్రభుత్వం వీసాల జారీని కూడా తగ్గిస్తూ వచ్చి చివరకు పూర్తిగా నిలిపివేసింది. భద్రతకోసం భారత్‌కు వెళ్లిపోవాలని అనుకున్నా ఇప్పుడు వీసాల నిలిపివేతతో అదికూడా సాధ్యంకావడంలేదు. ఇప్పుడు బంగ్లాలో కొనసాగుతున్న హింసప్రత్యేకించి హిందూ మైనార్టీలపై చేస్తున్న దాడులు ఆకృత్యాలు అంతం కావాలంటే ప్రభుత్వ మార్పిడి జరగాల్సిందే. సర్వమత సమానత్వంతో ఉన్న ప్రభుత్వం పాలనా పగ్గాలు చేపట్టకపోతే బంగ్లాదేశ్ వంటి మరికొన్ని దేశాలు హిందూ మైనార్టీలపై మరిన్ని దాడులకు ఉపక్రమించే ముప్పు ఉంది. ప్రస్తుతం బంగ్లాలో జరుగుతున్న దాడులు హింసపై భారత ప్రభుత్వం మౌనం వీడాల్సిన సమయం వచ్చింది. అణిచివేతకు గురవుతున్న హిందువులకు బాసటగా నిలవాలి. సాక్షాత్తూ అగ్రరాజ్యమే బహిరంగ మద్దతుపలికితే హిందూ మూలాలున్న భారత దేశం మౌనం వహించడం ఎంతమాత్రం మంచిది కాదని పాలకులు తెలుసుకోవాలి. ఇదే పరిస్థితి ఇలాగే కొనసాగితే హిందూ మైనార్టీ నేతలపై మరిన్ని దేశద్రోహం కేసులు నమోదయ్యే ప్రమాదం కూడా లేకపోలేదు. బంగ్లా పాలకుల్లో మార్పురాకుంటే పాలన మార్పిడికి భారత పాలకులు ప్రణాళికలు వేయాలన్న బాధ్యతను విస్మరించకూడదు.

అంతరంగం అందంగా ఉంటే ఆచరణ అర్థవంతంగా ఉంటుంది.



గురజాడ

అణకువ లేకపోతే అందం కూడా వికారంగా, అసహ్యంగా కనిపిస్తుంది.



వి.జాన్సన్

# ప్రజావాక్కు



## బుడమేరుపై సమగ్ర సర్వే జరగాలి

బుడమేరు నుంచి విజయవాడ నగరానికి శాశ్వత పరిష్కారం దిశగా డిపిఆర్ తయారు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అయితే బుడమేరు వరదకు ఒక్క విజయవాడ నగరమేకాదు, బుడమేరు పరివాహక ప్రాంతంలోని పంట పొలాలు ముంపునకు గురవుతున్నాయి. అలాగే బుడమేరులోకి సాఫీగా పారవలసిన వర్షపునీటికి అనేక ఆటంకాలతో సమస్య జటిలంఅవుతాంది. ఆపైన విజయవాడ మురుగు, రైల్వేశాఖ నిర్మాణాలతో కూడా వరద సమస్య తీవ్రం అవుతాంది. పోలవరం కాలువ ప్రభావం, కృష్ణానదిలోకి నీటి మళ్లింపుపై లోతుగా పరిశీలించాలి. అలాగే బుడమేరు వరద వృధాగా సముద్రంలోకి పోకుండా చిన్న చిన్న జలాశయాలు, చెక్‌డ్యాంల నిర్మాణానికి అవకాశాలను అధ్యయనం చేయాలి. ఇందుకు ముఖ్యమంత్రి నిపుణులతో సర్వే చేయించి సమగ్ర ప్రణాళికతో ముందుకు రావాలి. సమస్య ఒక్క విజయవాడ నగరానికే కాదు అన్నది ముఖ్యమంత్రి గుర్తించాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## గోతులమయంగా మారిన రోడ్లు

హన్మకొండ జిల్లా ఎర్రగట్టు గుట్ట నుండి అంబాల గ్రామానికి వెళ్లే రహదారి గోతులమయంగా మారి నిత్యం ప్రమాదాలు జరిగి మృత్యువాతపడుతూ ఉన్నారు. ముఖ్యంగా నాగారం క్రాస్ నుండి భారీ గోతులు ఉన్నాయి. రాత్రివేళ అనేక వాహనాలు చీకటిలో రోడ్డు ఏర్పడక ఎగిరి పల్టీలు కొట్టిన సందర్భాలు ఉన్నాయి. ఈ రహదారి గుండా నిత్యం పరకాల, కమలాపూర్, భూపాల్‌పల్లి, హుజురాబాద్, కరీంనగర్, గోదావరి ఖనికి వాహనాలు ప్రయాణిస్తాయి. అధికారులు స్పందించి ఈ రోడ్డును మరమ్మత్తు చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, జయశంకర్, భూపాలపల్లిజిల్లా

## రైళ్ల సంఖ్యను పెంచాలి

మధ్యాహ్నం సమయంలో సికింద్రాబాద్ నుంచి కర్నూల్ వైపు చాలా తక్కువ సంఖ్యలో రైళ్లు ఉన్నాయి. కర్నూల్ నుంచి చాలా మంది ప్రజలు వివిధ పనుల నిమిత్తం హైదరాబాద్‌కు వెళ్లతుంటారు. మళ్లీ తమపనులు ముగించుకొని తిరుగు ప్రయాణం చేయుటకు పగటి పూట చాలా తక్కువ రైళ్లు ఉన్నాయి. ప్రజల డిమాండ్, అవసరాలకు అనుగుణంగా కర్నూల్ నుంచి సికింద్రాబాద్‌కు ఎక్కువ రైళ్లు నడుపుటకు చర్యలు తీసుకోవాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## జనగణనకు ఉపాధ్యాయులు మినహాయింపు

పదేళ్లకు ఒకసారి చేసే జనగణనను 2025 మొదటి త్రైమాసికంలో చేపట్టేందుకు కేంద్రం ప్రయత్నిస్తున్నట్లు వార్తా కథనాలు తెలియచేస్తున్నాయి. 2021లో జరగాల్సిన జాతీయ జనగణన కోవిడ్ కారణంగా వాయిదా పడింది. సంక్షేమ పథకాల రూపకల్పన, నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ జనగణన అత్యంత కీలకం. జాతీయ జనాభా లెక్కల సేకరణ బాధ్యతను సాధారణంగా ప్రభుత్వం ఉపాధ్యాయులకు అప్పగిస్తారు. ఒక్కో ఉపాధ్యాయుడు దాదాపు 500 కుటుంబాల నుంచి వివరాలు సేకరించాల్సి ఉంటుంది. ఇందుకు ఉపాధ్యాయులకు నెల రోజులు సమయం పడుతుంది. మార్చి, ఏప్రిల్ నెలల్లో విద్యార్థులకు పరీక్షల దృష్ట్యా ఈ విధుల నుంచి ఉపాధ్యాయులను మినహాయించడం ఎంతైనా అవసరం.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## విద్యార్థులకు కల్తీ ఆహారం

రాష్ట్రంలో ఆదికవి నన్నయ యూనివర్సిటీలో విద్యార్థులకు మెస్‌లో అసంపూర్ణ, అపరిశుభ్ర ఆహారంతో ఆకలి అనే పరిస్థితి ఘోరాతి ఘోరం. వారికి మెస్‌ఛార్జీలు చాలకపోతే సదరు ఉన్నతాధికారులకు నివేదించి బాధ్యత కచ్చితంగా వార్డెన్ గారిది. మరి వంటల్లో కూడా నిర్లక్ష్యం ఏమిటి? ఆహారం రోజు దాన్ని తనిఖీ చేస్తారు. ఎంతో శ్రమించి ర్యాంక్‌తో పెద్దక్యాంపస్‌లో సీట్ వచ్చిందని సంబరపడే తల్లిదండ్రులకు ఇదా వార్త. ఇక పిల్లలు భయపడిబయట అద్దెలు భరించి ఉండడం చాలాకష్టం.

-బొల్లోజు, మేఘనాథమ్, విజయవాడ

## విద్యాహక్కు చట్టం అమలు చేయాలి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎపి ఆర్‌టిఇ అడ్మిషన్ ప్రోగ్రామ్‌లో భాగంగా, రాష్ట్రంలో ఆర్థికంగా వెనుకబ డిన వర్గాల పిల్లలకు ఉచిత, నిర్బంధ విద్యను అందిస్తున్నారు. ఇందులో భాగంగా పేద విద్యార్థులకు ఉచిత ప్రవేశాలుకల్పించిన ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ 25 శాతం ఉచిత ప్రవేశాలు కల్పించడం ద్వారా విద్యాసంస్థల నిర్వహణ భారంగా మారుతుందని, ఉచిత ప్రవేశాలు సాధ్యం కాదని రాష్ట్ర హైకోర్టులో వ్యాజ్యం చేశాయి. న్యాయస్థానం ప్రైవేట్ సంస్థలకు అనుకూలంగా తీర్పు వెలువరిస్తూ ప్రభుత్వ చర్యలను ఆక్షేపించింది. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు అందించే తల్లికి వందనం పథకాన్ని విద్యాహక్కు చట్టానికి అనుసంధానం చేయాలి. విద్యా చట్టాన్ని అమలు చేయాలి.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# రోడ్డు ప్రమాదాలు తగ్గించడం ఎలా?

**రాత్రిళ్లు చీకటిలో సైకిళ్లపై ప్రయా ణం చేయకూడదు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు, కార్ల లో ప్రయాణం చేయువారు సీటు బెల్టులు ధరించాలి. తల్లి దండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదు. అతి వేగా నికి అడ్డుకట్ట వేయడానికి రహదారుల వెంబడి ఎక్కువ సంఖ్యలో స్పీడ్ గన్స్ ఏర్పాటు చేయాలి. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేయాలి. స్పీడ్ బ్రేకర్స్ మీద తెలుపు రంగు, రేడియం ఎరుపు రంగు చారలు ఉండేటట్లు చూడా లి. మలుపుల దగ్గర, ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉన్న దగ్గర సైన్ బోర్డు పెట్టాలి. అవసరం లేనివారికిస్పోర్ట్స్ బైక్స్ నిషేధించాలి. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపే వారిపై జరిమానాతో పాటుగా ఐదు సంవత్సరాల వరకు కొత్తగా లైసెన్సులు జారీ చేయకూడదు. మైనర్లు పట్టుబడితే వారిపైనే కాకుండా ఆ బండి యాజమానుల పైనా జరిమా నాతో పాటుగా వారి లైసెన్సులు కూడా రద్దుచేయాలి.**

డి.జె. మోహన రావు

స్టాక్‌హోమ్ డిక్లరేషన్ ప్రకారం భారత ప్రభుత్వం 2030 నాటికి రోడ్డు మరణాలు, గాయాలను 50 శాతం తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రయోజనం కోసం రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వశాఖ 4ఇ విధానాన్ని ప్రవేశపెట్టింది. అవి ఎడ్యుకేషన్ (రహదారి విద్య), ఇంజినీరింగ్ (రోడ్ల నిర్మాణంలో సాంకేతికత), ఎన్ఫోర్స్మెంట్ (విధానాలు అమలు చేయడం) ఎమర్జెన్సీ కేర్ (అత్యవసర సంరక్షణ). దీని ప్రకారం కేంద్ర మంత్రిత్వశాఖ వివిధ కార్య క్రమాలు చేపట్టింది. మనదేశంలో అన్నీ రహదారులు కలిపి 63.31 లక్షల కిలోమీటర్ల పొడవుతో ప్రపంచంలోనే రెండ వ అతి పెద్ద రోడ్డు వ్యవస్థగా ఉన్నది. మొత్తం రవాణా వ్యవస్థలో సరుకు రవాణాలో 71 శాతం, ప్రయాణీకుల రవాణాలో 85శాతం రోడ్డుమార్గం ద్వారానే జరుగుతు న్నాయి. జాతీయ రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వ శాఖ నివేదిక ప్రకారం 2022 సంవత్సరంలో దేశ వ్యాప్తంగా 4,61,312 రోడ్డు ప్రమాదాలలో (జాతీయ రహదారులలో 1,51,997, రాష్ట్ర రహదారులలో1,06,682 ఇతర రహదారులలో 2,05,633) 1,68,312 మంది ప్రాణాలు కోల్పోగా ( జాతీయ రహదారులపై 61,038 రాష్ట్ర రహ దారులలో 41,012 ఇతర రహదారులలో 66,441) 4,43,366మంది గాయాలపాలయ్యారు (జాతీయ రహదా రులపై 1,44,352 రాష్ట్ర రహదారులలో 1,06,485 ఇతర రహదారులలో 1,92,529). అదే 2021 సంవత్స రంలో మొత్తం4,12,432రోడ్డు ప్రమాదాలలో 1,53,972మంది మృత్యువాతపడగా 3,84,448 మంది క్షతగాత్రులయ్యారు. 2021 కంటే 2022లో పెరిగిన శాతంవరసగా 11.9శాతం, 9.4శాతం, 15.3 శాతంగా ఉంది. సగటున ప్రతీ గంటకు 53ప్రమాదాలలో 19మంది ప్రాణాలు కోల్పో తున్నారు. మొత్తం ప్రమాదాలలో 33.80 శాతం మంది అక్కడికక్కడే ప్రాణాలు వదులుతున్నారు. ఇందులో గుర్తు తెలియని వాహనాలవలనే అత్యధికంగా 30,486 (18.10 శాతం) మంది ప్రాణాలు కోల్పోయారు. ఒక లక్ష జనాభాకు జరుగుతున్న ప్రమాదాల సంఖ్య 2021 సంవత్సరంలో 30.3ఉండగా 2022 సంవత్సరం వచ్చే సరికి ఇది 33.5కి పెరిగింది. 100 ప్రమాదాలలో ఎంత మంది చనిపోయారో తెలియచేసే సంఖ్యని రోడ్డు ప్రమాద తీవ్రత అంటారు. ఇది 2021సంవత్సరంలో 37.3శాతంగా ఉంటే 2022 సంవత్సరం వచ్చేసరికి 36.5 శాతానికి తగ్గింది. ఈ సంఖ్య అత్యధికంగా మిజోరాం (85), బీహార్ (82.4), పంజాబ్ (77.50)గా ఉంది. మధ్యప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలలో ఈ తీవ్రత జాతీయ సగటు 36.5 శాతం కంటే తక్కువ గానే దేశ సగటు కంటే ఎక్కువగా ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఉన్నాయి. దేశం మొత్తం మీద ఉన్న పదివేల వాహనాలకు 1970 సంవత్సరంలో 103.5మంది, 1980 సంవత్సరంలో 53.10 మంది, 1990 సంవత్సరంలో 28.20 మంది, 2000 సంవత్సరంలో 16.2 మంది, 2010 సంవత్సరంలో 10.50 మంది చనిపోగా 2020 సంవత్సరం వచ్చేసరికి 4.2 మంది మాత్రమే చనిపోయారు. చూడడానికి ఇవి తగ్గుతున్నట్లు అనిపిస్తున్నా రానురాను వాహనాల సంఖ్య పెరిగిపోతుండడంతో ప్రమాదాలు, మరణాలు ఎక్కువవుతున్నాయి. 31మార్చి 2020నాటికి రిజిష్టర్ కాబడిన 32.6కోట్ల వాహనాల్లో ద్విచక్ర వాహనాలు 74.7 శాతం



కార్లు, జీప్లు, టాక్సీలు 13.4శాతం ఇతర వాహనాలు 6.9 శాతం, సరుకు రవాణా వాహనాలు 4.4 శాతం, బస్సులు 0.7 శాతంవాటాలు కలిగి ఉన్నాయి. మొత్తం రహదారుల్లో జాతీయ, రాష్ట్ర రహదారుల వాటా కేవలం ఐదు శాతమే అయినప్పటికీ, మొత్తం ప్రమాదాలలో 56.1 శాతం ఈ రెండు రహదారుల్లో జరగడం గమనార్హం. దేశంలో 2022 లో జరిగిన ప్రమాదాలలో తమిళనాడు 18,972 (12.5 శాతం) మొదటిస్థానంలో ఉండగా, కేరళ 17,627 (11.6 శాతం) ఉత్తరప్రదేశ్ 14,900 (9.9 శాతం) మధ్యప్రదేశ్ 13860 (9.1 శాతం), కర్ణాటక 13,384 (8.8 శాతం) తరువాత నాలుగుస్థానాల్లో ఉన్నాయి. మన తెలుగు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ 8650 (5.7శాతం) తెలంగాణా 7505 (4.9 శాతం)తో వరుసగా ఏడు, 8స్థానాల్లో ఉన్నాయి. ప్రమాదాలకు కారణాలలో మొదటిది అతివేగం. ఇది 1,19,904 ప్రాణాలను తీసింది. మద్యం తాగి వాహనం నడపడం లేదా మాదకద్రవ్యాల వినియోగం 4,201, రాంగ్ రూట్ డ్రైవింగ్ 9,094, సిగ్నల్ జంపింగ్1,462, మొబైల్ ఫోన్ వాడకం 3,395ప్రాణాలు తీశాయి. హెల్మెట్ ధరించకపోవడం, సీటు బెల్టు పెట్టుకోకపోవడం, మైనర్లు డ్రైవింగ్ వంటి కారణాలతోపాటుగా గతుకులతో కూడిన రహదారులు కూడా మరో ప్రధానమైన కారణం. ఇంకా పాదాచారుల నిర్లక్ష్యం, వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం, రోడ్డు నిర్మాణంలో లోపాలు, నిద్ర లేకుండా సుదీర్ఘంగా వాహనాలను నడపడం, కాలం చెల్లిన భద్రతా ప్రమాణాలు లేని వాహనాలలో ప్రయాణం చేయడం, అర్ధ రాత్రి తరువాత కూడా వాహనాలు నడపడం, ట్రాఫిక్ చిహ్నాలపై అవగాహన లేకపోవడం, వయస్సు మళ్లిన వారుడ్రైవింగ్ చేయడం, నో పార్కింగ్ జోన్లలో వాహనాలు నిలపడంతో పాటుగా స్పీడ్ బ్రేకర్స్ మీద తెలుపుచారలు గుర్తించకపోవడం, మలుపుల దగ్గర సైన్‌బోర్డులు ఏర్పాటు చేయకపోవడం వంటివి కూడా ఇతరకారణాలు. ప్రమాదాలలో కుటుంబ యజమాని మృత్యువాత పడితే ఆ కుటుంబాలు వీధిన పడతారు. నైపుణ్యంగల వారు చనిపోతే వారి సేవలు లభించక దేశ జిడిపిపై ప్రభావం పడుతుంది. సరుకులతోవెళ్తున్న వాహనాలు ప్రమాదానికి గురైతే యజమానులు ఆర్థికంగా నష్టపోతారు. వాహనాలు పనికిరాకుండాపోతాయి. బీమా సంస్థలకు కూడా ఎంతో నష్టం వాటిల్లుతుంది. అతివేగంగా వాహనాలు నడుపరాదు, బ్లూటూత్స్, మొబైల్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదు. రాత్రిపూట రోడ్డుపై వాహనాలు నిలుపరాదు. తెల్లవారుజామున వాహనాలు డ్రైవింగ్ చేయకూడదు. జన సమూహం ఎక్కువగా ఉన్నచోట, పాఠశాలల వద్ద నిదానంగా వెళ్లాలి. ఒకే విడతలో ఎక్కువ గంటలు ట్రక్కులు నడుపరాదు. రాత్రిళ్లు చీకటిలో సైకిళ్లపై ప్రయాణం చేయకూడదు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు, కార్లలో ప్రయాణం చేయువారు సీటు బెల్టులు ధరించాలి. తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదు. అతి వేగానికి అడ్డుకట్ట వేయడానికి రహదారుల వెంబడి ఎక్కువ సంఖ్యలో స్పీడ్ గన్స్ ఏర్పాటు చేయాలి. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేయాలి. స్పీడ్ బ్రేకర్స్ మీద తెలుపు రంగు, రేడియం ఎరుపు రంగు చారలు ఉండేటట్లు చూడాలి. మలుపుల దగ్గర, ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉన్న దగ్గర సైన్ బోర్డు పెట్టాలి. అవసరం లేనివారికిస్పోర్ట్స్ బైక్స్ నిషేధించాలి. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపే వారిపై జరిమానాతో పాటుగా ఐదు సంవత్సరాల వరకు కొత్తగా లైసెన్సులు జారీ చేయకూడదు. మైనర్లు పట్టుబడితే వారిపైనే కాకుండా ఆ బండి యాజమానుల పైనా జరిమానాతో పాటుగా వారి లైసెన్సులు కూడా రద్దుచేయాలి. కళాశాలలను సందర్శించి స్పోర్ట్స్‌బైక్స్ కనిపిస్తే కళాశాల యాజమాన్యాల వారిపైనా కూడా చర్యలు తీసుకోవాలి. లైసెన్స్ విధానం కఠినతరం చేయాలి. ఇవి కేవలం అధికారులు ప్రభుత్వాలు చేయలేవు. ప్రజలు కూడా సహకరించాలి. ●

# డిజిటల్ అరెస్టు వలలో యువత

ముద్దం నరసింహ స్వామి

ఇటీవల కాలంలో 'డిజిటల్ అరెస్ట్' పేరుతో కొత్తరకం ఆన్‌లైన్ మోసాలు పెరిగిపోయాయి. విద్యావంతులు సైతం చాలా మంది మోసపోతున్నారు. తద్వారా భారీగా డబ్బును పోగొట్టుకుంటున్నారు. ఈ మధ్యకాలంలో మోస గాళ్లు ఎలా మోసం చేయాలి. డబ్బులు ఎలా దోచుకోవాలని కొత్తకొత్త ఎత్తులు వేస్తున్నారు. అలా మార్కెట్‌లోకి వచ్చిన వారి కొత్త మోసమే డిజిటల్ అరెస్ట్. ఎవరో ఒకరు పోలీస్ లాగానో, సీబీఐ, ఈడీ అధికారిలా నటిస్తూ మీకు మెస్సేజ్‌లు పంపిస్తారు. వారు మీకుకాల్ చేసే ముందు మీ బయోడేటా, మీపై ఆరోపణల చిట్టా, మీ బ్యాంక్ ఖాతాల గురించి ముందుగానే సమాచారాన్ని సేకరిస్తారు. ఫోన్‌కాల్ లేదా వీడియో కాల్ ద్వారా ఫోన్ చేసి డ్రగ్ కేసులోనో, మనీ లాండరింగ్ కేసులో మిమ్మల్నిడిజిటల్ అరెస్టు చేస్తున్నామని చెబుతారు. లేదంటే మీకు ఏ దేశానికో పంపించిన పార్సిల్‌లో చట్ట విరుద్ధమైన వస్తువులు దొరికాయని చెబుతారు. నేను అలాంటి పార్సిల్ ఏమీ పంపలేదని చెబితే.. ఆ పార్సిల్‌పై మీ ఆధార్, ఫోన్ నెంబర్లు ఉన్నాయని చెబుతారు. మిమ్మల్ని లైన్‌లో గంటల తరబడి ఉంచి బ్లాక్ మెయిల్ చేస్తారు. మిమ్మల్ని డిజిటల్ అరెస్టు చేశామని, రిలీజ్ చేయాలంటే, బెయిల్ కావాలంటే డబ్బు పంపించాలని చెబుతారు. అలా చేస్తే మీపై కేసు పెట్టమని చెబుతారు. ఆ వీడియోకాల్‌లో మాట్లాడే సమయంలో సదరు మోస గాడు పోలీస్ యూనిఫాంలో ఉంటాడు. వారుండే ప్లేస్‌లో పోలీస్ స్టేషన్ లేదా ఏదైనా ప్రభుత్వ కార్యాలయం ఉంటుంది. దీంతో బాధితులు భయపడి డబ్బులు పంపిస్తుంటారు. ఇక అంతే మీడబ్బు స్వాహా అవుతుంది. చట్టంలో డిజిటల్ అరెస్ట్ అనే విధానమే లేదు. అయితే, ఈ మధ్యకాలంలో డిజిటల్ అరెస్టు కేసుల సంఖ్య పెరిగింది. ప్రస్తుతం దేశంలో జరుగుతున్న డిజిటల్ అరెస్టులు, ట్రెండింగ్, రోమాన్స్ స్కామ్‌లు, ఇన్వెస్ట్‌మెంట్ మోసాలు అనేవి దాదాపుగా 46 శాతం మూడు దేశాల నుంచే జరుగుతున్నాయి. మయన్మార్, లావోస్, కంబోడియా దేశాల నుంచే ఎక్కువ గా ఈ మోసాలు జరుగుతున్నాయని అధికారులు చెబుతు న్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో బాధితులు ఇప్పటివరకు రూ.1,776 కోట్లు నష్టపోయారని గణాంకాలు చెబుతున్నాయి. ఇందులో ట్రెండింగ్ కుంభకోణంలో రూ.1,420కోట్లు, ఇన్వెస్ట్‌మెంట్ పేరిట మోసాల్లోరూ.222.58 కోట్లు, డిజిటల్ అరెస్టుల్లో రూ.120.3 కోట్లు, అలాగే డేటింగ్/ రొమాన్స్ పేరిట రూ.13.23 కోట్లు పోగొట్టుకున్నారు. ఇలాంటి మో సాలు యేటా పెరగడం ఆందోళన కలిగిస్తోంది. ఆన్‌లైన్ మోసాలపై ఈఏడాది జనవరి నుంచి ఏప్రిల్ మధ్యే దాదా పు 7.4 లక్షల ఫిర్యాదులు వచ్చాయి. 2023లో మొత్తం 15.56 లక్షలు, 2022లో 9.66లక్షలు, ఇక 2021లో 4.52 లక్షల ఫిర్యాదులు వచ్చాయి. ఈ మధ్యకాలంలో డిజిటల్ అరెస్టు కేసుల సంఖ్య భారీగా పెరిగింది. ఓ బాధితుడు ఈ తరహా మోసంవల్ల దాదాపు 20లక్షల రూపాయలు నష్టపోయారు. ఆయన ఫిర్యాదుమేరకు ఈఏడాది ఆగస్టులో కొంతమంది మోసగాళ్లను బెంగళూరు పోలీసులు అరెస్టు చేశారు. బాధితుడి ఇంటి అడ్రస్ ఉన్న ఓ ప్యాకేజీలో ఎండీఎం డ్రగ్ ఉందని, దానిని పోలీసులు సీజ్ చేసి నట్లు మోసగాళ్లు చెప్పారు. ఒకవేళ దీనిని సెటిల్ చేసుకోకపోతే, చట్టపరంగా కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని బాధితుడిని వాట్సాప్‌కాల్‌ద్వారా బెదిరించారు. తాజాగా హైదరాబాద్‌లో కూడా ఓ డిజిటల్ అరెస్టు జరిగింది. ఐటీ ఉద్యోగం చేస్తున్న 44 ఏళ్ల వ్యక్తి సైబర్ కేటుగాళ్లు బెదిరించి 24 గంటల పాటు డిజిటల్ అరెస్టుచేశారు. రాత్రినుంచి అతని ఫోన్‌కుమెసేజ్‌లువచ్చాయి. అవి స్పామ్ అనిఅతడు పట్టించుకోలేదు. తెల్లవారుజామున 3గంటలకు ఓ కొరియర్ ఏజెంట్, అలాగే ముంబయి పోలీసులు ఫోన్ చేస్తున్నట్లుగా అతడికి ఫోన్లు వచ్చాయి. అతడి ఆధార్‌కార్డ్ నెంబర్‌కు మనీలాండరింగ్‌తో సంబంధం ఉందన్నారు. అతడి అకౌంట్ చెక్ చేసేవరకు వాట్సాప్ వీడియో కాల్‌లో కొనసాగాలనికోరారు. అలాగే అతడిని ఇంటి నుంచి దూరంగా వచ్చి ఓలాడ్జిలో ఉండాలని చెప్పారు. సోమవారం ఉదయం బ్యాంకులు తెరిచేవరకు అక్కడే ఉండాలన్నారు. తెల్లవారుజామున 4గంటల వరకు ఈ వ్యవవహారం అలాగే కొనసాగింది. అయితే ఒక్కసారిగా కాల్‌కట్ కావడంతో బాధితుడు సైబర్‌పోలీసులను ఆశ్రయించాడు. దీంతో రంగంలోకి దిగిన పోలీసుల అతడిని సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు. బ్యాంకుమూసి ఉండటంవల్ల అతడి అకౌంట్‌లో ఉన్న డబ్బులు సేఫ్‌గా ఉన్నాయి. వీటిపై అప్రమత్తంగా ఉండాలని పోలీసుల సూచిస్తున్నారు. డిజిటల్ అరెస్ట్ మోసాలబారిన పడకుండా ఉండేందుకు 'మూడు సెప్ట్స్'అనుసరించాలని ప్రధానిమోడీ సూచించారు. 'మొదటగా ప్రశాంతంగా ఉండండి, భయపడవద్దు. వీలైతే స్క్రీన్ రికార్డ్ లేదావీడియో రికార్డ్ చేయాలి. రెండవది, ప్రభుత్వానికి చెందిన ఏదర్యాప్తు సంస్థకూడా ఆన్‌లైన్ ద్వారా బెదిరించదనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. మూడవది, నేషనల్ సైబర్‌క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్‌చేయాలి. అలాగే, పోలీసులకు ఫిర్యాదు చేయాలి' అని ప్రధాని మోడీ దేశ ప్రజలకు సూచించారు. ●


# జమిలి ఎన్నికలు ఎవరికి ప్రయోజనం?

మేకిరి దామోదర్

మనదేశంలో బ్రిటిష్ నియంతృత్వ పాలన విముక్తి కోసం పోరాడి, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను సాధించుకున్నాం. ఈ దేశంలో అనేక మతాలు, కులాలు, ప్రాంతాలు, నైసర్గికంగా, రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, విభిన్న పరిస్థితులు, భాషలు, సంస్కృతులు, సాంప్రదాయాలు ఉన్నాయి. ఇలాంటి స్థితిలోనూ భిన్నత్వంలో ఏకత్వమే మన దేశ గొప్పదనం. అందుకే మన దేశానికి ఉపఖండం అంటారు. ఇన్ని వైరుధ్యాలు ఉన్నప్పటికీ, ప్రజాస్వామ్యపాలనలో బహుళ పార్టీ విధానంలో ఎనభైయేళ్లకు చేరుకుంటున్నాం. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యదేశంగా మనగలుగుతున్నాం. రాజ్యాంగం ప్రజల నుంచి వచ్చిందే. అది ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించింది. అణగారిన వర్గాలకు, జాతులకు, ప్రాంతాలకు ప్రత్యేక అవకాశాలు కల్పించింది. కానీ ఇక్కడ జరగాల్సింది ప్రభుత్వాలు చేయాల్సిన ప్రధాన కర్తవ్యం రాజ్యాంగ బద్ధ పాలన సాగించడమే. రాజ్యాంగ బద్ధంగా పాలన నిర్వహించకుండా రాజ్యాంగాన్ని మార్చాలని, ఇది విదేశీ వలస రాజ్యాంగమంటూ ఏకంగా ఎన్నికల విధానాన్ని మార్చాలని స్వార్థ నియంతృత్వ రాజకీయ ప్రయోజనాల కోసం ఎన్నికల ఖర్చు పెరిగిపోతుందనే సాకుతో 'జమిలి ఎన్నిక'తో ఒకే దేశం, ఒకే ఎన్నిక విధానం తేవడానికి కేంద్ర ప్రభుత్వం పూనుకుంది. మాజీ రాష్ట్రపతి రామనాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీ వేసింది. ఆ కమిటీ నివేదిక కేంద్రానికి సమర్పించగా, దాన్ని కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. ఆ తదనంతరం పార్లమెంటులో ఆమోదించుకొని అమలు చేయపూనుకున్నారు. ఈ జమిలీ ఎన్నికలు మనదేశానికి నష్టమని, లౌకిక విలువలు, రాజ్యాంగ మూలాలకు విఘాతం కలిగిస్తుందని రాజ్యాంగ బద్ధమేకాదని, అమలులో అసాధ్యమని, రాజకీయ సంక్లిష్ట సంక్షోభాలకు దారి తీస్తుందని మేధావులు, విశ్లేషకులు భావిస్తున్నారు. విదేశీ పాలకుల నియంతృత్వం తట్టుకోలేక స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల కోసం పోరాడి ప్రజాస్వామ్య పాలన ఏర్పరుచుకున్నాం. బలహీనపరచడం అప్రజాస్వామికంగా మళ్లీ స్వార్థ రాజకీయాల్లో నియంతృత్వ అధికారం బలంకోసం చేసే బలహీన ప్రయత్నమే. దీనికి వ్యతిరేకంగా ప్రజలు నిర్బంధంగా కదలాలని, కేంద్రప్రభుత్వ పాలనలో గుత్తాధిపత్యం కోసం రాష్ట్రాల, స్థానిక సంస్థల స్వేచ్ఛను హరించడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమే అని మేధావులుంటున్నారు. అమలులో ఎట్టి పరిస్థితుల్లో మనదేశానికి తోడ్పడదు. కావున ప్రజల విశ్వాసాలను, స్వేచ్ఛా, స్వాంత్ర్యాలను పరిరక్షించండి. నిజాయితీ చిత్తశుద్ధి దండిగా ఉంటే ఇప్పుడు జరుగుతున్న ఎన్నికల నిర్వహణ విధానంలో మేలైనమార్పులు తెచ్చి రాజ్యాంగం స్వయం ప్రతిపత్తి కల్పించిన ప్రత్యేక సంస్థల్లో అధికార దుర్వినియోగాన్ని అరికట్టాలి. ఎన్నికలకు ముందు అధికారం కోసం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయని పాలకులను 'రీ కాల్' చేసేలా సవరణ తెస్తే బాగుంటుంది. ఈ దేశం ఎదుర్కొంటున్న అనేకసమస్యలను పరిష్కరించకుండాసాధ్యం కాని 'జమిలీ ఎన్నికల'ను ముందుపెట్టి ప్రజా సమస్యల నుండి దృష్టిమళ్లించే ప్రయత్నమే. మనదేశంలోని రాష్ట్రాల్లో ప్రభుత్వాలు, స్థానిక సంస్థల్లోని స్థానిక ప్రభుత్వాలలో భిన్నమైన రాజకీయ పరిస్థితులు ఉంటాయి. ప్రభుత్వాల ఏర్పాటుకు అనేక సమీకరణలు ఉంటాయి. ఏదైనా రాష్ట్రంలో రెండున్నర యేళ్లకే ప్రభుత్వం కూలిపోతే మిగిలిన రెండున్నరేళ్లు అక్కడ ఎన్నికలు నిర్వహించకుండా కేంద్రం పెత్తనం చేస్తుందా? అనే ప్రశ్న మొదలవుతుంది. అలాగే రాజ్యాంగ లౌకిక విలువలకు, మూలాలకు విఘాతం జరగబోతోంది. ఇందులో ప్రధానంగా దేశంలో ఐదేళ్లలో రెండుసార్లు ఎన్నికలు నిర్వహించాలని ప్రతిపాదించారు. అయితే దీనికోసం 15వ రాజ్యాంగ సవరణను కమిటీ ప్రతిపాదించింది. రాజ్యాంగ మార్పుకు లోక్‌సభలో రెండింట మూడొంతుల మెజార్టీ ఉండాలి. కానీ ఇప్పుడున్న కేంద్ర సర్కారుకు ఆ మెజార్టీ లేదు. దేశంలోని రాష్ట్రాల అసెంబ్లీలోనూ 50 శాతం మద్దతు అవసరమన్నారు. కేవలం రూ.5వేల కోట్లు ఆదా అవుతాయనే కారణంతో జమిలీ ఎన్నికలకు వెళ్లడం సరైన చర్యకాదంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్‌మొత్తం దాదాపు రూ.90 లక్షల కోట్లు ఉంటుంది. ఎన్నికల్లో ఓట్లు వేస్తున్నవారు 97కోట్ల మంది ఉన్నారు. ఐదేళ్లకోసారి విడతల వారీగాజరిగే ఎన్నికలకోసం దాదాపు రూ.10వేల కోట్లు ఖర్చు అవుతుంది. ఈ విధంగా లెక్కేస్తే ఒక్క ఓటర్ పై కేవలం రూ.20 మాత్రమే ఖర్చవుతుందని విశ్లేషిస్తున్నారు. రాజకీయ పార్టీలుచేసే ఖర్చు ప్రజలకు పునఃపంపిణీ జరుగుతుందని దీనివల్ల అనేకమందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పుకొచ్చినా దీన్ని ఖర్చుగా భావించరాదు. ఎన్నికల సంఘం విధించే మోడల్ కోడ్‌ఆఫ్ కండక్ట్ వల్ల ప్రభుత్వానికి ప్రత్యేకంగా ఎలాంటి ఇబ్బందులు లేవు. కేవలం కొత్త పథకాల ప్రకటనలు, అమలు మాత్రమే వర్తిస్తుంది. రాజకీయ పార్టీలు తమకు అనుకూలంగా ఎన్నికల ప్రక్రియను మార్చుకునేందుకు ఒక దేశం ఒకే ఎన్నిక నినాదం ముందుకు తెస్తుందని విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. ఐదేళ్లలోపు రాష్ట్రాలు, స్థానిక ప్రభుత్వాలు కూలిపోతే, ప్రత్యేక పరిస్థితుల్లో ఖాళీ ఏర్పడితే ఏం చేస్తారనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. గవర్నర్లు, స్పెషలాఫీసర్ల పాలన దేశ ప్రజలు అంగీకరించరు. ఒక దేశం, ఒకే ఎన్నికలో పలురాష్ట్రాల్లోని ఏ రాజకీయ పార్టీకి మెజార్టీరాకుంటే ప్రభుత్వాలను ఎలాఏర్పాటు చేయాలనే పరిష్కారం లేదు. ఇప్పుడున్న విధానంలోకేంద్ర, రాష్ట్ర స్థానిక ప్రభుత్వాలు ఏం చేయాలో రాజ్యాంగంలో స్పష్టంగా రాసిఉంది. దాన్ని అమలు చేస్తేచాలు. జమిలీ ఎన్నికల నిర్వహణ అంతిమంగా నియంతృత్వానికి దారి తీస్తుందనటంలో సందేహంలేదు. ఇది దేశ ప్రజలకు, దేశ స్వేచ్ఛ, సమన్వయ, సమాఖ్యస్ఫూర్తికి ఏవిధంగా తోడ్పడదని తెలుస్తుంది. కేంద్ర ప్రభుత్వంభేషజాలు వీడిఎలాంటి చర్చలుజరపకుండానియంతృత్వ ధోరణితో అమలుచేయడం శ్రేయస్కరం కాదు. ●

# అక్రమ చొరబాటుదారులను తరిమికొడతాం

## జార్ఖండ్‌లో బిజెపి మేనిఫెస్టో విడుదలచేసిన హోంమంత్రి అమిత్‌షా



**రాంచి, నవంబరు 3:** జార్ఖండ్‌లోకి చట్టవ్యతిరేకంగా వస్తున్న చొరబాటుదారులను తరిమి కొడతామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. హేమంత్‌సోరెన్ పాలనలో అక్రమ వలసదారులు పెరుగుతున్నారని, అందువల్ల సంతాల్ పరగణాలో గిరిజన జనాభా తగ్గిపోతున్నదని ఆందోళన వ్యక్తంచేసారు. బిజెపి అధికారంలోకి వస్తే రాష్ట్రంలో చొరబాటుదారులు ఆక్రమించుకున్న భూమిని తిరిగి స్వాధీనంచేసుకోడానికి చట్టం తెస్తుందని హామీ ఇచ్చారు. అక్రమార్కులు జార్ఖండ్‌లోకి వచ్చి ఆడబిడ్డలను ప్రలోభపెట్టి పెళ్ళిళ్లు చేసుకునిభూములు ఆక్రమించుకుంటున్నారని షా ఆగ్రహం వ్యక్తంచేసారు. దీన్ని అరికట్టకపోతే రాష్ట్ర సంస్కృతికి ఉపాధికి ఆడబిడ్డలకు భద్రత ఉండదని అన్నారు. రాష్ట్రంలో ఉమ్మడి పౌర స్మృతి ప్రవేశపెడతామని అయితే గిరిజనులను ఆబిల్లుకు దూరంగా ఉంచుతామన్నారు. రాంచీలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న అమిత్‌షా సంకల్పపత్ర పేరిట బిజెపి ఎన్నికల మేనిఫెస్టె విడుదలచేసారు. అన్ని రాజకీయ పార్టీలకు భిన్నంగా బిజెపి సంక్షేమపథకాలు అమలు చేస్తోందని, బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలుచేస్తున్నామనరి అన్నారు. పేపర్ లీక్‌లకు పాల్పడుతున్నవారిపై సిబిఐ, సిట్ సోదాలు నిర్వహించి దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అధికారంలో ఉన్న జార్ఖండ్‌ముక్తి మోర్చా ప్రభుత్వం చొరబాటు దారులను ప్రోత్సహిస్తోందని ఆగ్రహం వ్యక్తంచేసారు. ప్రజలకు భద్రత కల్పించడంలో ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ విఫలం అయ్యారని మండిపడ్డారు. వారికి తగిన బుద్ధిచెప్పాలంటే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బిజెపిని గెలిపించాలని కూడా కోరారు. జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలు ఎన్డీయే, ఇండియా కూటములకు అగ్నిపరీక్షగానే ఉన్నాయి. జెఎంఎం అధినేత హేమంత్‌సోరెన్ ఆధ్వ ర్యంలోని ఇండియా కూటమితోపాటు జైరామ్ మహతో ఏర్పాటుచేసిన కూటమి బిజెపికి సవాల్ విసురుతుంటే హిందూత్వంతోపాటు జెఎంఎం నేతల అవినీతి అంశాలు ఇండియా కూటమిని కలవరపెడుతున్నాయి. జార్ఖండ్‌లో మొత్తం 81 అసెంబ్లీస్థానాలకు రెండు విడతలుగా అంటే 13,20న పోలింగ్ 23న లెక్కింపు ఫలితాలు వెల్లడి అవుతాయి. ఇక బిజెపి తన మేనిఫెస్టోలో రూ.500కే గ్యాస్ సిలిండర్; ఐదేళ్లలో ఐదు లక్షల ఉద్యోగావకాశాలు, మహిళలకు ప్రతినెలా 2100, ఉమ్మడి పౌరస్మృతి అమలు వంటివి చేర్చింది.



# అధ్యక్ష పదవిలోకి రాగానే ద్రవ్యోల్బణం అంతంచేస్తా

## నార్త్‌కరోలినాలో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్

**న్యూయార్క్, నవంబరు 3:** అమెరికాలో అధ్యక్ష ఎన్నికల ప్రచారం చివరిదశకు చేరుకుంది. అభ్యర్థులు డొనాల్డ్‌ట్రంప్, కమలా హ్యారిస్‌లు పోటాపోటీగా ర్యాలీలు నిర్వహిస్తున్నారు. రిపబ్లిక్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్‌ట్రంప్ స్వింగ్‌స్టేట్ నార్త్‌కరోలినాలోని గ్రీన్స్‌బోరోలో ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. ఎన్నికలు జరిగిన తర్వాత ప్రజల ఓట్లతో గెలిచి అధ్యక్ష పీఠం ఎక్కుతానని ట్రంప్ ధీమా వ్యక్తంచేసారు. తాను అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే దేశంలో ద్రవ్యోల్బణాన్ని అంతంచేస్తానని, విపరీత చర్యలకు పాల్పడే నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజలు తమ ఓటుతో హ్యారిస్‌ను ఇంటికి సాగనంపాలని ఆమె ఓటమితోనే అమెరికా రక్షణ సాధ్యమవుతుందన్నారు. తాను అధికారంలోకి వస్తే పన్నులను తగ్గిస్తానని, వేల అమెరికన్ కంపెనీలను వెనక్కితెచ్చి కార్మికుల వేతనాలను పెరిగేలా చర్యలు తీసుకుంటానని అన్నారు. కమలా హ్యారిస్ అధికారంలోకి వస్తే అమెరికాలో అభివృద్ధి కుంటుపడుతుందని, ఆర్థిక వ్యవస్థ పతనం అవుతుందని విమర్శించారు. దానివల్ల అమెరికన్లకు కోలుకోలేని దెబ్బతగులుతుందని హెచ్చరించారు. ఈనెల 5వ తేదీ అధ్యక్ష ఎన్నికలు జరుగుతాయి. పలు ప్రాంతాల్లో ముందస్తు ఓటింగ్ కూడా కొనసాగుతోంది. ఇప్పటికే 6.1 కోట్లమంది ప్రజలు ఓటుహక్కును వినియోగించుకున్నారు. కాగా అధ్యక్ష అభ్యర్థుల మధ్య గట్టి పోటీ నెలకొంది. మరోవైపు జార్జియా, నార్త్‌కరోలినా ప్రాంతాల్లో హ్యారిస్ ట్రంప్‌లమధ్య గట్టి పోటీ ఉన్నట్లు తాజా సర్వేలు వెల్లడిస్తున్నాయి. జార్జియాలో ట్రంప్‌నకు 48శాతం, హ్యారిస్‌కు 47శాతం మద్దతున్నారు. ఇక నార్త్‌కరోలినాలో హ్యారిస్‌కు 48శాతం, ట్రంప్‌నకు 47శాతం మద్దతుగా ఉన్నట్లు సర్వేలో తేలింది. 2008 ఎన్నికల్లో డెమొక్రటిక్ నుంచి అధ్యక్షరేసులో ఉన్న ఒబామాకు నార్త్‌కరోలినా మద్దతిచ్చింది. అయితే తర్వాత ఎన్నికలనుంచి రిపబ్లికన్ అభ్యర్థులకు మద్దతుగా నిలవడం గమనార్హం.

# వయనాడ్ ప్రజల్లో పోరాట పటిమ ఎక్కువ..

## అందుకే రాహుల్‌ను వెన్నంటి నిలిచారు: ఎన్నికల ప్రచారంలో ప్రియాంకగాంధీ

**వాయనాడు, నవంబరు 3:** కేరళలోని వాయనాడు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న ప్రియాంకగాంధీ వాద్రా తన ప్రచారాన్ని ఉధృతంచేసారు. వాయనాడు ప్రజలకు పోరాడే ధైర్యం ఎక్కువ అని ప్రశంసించారు.అదేసమయంలో బిజెపి సర్కారుపైనా తీవ్ర విమర్శలు చేసారు.

మోడీ ప్రభుత్వం ప్రజాసంక్షేమం కోసం కాకుండా వ్యా పారవేత్తల ప్రయోజనాల కోసమే పని చేస్తోం దంటూ వ్యాఖ్యలు చేసారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో ప్రియాంక మాట్లాడుతూ వాయ నాడు ప్రజలు అణిచివేత దారులకు వ్యతిరేకంగా పోరాడుతున్నారని, ఏ మతానికి చెందిన వారైనా అందరూ కలిసి జీవించే భూమి వాయనాడు అని పజాస్సి రాజా, తలక్కల్‌చంతు, ఎడచెన కుంకన్ వంటి నాయకుల స్ఫూర్తి కలిగిన బల మైన చరిత్ర మీకు ఉందని, మీరు ఎల్ల ప్పుడూ సరైన దానికోసం పోరాడారని అణిచి వేతకు వ్యతిరేకంగా గళమెత్తారని కొనియాడారు. అదే సమయంలో బిజెపిపై విమర్శల దాడి చేసారు. తన వ్యాపార మిత్రులకోసమే మోడీ ప్రభుత్వం పనిచేస్తోందని, దేశంలో నిరుద్యో గుల గురించి మోడీ సర్కారు ఏనాడూ ఆలో చించదని, మెరుగైన ఆరోగ్యం, విద్యకోసం ఎలాంటి కార్యాచరణ లేదన్నారు. ప్రజలకు మంచి చేయాలనే ఆలోచనే బిజెపికి ఉండదని, ఏంచేసైనా అధికారంలో ఉండాలన్నదే వారి లక్ష్యమని ప్రజలను విడగొట్టడం, విద్వేషాన్ని వ్యాప్తిచేయడం, ప్రజాస్వామిక సంస్థలను నీరుగార్చడం ద్వారా అధికారంలో కొనసాగడమే మోడీ సర్కారు లక్ష్యంగా పెట్టుకుందని ఆరోపిం చారు. అలాగే రాహుల్ గాంధీని విమర్శించడమే బిజెపి పనిగా పెట్టుకోవడంతో ఆయన ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని చెప్పారు. కానీ వాయనాడు ప్రజలకు రాహుల్ నిరంతరం అండగానే ఉన్నారని ప్రశంసించారు.

ఈనెల 13వ తేదీ వాయనాడు పార్లమెంటు స్థానానికి ఉప ఎన్నిక జరుగుతోంది. కాంగ్రెస్ తరపున ప్రియాంకగాంధీ బరిలో ఉండగా బిజెపి తరపున నవ్య హరిదాస్‌పోటీలో ఉన్నారు. ఇక కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రియాంక గాంధీ తొలిసారి ఎన్నికల బరిలోకిదిగుతున్న అంశం తెలిసిందే.



# ఇరాన్‌ను ప్రతిఘటించేందుకు అమెరికా భారీ యుద్ధవిమానాలు రెడీ

**వాషింగ్టన్, నవంబరు 3:** అమెరికాకు చెందిన అతి పెద్ద యుద్ధవిమానాలు బి-52 స్ట్రాటోఫోర్ట్రెస్‌లు పశ్చిమాసియాకు చేరాయి. అమెరికా సైన్యంలోని సెంట్రల్ కమాండ్ ఈ సమాచారం ధృవీకరించింది. ఇరాన్‌ను ఎదుర్కొనేందుకు తాము ఈ విమానాలను మొహరిస్తామని అగ్రరాజ్యం హెచ్చరించిన 24 గంటల్లోనే ఇవి గల్ఫ్‌ప్రాంతానికి చేరుకోవడం విశేషం. మినాటో ఎయిర్ బేస్‌లోని 5వ బాంబ్ వింగ్‌కు చెందిన బి-52 ప్రయోజనాలను దెబ్బతీయాలనిప్రయత్నిస్తే అడ్డుకుని మావారిని కాపాడుకోడానికి అన్నిరకాల చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమాచారం తెలిసినవెంటనే ఇరాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. అగ్రరాజ్యానికి గుణ పాఠం చెపుతామని ఆదేశ సుప్రీం నేత అలీఖమేనీ హెచ్చరించారు. అణునవిధానాన్ని పునఃపరిశీలించేయాల్సి ఉంటుందని ఖమేనీ సలహాదారు కమాల్ ఖర్రాజ్ పేర్కొన్నారు. ఇరాన్‌ప్రకటన



స్ట్రాటజిక్ బాంబర్లు ఇపుడే సెంట్రల్‌కమాండ్ ప్రాంతానికిచేరాయి. అని సెంట్‌కామ్ ఎక్స్‌లో పోస్టుచేసింది. బాంబర్లను ఆప్రాంతానికి పంపించామని వీటితోపాటు ఫైటర్‌జెట్లు, ట్యాంకర్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు, బాలిస్టిక్ మిసైల్స్‌ను కూడా తరలించింది. పెంటగాన్‌ప్రతినిధి మేజర్ జనరల్ పాట్‌రైడర్ మాట్లాడుతూ ఇరాన్ దాని మద్దతున్న సంస్థలు అమెరికా సైన్యం లేదా మా దేశ తర్వాత ఇజ్రాయెల్‌కమాండోలు లెబనాన్‌లోని పలుప్రాంతాల్లో దాడులుజరిపారు. లెబనాన్ తీరంలో ఒక హెజ్‌బొల్లా సీనియర్ కమాండెంట్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడులను లెబనాన్ తీవ్రంగా పరిగణించింది. ఐక్యరాజ్య సమితికి ఫిర్యాదు చేసింది. దీనిపై లెబనాన్ సైన్యం, ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక దళం సంయుక్త దర్యాప్తును ప్రారంభించాయి.



# యుపి సిఎం యోగికి బాబా సిద్ధిఖీ గతే

## ముంబై పోలీసులకు బెదరింపు సందేశం

**లక్నో, నవంబరు 3:** ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోడి ఆదిత్యనాథ్‌ను హత్య చేస్తామంటూ ముంబయి పోలీసులకు బెదరింపు సందేశం వచ్చింది. 'బాబా సిద్ధిఖీలాగే యుపి సిఎంను చంపుతాం' అంటూ దుండుగులు అందులో హెచ్చరించారు. ఆయన పది రోజుల్లో సిఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం పోలీసు కంట్రోల్ రూమ్‌కు ఈ మెసేజ్ వచ్చినట్లు తెలుస్తోంది. గత నెలలో మహారాష్ట్ర ఎన్సీపి పవార్ వర్గం నేత బాబా సిద్ధిఖీని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ సభ్యులు కాల్చి చంపిన విషయం తెలిసిందే. బాలీవుడ్ స్టార్ సల్మాన్‌తో సన్నిహితంగా ఉన్నందుకే చంపామని నిందితులు చెప్పారు. ఆ తర్వాత నుంచి పలువురికి లారెన్స్ గ్యాంగ్ నుంచి బెదరింపులు వచ్చాయి. సిద్ధిఖీ కుమారుడు జీశాన్ కూడా హిట్‌లిస్ట్‌లో ఉన్నట్లు వార్తలొచ్చాయి. ఈ నేపథ్యంలో ఇటీవలే అతడికి కూడా బెదరింపు కాల్స్ వచ్చాయి.

**గంటల్లోనే నిందితురాలి అరెస్టు:** ఈ బెదరింపులను తీవ్రంగా పరిగణించిన ముంబై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఫాతిమా ఖాన్ అనే మహిళ ఫోన్ నుంచి ఈ మెసేజ్ వచ్చినట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. బిఎస్‌సి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ పూర్తి చేసిన ఆమె ఇటీవల కాలంలో తీవ్రమైన మానసిక సమస్యలతో బాధపడుతున్నట్లు గుర్తించారు. థానేలోని ఉల్హాస్‌నగర్‌కు చెందిన నిందితురాలి వయస్సు 24 సంవత్సరాలు. ఆమె తండ్రి టింబర్ వ్యాపారి.

# పాక్‌లో అదుపుతప్పి లోయలో పడిన బస్సు..

## దుర్ఘటనలో ఏడుగురు మృత్యువాత

**పెషావర్, నవంబరు 3:** పాకిస్థాన్‌లో ఘోర ప్రమాదం జరిగింది. వేగంగా వెళ్తున్న ఓ బస్సు ఆకస్మాత్తుగా అదుపుతప్పి లోయలో పడిపోయిన ఘటన వాయువ్య పాకిస్థాన్‌లో చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఏడుగురు దుర్మరణం చెందగా మరో ఆరుగురికి గాయాలయ్యాయి. ఖైబర్ పఖ్తుంఖా ప్రావిన్స్‌లోని బునెర్ జిల్లాలో ఒక బస్సు బ్రేకులు ఫెయిల్ కావడంతో అది అదుపుతప్పి లోయలో పడిపోయిందని పోలీసులు తెలిపారు. పోలీసులు, రెస్క్యూ బృందం తక్షణమే ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించారు. మరోవైపు ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో మరో ఘటన చోటుచేసుకుంది. కొందరు గుర్తుతెలియని ముష్కరులు రెండు వేర్వేరు భద్రతా దళాల కాన్వాయ్‌లపై మెరుపుదాడి చేశారు. ఈ దాడిలో ఒక అధికారిసహా 16 మంది సైనికులు గాయపడ్డారు. క్షతగాత్రులు ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. దక్షిణ వజీరిస్థాన్ జిల్లాలోని సర్వేకై ప్రాంతంలో భద్రతా బలగాల కాన్వాయ్‌పై ముష్కరులు దాడి చేశారని, 16 మంది భద్రతా సిబ్బంది గాయపడ్డారని పాకిస్థాన్ అధికారులు తెలిపారు. గాయపడిన వారిలో కెప్టెన్ ర్యాంక్ అధికారి కూడా ఉన్నారన్నారు. కరక్ జిల్లా నుంచి కాబూల్ ఖేల్‌లోని అణు విద్యుత్ ప్రాజెక్టు ప్రాంతానికి కాన్వాయ్ తరలిస్తుండగా, లక్కీ మార్వాట్ జిల్లాలోని దర్రా తుంగ్ చెక్‌పోస్టు సమీపంలో మరో దాడి జరిగింది. ఈ దాడిలో ఐదుగురు జవాన్లకు గాయాలయ్యాయి.

# జమ్ముకాశ్మీర్ బిజెపి చీఫ్‌గా సత్‌శర్మ

## బిజెపి నేషనల్ కమిటీ సభ్యునిగా రవీంద్రరైనా



**శ్రీనగర్, నవంబరు 3:** ఎన్నికలు ముగిసిన వెంటనే జమ్ముకాశ్మీర్‌లో బిజెపి పార్టీ ప్రక్షాళనచేపట్టింది. ఇప్పటివరకూ రాష్ట్ర బిజెపి చీఫ్‌గా పనిచేసిన రవీంద్రరైనాను మార్చి సత్‌శర్మను కొత్త పార్టీ చీఫ్‌గా నియమించింది. పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా ఈమేరకు ఒక ప్రకటన చేస్తూ ప్రస్తుత అధ్యక్షుడు రవీంద్ర రైనా స్థానంలో సత్‌శర్మనునియమించినట్లు ప్రకటించారు. ఫైర్‌బ్రాండ్ పార్టీ నాయకుడిగా పేరున్న రైనా జమ్ముకాశ్మీర్ పార్టీ చీఫ్‌గా ఆరేళ్లపాటు కొనసాగారు. రాజౌరిలోని తన సొంత నియోజకవర్గం నౌషేరానుంచి కూడా ఆయన ఓటమి పాలుకావడంతో పార్టీ తీవ్రంగా పరిగణించింది. ఈనియోజకవర్గంలో ఎన్సీ అభ్యర్థి సురిందర్ చౌదరి ఆయనపై పోటీచేసి గెలిచారు. ప్రస్తుతం రైనాను బిజెపి జ ఆతీయ కమిటీలో కార్యవర్గసభ్యునిగా నియమించారు. రాజౌరి సెక్టార్‌లో రైనా ఓటమి బిజెపికి జమ్మురీజియన్‌లో భారీ షాక్ తగిలినట్లయింది. గతంలో మొత్తం 29 స్థానాల్లోను గెలిచిన పార్టీ ఈసారి అక్కడ వెనుకబడింది. జమ్ముకాశ్మీర్ బిజెపి శాసనసభా పక్ష నేతను ఎన్నుకుంటున్న తరుణంలో రవీంద్రరైనా మార్పిడి జరగడం రాష్ట్ర బిజెపి నేతల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# శ్రీనగర్ మార్కెట్‌లో గ్రెనేడ్ పేలుడు: 12 మందికి తీవ్ర గాయాలు

**శ్రీనగర్, నవంబరు 3:** ఉగ్రవాదులు అత్యంత రద్దీగా ఉన్న మార్కెట్‌లోకిగ్రేనేడ్లు విసరడంతో జరిగిన పేలుళ్లకు కనీసం 12 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. వీరందరినీ సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. జమ్ముకాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో అత్యంత రద్దీగా ఉండే సండే మార్కెట్‌లో ఈ ఘోరం జరిగింది. పౌరులు టార్గెట్‌గా ఇలాంటి ఘోరాలకు పాల్పడితే సహించేదిలేదని గడచిన కొన్నిరోజులుగా దాడులు, ఎన్‌కౌంటర్లతో వార్తలు హెడ్‌లైన్లలో వస్తున్నాయని సీఎం ఒమర్ అబ్దుల్లా గుర్తు చేసారు. అమాయక షాపు యజమానులపైనా, కొనుగోలుకు వచ్చిన పౌరులపైనా గ్రేనేడ్ దాడులుచేయడం అత్యంత ఘోరమైన సంఘటన అని సీఎం అన్నారు. అమాయక పౌరులను టార్గెట్‌చేస్తే ఉపేక్షించకూడదన్నారు. సెక్యూరిటీదళాలు తమకు సాధ్యమైనంత కార్యాచరణను వెంటనే అమలుచేయాలని ఇలాంటి దాడులు నిర్మూలించేందుకు సాధ్యమైనంత సత్వరపరిష్కారంచూపించాలని ఆయన కోరారు. దీనితో ప్రజలు నిర్భయంగా స్వేచ్ఛగా జీవించగలుగుతారని అన్నారు. ముందురోజు కూడా లష్కరే తాయిబాకు చెందిన ఉగ్రవాదిని శ్రీనరలోని ఖాన్యార్ ప్రాంతంలో భద్రతా సిబ్బంది మట్టుపెట్టారు. కాశ్మీర్ ఐజి విధికుమార్ బిర్ది మాట్లాడుతూ ఉగ్రవాది ఉస్మాన్ లష్కరే



కమాండర్ అని చెప్పారు. ఇప్పటికి ఈప్రాంతంలో ఆపరేషన్ పూర్తిచేసామన్నారు. ఆతడు విదేశీ ఉగ్రవాది అని కూడా నిర్ధారించారు. అదేరోజు అనంతనాగ్‌జిల్లాలో ఇద్దరు ఉగ్రవాదులను సెక్యూరిటీ సిబ్బంది మట్టుబెట్టారు.




# దీపావళి వేడుకల్లో కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో

**టొరంటో, నవంబరు 3:** కెనడాలో భారతీయులు నిర్వహించిన దీపావళి వేడుకల్లో ఆదేశప్రధాని జస్టిన్‌ట్రూడో పాల్గొన్నారు. ఆయన తన సోషల్ మీడియా హ్యాండిల్‌పై ఈ విశేషాలను పంచుకున్నారు. ఉగ్రవాది హర్‌దీప్‌సింగ్ నిజ్జర్ హత్యపై భారత్‌కెనడామధ్య నెలకొన్న దౌత్యవివాదం కొనసాగుతున్నవేళ ఆసక్తికరంగా ఈ దీపావళి వేడుకలు జరిగాయి. హ్యాపీ దీపావళి ఈ వారం వారితో సంబరాలుచేసుకున్నాను. ప్రత్యేక క్షణాలు గడిపాను అని ట్రూడో పోస్టుచేసారు. చేతికి కట్టుకున్న మతపరమైన తాళ్లను ఆయన విడియోలో చూపించారు. గత కొన్ని నెలలుగా కెనడాలోని పలు దేవాలయాలను తాను సందర్శించినట్లు తెలిపారు. కొన్ని నెలల్లోనే నేను మూడు హిందూ మందిరాలు సందర్శించానన్నారు. అప్పుడే ఈ తాళ్లు కట్టారని అన్నారు. అవి తెగిపోయేంతవరకూ వాటిని నేను తొలగించనని ట్రూడో చెప్పారు. దీపావళి వేడుకలను కూడా ఆపోస్టులో ట్యాగ్‌చేసారు. ఇండో కెనడా కమ్యూనిటీ లేకపోతే దేశంలో దీపావళి సాధ్యం కాదు. వీరు ఆర్టిస్టులుగా వ్యాపారవేత్తులు, డాక్టర్లు, టీచర్లుగా లీడర్స్‌గా సంస్కృతిపరంగా కెనడాలో బెస్ట్ అని వెల్లడించారు. అయితే ప్రతిపక్షం ముందు ది ఓవర్సీస్‌ఫ్రెండ్స్‌ఆఫ్ ఇండియా కెనడా పార్లమెంట్ హాల్‌లో నిర్వహించతలపెట్టిన దీపావళి వేడుకలకు హాజరుకానని ప్రతిపక్షనేత పియర్రె పోయిలీవ్రే అన్నారు. తీవ్రస్థాయిలో విమర్శలు రావడంతో ఆయన కూడా తాను వేడుకల్లో పాల్గొంటానని వివరించారు. ఆయన వెబ్‌సైట్‌లోనిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇందుకు భారతీయులు వేల సంఖ్యలో హాజరయ్యారు.

# భారత్-యుఎస్ భాగస్వామ్యం అత్యంత కీలకం

## గుర్తించిన కమలా హారిస్: నీల్ మఖిజ

**వాషింగ్టన్, నవంబరు 3:** ప్రపంచంలోని భారత్-అమెరికా సంబంధాలు అత్యంత కీలకమైనవని డెమోక్రటిక్ పార్టీ నాయకుడు నీల్‌మఖిజ పేర్కొన్నారు. కమలా హారిస్ విజయం సాధిస్తే ఈ సంబంధాలను తర్వాతి దశకు తీసుకెళతారన్నారు. ఆమె ఇప్పటికే ఇరు దేశాల భాగస్వామ్యం ప్రాధాన్యాన్ని గుర్తించారన్నారు. ఆయన పిటిఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని వెల్లడించారు. హారిస్‌కు అత్యంత సన్నిహితుల్లో ఒకరిగా మఖిజాకు పేరుంది. ట్రంప్ వలస విధానాన్ని తీవ్రంగా విమర్శించే వ్యక్తిగా అతడికి పేరుంది.అమెరికా రక్షణ, పర్యావరణ వంటి ప్రపంచ సమస్యల విషయంలో భారత్‌తో కలిసి అమెరికా పనిచేయాల్సిన అవసరాన్ని హారిస్ గుర్తించారని మఖిజ వెల్లడించారు. అదే సమయంలో ట్రంప్ ప్రజాస్వామ్యానికి ముప్పు అని అభివర్ణించారు. ఆయన చీకటి కార్యకలాపాల్లో పాల్గొనడాన్ని మనం చూశామన్నారు. కనీసం ఎన్నికల్లో ఓటు హక్కు కూడా లేనివారిని బలిపశువులు చేశారని ఆరోపించారు. దేశంలో సమస్యలకు వలసదారులనే ట్రంప్ సాకుగా



చూపుతున్నారని తప్పుపట్టారు. అది వాస్తవం కాదని ఆయన కేవలం ఉద్రిక్తతలను రాజేస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చాక వలస విధానాలను కఠినతరం చేసి అతి భారీస్థాయిలో వలసదారులను సాగనంపుతామంటున్నారని గుర్తు చేశారు.నీల్ మఖిజ ప్రస్తుతం మాంటగోమెరీ కౌంటీ కమిషనర్‌గా పని చేస్తున్నారు. అంతేకాదు ఛైర్ ఆఫ్ ది బోర్డు ఆఫ్ ఎలక్షన్స్‌గా కూడా వ్యవహరిస్తున్నారు. పెన్సిల్వేనియా చరిత్రలో ఆ పదవికి ఎన్నికైక అతి పిన్నవయస్కుడు ఆయనే. ఒకవేళ కమలా హారిస్ ఎన్నికైతే అతడు ఆమె కేబినెట్‌లో కచ్చితంగా ఉంటాడని డెమోక్రాట్లు విశ్వసిస్తున్నారు.

# హిజాబ్‌కు వ్యతిరేకంగా అర్ధనగ్న ప్రదర్శన

**టెహ్రాన్,నవంబరు 3:** ఇరాన్‌లో మహిళల వస్త్ర ధారణపై కొనసాగుతున్న ఆంక్షలు రోజురోజుకూ తీవ్ర నిరసనలకు కారణమవుతున్నాయి. ఇరాన్‌లోని మహిళలు తప్పనిసరిగా హిజాబ్‌ధరించాలి, స్కార్ఫ్‌వేసుకోవాలి. పూర్తిగా వదులుగా ఉండే దుస్తులుమాత్రమే వేసుకోవాలి. ఇరాన్ ప్రభుత్వం విధించిన ఈ ఆంక్షలపై 2022నుంచే నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ఇస్లామిక్‌డ్రెస్ కోడ్ నుంచి విముక్తి కావాలంటే అక్కడిమహిళలు నిరసన చేస్తూనే ఉన్నారు. తాజాగా ఒక మహిళ ఇరానియన్‌యూనివర్సిటీలో దుస్తులు విప్పేసి షాక్ ఇచ్చింది. ఆ విడియో సోషల్‌మీడియాలో వైరల్ అయింది. టెహ్రాన్‌లోని ఆజాద్ యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్‌రీసెర్చిలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆమె తన బట్టను విప్పేసి కేవలం లోదుస్తులతోనే యూనివర్సిటీ ప్రాంగణంలో తిరిగింది లోదుస్తులతో కాసేపు కూర్చుని కాసేపు అటూ ఇటూ తిరిగింది. ఆ యువతిని అందరూ విచిత్రంగాచూసారు. కొందరు విడియోలుతీసి సోషల్‌మీడియాలో పోస్టుచేసారు. కాసేపటి తర్వాత ఇరాన్ అధికారులు ఆ మహిళను అరెస్టు చేసారు. ఆమె మానసిక పరిస్థితి బాగోలేదని ఆసుపత్రికి తరలించినట్లు యూనివర్సిటీ ప్రతినిధి ప్రకటన విడుదల చేసారు.

# మహిళలకు నెలనెలా రూ.2500

## ప్రజాపంపిణీ వ్యవస్థ బియ్యం నెలకు ఏడు కిలోలు

## సామాజిక పింఛన్ల వయోపరిమితి కుదింపు

## జార్ఖండ్‌లో సోరెన్ ఎన్నికల మేనిఫెస్టో



**రాంచి, నవంబరు 3:** అసెంబ్లీ ఎన్నికలకు తేదీలు దగ్గరపడుతున్నకొద్దీ ప్రధాన పార్టీల్లో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ప్రధాన పార్టీలు తమ తమ మేనిఫెస్టోలను ప్రకటిస్తున్నాయి. ఇప్పటికే బిజెపి తన మేనిఫెస్టోను ప్రకటించగా జార్ఖండ్ ముక్తిమోర్చా పార్టీకి సంబంధించి సీఎం హేమంత్ సోరెన్ ఆధ్వర్యంలో మేనిఫెస్టోను విడుదలచేసారు. తమ ప్రభుత్వం పాలనపగ్గాలు చేపట్టిన వెంటనే ప్రజాపంపిణీ వ్యవస్థకింద చేపట్టే రేషన్ మొత్తం పెంచుతామని, ప్రస్తుతం ఐదు కిలోల రేషన్ ఇస్తుంటే ఆ మొత్తం ఏడు కిలోలకు పెంచుతామని ప్రకటించారు. జార్ఖండ్‌లో జెఎంఎం నేతృత్వంలో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే అమలుచేస్తామని హేమంత్‌సోరెన్‌ప్రకటించారు. జార్ఖండ్‌లో బిజెపి అధికారంలో ఉన్నపుడు 11 లక్షలమందికి రేషన్‌కార్డులు రద్దుచేసారని జార్ఖండ్ సీఎం ఆరోపించారు. రేషన్ కార్డుల రద్దు వల్ల జార్కండ్‌లో చాలామంది గిరిజనులు, దళితులు ఆకలితో చనిపోయారని వ్యాఖ్యానించారు. బిజెపి హయాంలో రాష్ట్రంలో గిరిజనులు దళితులు ఆకలితో చనిపోవడం సర్వసాధారణమన్నారు. కానీ మా ప్రభుత్వ హయాంలో జార్ఖండ్ ప్రజలురేషన్, పింఛన్‌పెంపు, మంచి పోషకాహారం పొందుతారని అభిప్రాయం వ్యక్తంచేసారు. మైయ్యాసమ్మాన్‌యోజన కింద మహిళలకు ప్రతినెలా రూ.2500 ఇస్తామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మధ్యాహ్న భోజనంలో పిల్లలకు గుడ్లు, పండ్లు కూడా ఇస్తామన్నారు. మా ప్రభుత్వం సామాజిక భద్రత విషయంలో అనేక చర్యలు తీసుకుందని, 40 లక్షలకుపైగా వృద్ధులు ఒంటరి మహిళలు, వికలాం గులకు సామాజికభద్రతా పింఛన్‌తో అనుసంధానించడం శ్రామిక వర్గానికి పెన్షన్ వయసు 60 ఏళ్లనుంచి 50సంవత్సరాలకు తగ్గించడం, 18-50 సంవత్సరాలవయసుగల మహిళలకు మైయా సమ్మాన్ యోజనవంటి అనేకపథకాలు అమలుచేసామన్నారు. నవంబరు 13,20 తేదీల్లో జార్ఖండ్‌లోని 81 స్థానాలకు పోలింగ్ 23వ తేదీ ఓట్లలెక్కింపు అదేరోజు ఫలితాలప్రకటన జరుగుతుంది. ఈలోపు ప్రచారం సమాప్తం కావడానికి గడువు సమీపిస్తుండటంతో ప్రధానపార్టీల అగ్రనేతలు హోరా హోరీ ప్రచారం చేస్తున్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# కలసికట్టుగా కూటమి అభ్యర్థి రాజశేఖర్ ను గెలిపిద్దాం

**నరసాపురం:నవంబరు:03, ప్రభాతవార్త :**
ఎన్డీఏ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరబత్తుల రాజశేఖరును కలసికట్టుగా పనిచేసి మంచి మెజారిటీతో గెలిపించు కుందామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు పిలుపునిచ్చారు. అదివారం స్థానిక బస్ స్టాండు డాక్టరు బి.ఆర్.అంబేద్కరు సెంటరు వద్ద గ్రాడ్యుయేటు ఓటు నమోదు శిబిరాన్ని స్థానిక శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ తో సంయుక్తంగా ఒక అభ్యర్థికి ఓటు నమోదు ఫారమ్ 18 ను స్వయంగా మంత్రి రామానాయుడు పూర్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరబత్తుల రాజశేఖర్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి నాయకురాలు దగ్గుబాటి పురందరీదేవి సంయుక్తంగా అభ్యర్థి పేరు ప్రకటించారని అన్నారు. ఈనెల 06 తేదీతో నమోదు ప్రక్రియ ముగిస్తుందని సమయం కేవలం మూడు రోజులు మాత్రమే ఉందన్నారు. గ్రామ గ్రామాన, వార్డులను ప్రతి గడపకు వెళ్ళి పట్టపద్రులను గుర్తించి వెనువెంటనే ఓటు నమోదు చేయాలన్నారు. ఆఫ్ లైన్లో గాని ఆన్లైన్లో గాని ఓటు నమోదు చేయించాలన్నారు. ఓటు నమోదు ప్రక్రియ విజయ వంతం చేసుకుంటేనే గెలుపు విజయవంతం అవుతుందన్నారు. ఇప్పుడు జరుగుతున్న ఎమ్మెల్సీ గెలుపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పునాది అవుతుందన్నారు. రాష్ట్రం 14 లక్షల కోట్లు అప్పులు ఉన్నను అసలు వడ్డీ కడుతూ సంక్షేమ అభివృద్ధికి ఏ లోటు లేకుండా చూస్తున్న సమర్థుడైన మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉన్నారని, ఆయనకు తోడుగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉన్నారని అన్నారు పోలవరం, అమరావతి నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, పూర్వ వైభవం తీసుకువచ్చుటకు పనులు వేగవంతం చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో తరలిపోయిన పరిశ్రమలను మరలా రాష్ట్రానికి తీసుకువచ్చి, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మంత్రి రామానాయుడు అన్నారు. శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ ఎన్డీఏ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరబత్తుల రాజశేఖరును కలసికట్టుగా పనిచేసి మంచి మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. ఇప్పటికే గ్రామ గ్రామాన,ప్రతి వార్డులకు ప్రతి గడపకు వెళ్ళి పట్టభద్రులను గుర్తించి ఓటు నమోదు చేయించమన్నారు. ఈ మూడు రోజుల సమయంలో నియోజక వర్గంలో మిగిలిన పట్టభద్రులను గుర్తించి ఓటు నమోదు



చేయించి,పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరబత్తుల రాజశేఖరును మంచి మెజార్టీతో గెలిపించుకుందామని శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు బండారు మాధవనాయుడు, నియోజకవర్గ టిడిపి ఇంచార్జి పొత్తూరి రామరాజు, బిజెపి ఇంచార్జి మేకల సతీష్, చాగంటి మురళి కృష్ణ, కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, వలవల నాని, పోలిశెట్టి సాంబ, జక్కం శ్రీమన్నారాయణ, టిడిపి,జనసేన, బిజెపి నాయకులు, ఓటు నమోదుకు వచ్చిన పట్టభద్రులు, తదితరులు పాల్గొన్నారు.

# గుంతలు లేని రోడ్లే లక్ష్యం

- 20 కోట్లతో పలు రోడ్ల అభివృద్ధి కార్యక్రమాలు
- నూజివీడు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు త్వరలో పూర్తి
- మంత్రి కొలుసు పార్థసారథి





**ప్రభాత వార్త నూజివీడు/చాట్రాయి నవంబరు:3:**
ప్రజలు తమకు అందించిన అఖండ విజయాన్ని బాధ్యతగా స్వీకరించి పేద ప్రజల సంక్షేమానికి, రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తామని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. ఆదివారం చాట్రాయి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి శంకుస్థాపన చేశారు. చాట్రాయి మండలం చాట్రాయి గ్రామంలో రూ 25 లక్షలు, చనుబండ గ్రామంలో రూ 50 లక్షలతో సిసి రోడ్లకు పనులుకు మంత్రి శంఖుస్థాపన చేశారు. చాట్రాయి గ్రామంలో రోడ్ల మరమ్మత్తులకు రూ,30 లక్షల పనులు ప్రారంభించారు. అనంతరం చనుబండ గ్రామంలో గుంతలు లేని రోడ్డు నెట్ వర్క్ పనులను మంత్రి పార్థసారథి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వయంగా ప్రోక్లైనర్ ఎక్కి గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం చనుబండ గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లే తమ చేయమని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ. 820 కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బి రహదారులు గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందన్నారు. ఏలూరు జిల్లాలో 76 కోట్ల రూపాయలతో ఈ పనులు చేపడుతున్నామన్నారు. ఈ పనులన్నింటినీ సంక్రాంతి లోపు పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుందాం జనవరి అనంతరం గౌరవ ముఖ్యమంత్రి రాష్ట్రంలో పర్యటించే సందర్భంలో ఎక్కడైనా గుంతలతో కూడిన రోడ్డు కనబడితే సంబంధిత అధికారులు సస్పెండ్ చేస్తామని గౌరవ ముఖ్యమంత్రి ఇప్పటికే హెచ్చరించడం జరిగిందన్నారు. నూజివీడు నియోజకవర్గంలో 20 కోట్ల రూపాయల విలువైన పనులు చేపడుతున్నామన్నారు. ప్రజలు తమపై నమ్మకం ఉంచి అందించిన విజయాన్ని బాధ్యతగా భావిస్తున్నామన్నారు. ప్రజల ఆశలు , ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే 5 ప్రధాన అంశాలపై చంద్రబాబునాయుడు సంతకాలు చేశారని, వాటిని పూర్తిస్థాయిలో నెరవేరుస్తున్నారన్నారు. రాష్ట్రంలో రూ,1600 వందల కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. మెగా డీఎస్సీ కి నోటిఫికేషన్ ఇచ్చారని, పేదలకు పెన్షన్ ను 3 వేల నుండి 4 వేల రూపాయలకు పెంచడమే కాక 3 నెలల బకాయిలను కూడా జులై, 1వ తేదీనే అందించారన్నారు. ప్రజలపాలిట శాపంగా మారిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను వెంటనే రద్దు చేశామన్నారు. యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటుచేస్తామన్నారు. ఉచిత గ్యాస్ పంపిణీ దీపావళికి అందించామన్నారు. రాష్ట్రంలోని 61 లక్షల మంది వృద్దులు, దివ్యాంగులకు ఒకటవ తేదీనే పెన్షన్ అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం చేసినప్పటికీ ఇచ్చిన ప్రతీ హామీని తప్పనిసరిగా నెరవేరుస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ ఈ జాన్ మోషే,పలువురు ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# కోటి కాంతుల ఆధ్యాత్మిక వెలుగు దివ్వే.....కార్తీకం

## -కార్తీక మాసం తొలి సోమవారానికి ఏర్పాట్లు పూర్తి
## - భీమవరం పాలకొల్లు వీరంపాలెం లో భక్తుల రద్దీ
## - మనసారా శివనామ స్మరణ









**తణుకు ( ప్రభాత వార్త ):**
కార్తీక మాసం తొలి సోమవారం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా శివాలయాల్లో భక్తుల రద్దీ పెరిగనుంది. వేకువజాము నుంచి మహిళలు దీపారాధనలు నిర్వహిస్తారు. శైవక్షేత్రాలు శివనామస్మరణతో మార్మోగనున్నాయి. ఆలయానికి వచ్చే భక్తుల కోసం ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. పశ్చిమగోదావరి జిల్లావ్యాప్తంగా నదీస్నానాలకు పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తారు. అనంతరం దీపాలు వెలిగించి మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు చేయడం అనాదిగా వస్తుంది. జిల్లాలోని కాలువలు నదుల్లో ఉదయం నాలుగు గంటల నుంచే అరటి బెరడులో వెలిగించిన దీపాల కాంతిలో శోభిల్లడం కార్తీకమాసంలో అందమైన అరుదైన దృశ్యంగా భావించవచ్చు. నదులు లేని గ్రామాల నుంచి భక్తులు ప్రత్యేక వాహనాల ద్వారా, ఆర్టీసీ బస్సుల ద్వారా నదీ పరివాహక ప్రాంతంలోని శివాలయాల్ని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఈ రద్దీని పుష్కరించుకొని భక్తుల శివాలయాల దర్శనం నిమిత్తం ఆయా ఆలయ కమిటీలు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పంచారామ క్షేత్రాల్లో ఒకటైన భీమవరంలోని శ్రీ ఉమా సోమేశ్వర జనార్ధన స్వామి ఆలయానికి ప్రతి ఏడాది లక్షలాది భక్తులు పోటెత్తుతారు. పాలకొల్లు క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయానికి కూడా వేలాది భక్తులు క్యూ కడతారు. అలాగే తణుకులోని సోమేశ్వర స్వామి ఆలయంలో భక్తులు తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించుకునేలా ఏర్పాట్లు చేశారు. తణుకులోని కపర్థీశ్వర స్వామి, సిద్దేశ్వర స్వామి ఆలయానికి తెల్లవారుజాము 3 గంటలనుంచే భక్తుల తాకిడి ఆరంభమవుతుందనీ అర్చకులు తెలిపారు. ఉండ్రాజవరం మండలం పాలంగి గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో తెల్లవారుజాము నుంచే భక్తులు స్వామివారికి జల, పాలాభిషేకాలు నిర్వహించేసంప్రదాయాన్ని కలిగి ఉన్నారు. ఉండ్రాజవరంలోని గోకర్ణేశ్వర స్వామి ఆలయానికి కూడా తెల్లవారుజాము నుంచే భక్తులు వస్తారు. పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం వశిష్ఠ గోదావరి వలంధర ఘాట్, అమరేశ్వర ఘాట్, కొండాలమ్మ ఘాట్, లక్ష్మేశ్వరం రాజు లంక ఘాట్లో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించడం ఆనవాయితీగా వస్తుంది. కార్తీకమాసం తొలి సోమవారం మొదలు చివరి సోమవారం వరకూ నిర్వహించే పూజ ప్రక్రియలు, కార్యక్రమాల నిర్వహణ ప్రణాళికలు శ్రీశైల మహాక్షేత్రంలో జరిగి పద్ధతులనే పోలి ఉంటాయి.

**కార్తీక దీపాలు:**
ఈ మాసంలో చెప్పుకోదగ్గ మరో అంశం దీపారాధన. ఈ మాస ప్రారంభం నుండి సూర్యోదయానికి పూర్వమే లేచి నదీస్నానం చేసి శుచిగా, పొడిబట్టలు ధరించి దీపారాధన చేయాలి. ఈ మాసంలోనే జ్వాలా తోరణాన్ని కొన్ని చోట్ల వెలిగిస్తారు. ఈ కాలమంతా దేవాలయాలన్నీ దీపాలచే అలంకరించబడి ప్రజలను ఉత్తేజపరుస్తూ శోభాయమానంగా ఉంటాయి. ప్రతి ఇంటిముంగిట ఈ మాసాంతం వరకు దీపం వెలుగుతూ ఉంటుంది. కార్తీకమాసంలో స్త్రీలు నదులలో, కోనేటిలలో దీపాలు వదులుతారు. ఈ దీపాలు ఆకాశంలోని చుక్కల్లాగా ప్రకాశవంతంగా వెలుగుతూ కన్నులపండుగను కలుగచేస్తాయి. ఈ మాసంలో స్త్రీలు దీపాన్ని దానంగా ఇస్తారు. దీని వల్ల వారికి ఎనలేని కీర్తిసౌ భాగ్యాలు కలుగుతాయని భావిస్తారు. ఈ దీపాలు మనిషిలోని అజ్ఞానమునే చీకటిని తొలగించి జ్ఞానమనే వెలుగును నింపుతాయి.

**కార్తీక సోమవారం విశిష్టత:**
ఈ మాసవారాలలో సోమవారానికి ప్రత్యేకత ఉంది. సోమవారానికి చంద్రుడు అధిపతి. దేవతలలో ప్రథముడైన అగ్ని నక్షత్రాలలో మొదటిదైన కృత్తికను అధిపతిగా ఉండటం, చంద్రుడు పూర్ణుడై ఈ నక్షత్రం మీద ఉండటం వల్ల మాసంలోని సోమవారాలకు విశిష్టత కలిగింది. చంద్రుని వారమైన ఈ సోమవారం శివునికి ఎంతో ప్రీతికరమైనది. శైవభక్తులు ఈ మాసంలో ముఖ్యంగా సోమవారాలలో భక్తిశ్రద్ధలతో నియమనిష్టలతో శివుణ్ణి ఆరాధిస్తారు. ఈ మాసకాలంలో సూర్యోదయ పూర్వమే బ్రహ్మ ముహూర్తంలో నదీ స్నానం చేసి 'హరహరశంభో' అంటూ శివుణ్ణి స్తుతిస్తూ భక్తి ప్రపంచంలో మునిగిపోతారు. ముఖ్యంగా శైవభక్తులు ఈ మాసమంతా ఉపవాసముండి శివుడిని పూజిస్తారు. శివ ప్రీతికరమైన సోమవారం రోజు భానోదయం ముందు లేచి స్నానాదికార్యాక్రమాలు ముగించుకుని, పొడి బట్టలు ధరించి మొదటగా దీపారాధన చేయాలి. అనంతరం శివుడికి రుద్రాభిషేకం చేయించి శివవ్రత నియమాలను పాటించాలి. ఈ విధంగా చేయడం వల్ల నిత్యమూ సిరిసంపదలతో, సుఖసౌఖ్యాలతో వర్థిల్లుతారని ప్రజల నమ్మకం. సూర్యుడు తులారాశిలో ప్రవేశించిన నాటి నుండిగాని, కార్తీక మాసారంభదినమైన శుద్ధపాడ్యమి మొదలుకొని గాని వ్రతారంభం చేయాలి. అలా ప్రారంభించే సమయంలో "ఓ కార్తీక దామోదార! నీకు వందనములు. నాచే ఆరంభింపబడే కార్తీక వ్రతాన్ని విఘ్నం లేకుండా చేయు"ము అని తరువాత స్నానం చేస్తారు.

# కామ్రేడ్ బ్రహ్మాజీకి ఎర్రదళం జోహార్లు

**ప్రభాతవార్త నరసాపురం :**
నర్సాపురం నవంబర్ 3 కార్మిక ప్రజా ఉద్యమ నేత కామ్రేడ్ కానూరు బ్రహ్మాజీ రావు అమరజీవి అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బి బలరాం కొనియాడారు కామ్రేడ్ బ్రహ్మాజీరావు స్వగృహం నందు ఆయన మృతదేహానికి సిపిఎం పార్టీ సిపిఐ పార్టీ బృందం పూలమాలలేసి నివాళులర్పించారు బ్రహ్మాజీరావు కుటుంబ సభ్యులకు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బి బలరాం ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ కార్మిక ఉద్యమ నేత కామ్రేడ్ మహమ్మద్ మీరా తో కలిసిఅనేక కార్మిక ప్రజా ఉద్యమాలలో బ్రహ్మాజీరావు సురికైన పాత్రను నిర్వహించారన్నారు చించినాడ పేదల పక్షాన భూస్వామ్య వ్యతిరేక పోరాటంలో బ్రహ్మాజీరావు కీలకపాత్ర పోషించిన వ్యక్తి అన్నారు నిత్యం పేదలు, కార్మికులు పక్షాన నిలబడి పోరాడి అనేక సందర్భాల్లో జైలు జీవితం కూడా గడుపారన్నారు నిస్వార్థ ప్రజానాయకుడిగా నిత్యం ప్రజల పక్షాన బడుగు జీవుల పక్షాన పని చేసిన కామ్రేడ్ బ్రహ్మాజీరావు అమరజీవిని కొనియాడారు బ్రహ్మాజీరావు అర్బన్ బ్యాంక్ సొసైటీ డైరెక్టర్ గా కూడా అనేక పదవులు నిర్వహించి నిర్వహించారన్నారు నరసాపురం పార్టీ పట్టణ కార్యదర్శిగా సుదీర్ఘ సేవలు అందించారన్నారు వారి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటుగా గుర్తు చేశారు అనంతరం ఆయన పార్థివ దేహాన్ని కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పార్టీ కార్యకర్తలు ఎర్రజెండాలతో ఊరేగింపుగా



జోహార్లు అర్పిస్తూ పట్టణంలో గాంధీ బొమ్మ అంబేద్కర్ సెంటర్ మీదుగా మొగల్తూరు రోడ్లో పార్కుల మీదుగా ఊరేగిస్తూ హిందూ స్మశాన వాటికలో ఆయన అంత్యక్రియ కార్యక్రమాలు నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కవురు పెద్దరాజు పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మండల కార్యదర్శి జల్లి రామ్మోహన్రావు జిల్లా కమిటీ సభ్యురాలు పొగాకు పూర్ణ పట్టణ కమిటీ సభ్యులు మంచిలి నీలకంఠంపొగాకు నారాయణరావు నోములకొండ మొగల్తూరు మండల నాయకులు ఎడ్ల చిట్టిబాబు ఆదుర్తి సాంబమూర్తి సిపిఐ సీనియర్ నాయకులు నెక్కంటి సుబ్బారావు ఆరేటి మృత్యుంజయ తదితరులు పాల్గొన్నారు


# తణుకులో 2. 26 కోట్ల పనులకు శంకుస్థాపన

**తణుకు (ప్రభాత వార్త):**
తణుకు నియోజవర్గంలో ఆదివారం అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. 2. 26 కోట్ల విలువైన పనులకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ శంకుస్థాపన చేశారు. పట్టణములో పలు వార్డులలో %జజ% రోడ్లు మరియు డ్రైనేజీల విస్తరణ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించారు. ఈ సందర్భంగా ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ ఈరోజు 15వ ఆర్థిక సంఘం నిధులు అలాగే మున్సిపాలిటీ సాధారణ నిధులనుంచి దాదాపు దాదాపు 7 వర్కులకు సంబంధించి 2 కోట్ల 26 లక్షల రూపాయలతో ఈరోజు పలు పనులకు శంకుస్థాపన చేశామన్నారు. ఈ నిధులతో సిసి రోడ్లు, ముఖ్యమైన డ్రైన్లు, అలాగే రీడింగ్ రూమ్స్ కమ్యూనిటీ హాల్ డెవలప్మెంట్స్, తణుకుకు సంబంధించి ఎంట్రన్స్ గేటు మార్చి వద్ద గ్లినరీ డెవలప్మెంట్ వంటి పలు పనులను చేపడతామన్నారు. గత ప్రభుత్వం అభివృద్ధిని చాలా నిర్లక్ష్యం చేసిందని, వైయస్సార్సీపి మొత్తంలో ఎక్కడ అభివృద్ధి చేయకుండా కేవలం వారి స్వార్థ రాజకీయాల కోసం పరిపాలన సాగించి పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రాన్ని అన్ని విధాల అన్ని రంగాల్లో అభివృద్ధి పదంలో ముందుకు కొనసాగిస్తామన్నారు. రాబోయే రోజుల్లో తణుకు పట్టణాన్ని పలు అభివృద్ధి ప్రణాళికలు ఏర్పరచుకొని తణుకును క్లీన్



అండ్ గ్రీన్ పట్టణముగా అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ సిబ్బంది పాల్గొన్నారు.

## పీఎంపీల సంక్షేమానికి కృషి చేస్తా: మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరావు



**పోడూరు (ఆచంట), నవంబర్ 03,ప్రభాత వార్త :**
పేదల ఆరోగ్యానికి నిత్యం అందుబాటులో ఉండే పీఎంపీల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తారని ఆ సంఘం నూతన కార్యవర్గం మండల అధ్యక్షుడు పెచ్చెట్టి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం ఆచంట మండల పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్య వర్గం ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు కె. నాగరాజు, మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, కార్యదర్శి యస్. శ్రీనివాసరావు, సభ్యులు మాట్లాడుతూ పేదల ఆరోగ్యమే ముఖ్య ఉద్దేశంగా సమయ ఆలోచన చూడకుండా ప్రాథమిక వైద్యం అందించడంలో పి ఎమ్ పి లు కృషి ఎనలేనిది అన్నారు. చిన్నపాటి అనారోగ్యాలకు రూ వేలు ఖర్చు చేయకుండా ఉన్నచోటనే వైద్యం ప్రయత్నిస్తున్న సేవలు మున్ముందు కొనసాగించి ప్రజల మన్ననలు పొందాలని కోరారు. పీఎంపీలంతా ఐక్యమత్యంతో ఉండాలని సూచించారు. వైద్య సేవలు అందించే క్రమంలో ఒకరికొకరు సహకరించుకోవాలని స్పష్టం చేశారు. ఐక్యమత్యంతోనే పీఎంపీల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించుకోవచ్చు అన్నారు. మండలం పీ ఎం పీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం చేసుకోవడం జరిగింది అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా పెచ్చెట్టి వెంకటేశ్వరరావు గౌరవాధ్యక్షుడిగా కె.నాగరాజు కార్యదర్శిగా ఎస్. శ్రీనివాసరావు ట్రెజరర్ గా, యు. రామానుజం ను గౌరవ సలహాదారులుగా వనం సత్యనారాయణ, కె. నాగేంద్ర మరియు ఈసీ మెంబర్లుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ నేలపూడి బేబీ రామ్మోహన్ వైస్ ఎంపీపీ తాళం శ్రీను, ఎంపీటీసీ సభ్యులు ఆరుమెల్లి సుబ్బారావు,జిల్లా నాయకులు జోగి వెంకట సత్యనారాయణ, రాష్ట్ర ముఖ్య సలహాదారు గంగాధర్, జిల్లా సెక్రెటరీ శీలం వాసు,జిల్లా ట్రెజరర్ సుబ్బారాయుడు, ఎలమంచిలిమండల అధ్యక్షులు గుబ్బల పుల్లారావు మరియు ముఖ్య నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

## ఆత్మ జ్ఞానం తో ఇహపర విషయాలు అవగాహన



**అత్తిలి - నవంబర్ 3 ( ప్రభాత వార్త ):**
ధ్యానం ద్వారా ఆత్మ జ్ఞాని కాగలడని తద్వారా ఇహపర విషయాలు తెలుసుకోగలుగుతాడని ద్రాక్షారామ కు చెందిన సీనియర్ పిరమిడ్ మాస్టర్ కె . సత్య ఝాన్సీ అన్నారు . అత్తిలి లో పిరమిడ్ స్పిరిట్యుయల్ సొసైటీ మూవ్మెంట్ అద్వర్యం లో దాసం వెంకట ప్రసాద్ గృహంలో ధ్యానంపై శిక్షణ ఇచ్చారు. భవబంధాల నుండి విముక్తి కి ధ్యానం దోహదం చేస్తుందన్నారు . ధ్యాన సాధన ద్వారా జ్ఞాని కాగలడని అన్నారు. ఆలోచనలో మార్పులు వస్తాయని లోపాలను సరిచేసుకోగలుగుతాడని అన్నారు. ధ్యానం సర్వ భోగకారిణి గా పేర్కొన్నారు. అనుభవాలతో ధ్యానం పరిపక్వత చెందుతుందన్నారు . సజ్జన సాంగత్యం చేయాలన్నారు. . ఈ సందర్భంగా ధ్యానులచేత సామూహిక ధ్యానం చేయించారు. ధ్యాన నిర్వాహకులు దాసం వెంకట ప్రసాద్ , కడలి మాణిక్యాలరావు , బాలాజీ , తదితరులు పాల్గొన్నారు.

# సందర్శకులకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయండి.

## - ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్,

**ప్రభాతవార్త. పేరుపాలెం బీచ్. నరసాపురం:**
కార్తీక మాసం సందర్భంగా పేరుపాలెం కెపిపాలెం సాగర తీరాలకు వచ్చే సందర్శకులకు పూర్తి స్థాయిలో నిర్దేశించిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అధికారులను ఆదేశించారు. ఆదివారం సాయంత్రం తీరం నందు చేస్తున్న ఏర్పాట్లును ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన తీరం నందు వర్తకులను, స్థానికులను ఏర్పాట్లుపై ఆరా తీశారు. కార్తీక మాసం నెల రోజులు పాటు పలు జిల్లా నుండి లక్షలాది మంది సందర్శకులు వచ్చే అవకాశం ఉన్నందున ఆమేరకు తీరం నందు అన్ని ఏర్పాట్లు త్వరిత గతిన పూర్తి చేయడంతో పాటు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఆయన జిల్లా పంచాయతీ అధికారిని బి అరుణాశ్రీ,వెంట డిఎస్పీ



మురళీకృష్ణ, కెపిపాలెంసౌత్ సర్పంచ్ అందే వెంకట లక్ష్మీ దొరబాబు, వలవల నాని బల్ల హనుమంత్ అంటే జగదీష్ మెహర్ బాబా సత్యనారాయణ బాలకృష్ణ పేరుపాలెం సౌత్ సర్పంచ్ తిరుమాని విజయలక్ష్మీ నర్సింహస్వామి, మాజీ సర్పంచ్ మేళం బన్ను మరియు నియోజవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు .

## మాజీ మంత్రి కారుమూరి వ్యాఖ్యలను ఖండించిన ఎమ్మెల్యే అరిమిల్లి

**తణుకు (ప్రభాత వార్త) :**
ప్రెస్ మీట్ ల పేరు చెప్పి పది రోజులకోసారి వచ్చి విలేకరుల సమావేశం పెట్టి ప్రభుత్వంపై ఏదో ఒక బురద జల్లి మరల ప్రజలందరికీ కూడా కనపడకుండా వెళ్లిపోతున్న నాయకుడు మన మాజీమంత్రి కారుమూరి అని ఎమ్మెల్యే ఆరిమిల్లి ఎద్దేవా చేశారు. కారుమూరి ప్రెస్ మీట్ పై స్పందించిన ఎమ్మెల్యే గత ప్రభుత్వం మీద కారుమూరి మీద విరుచుకుపడ్డారు. ఇంకే నియోజవర్గ ప్రజలు ఏ విధంగా బుద్ధి చెప్పారో తెలుసుకోలేని పరిస్థితుల్లో ఆయన ఉన్నారన్నారు. నియోజకవర్గంలో మాజీ మంత్రి కారుమూరి చేసిన దుర్మార్గ అసమర్ధ పరిపాలన పట్ల ఈ నియోజకవర్గ ప్రజలు కారుమూరి ని తరిమి తరిమి కొట్టారు. పూర్తిగా అప్పులు చేసి బటన్ నొక్కి ఈ రాష్ట్రాన్ని నిర్వీర్యం చేశారని అన్నారు 9 లక్షల 60 వేల కోట్లు ఈ రాష్ట్రానికి అప్పుగా మిగిల్చారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎంత ఆదాయం తెచ్చిన జగన్మోహన్ రెడ్డి చేసిన అప్పులకు వడ్డీ సరిపోతుంది అని అన్నారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ఇచ్చిన హామీలు ఏదీ నెరవేర్చకుండా రాష్ట్రాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించారని అన్నారు. నియోజవర్గ ప్రజలు ఏ విధంగా బుద్ధి చెప్పారో తెలుసుకోవాలన్నారు.



పాలకొల్లు లయన్స్, కంటి ఆసుపత్రి సంయుక్త వేడుకల్లో రూ. ఐదు కోట్ల విలువైన ఆధునిక వైద్య పరికరాల ఛాంబర్ ను ప్రారంభించిన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర జల వనరుల శాఖ మాత్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు ప్రభాతవార్త పాలకొల్లు

# బ్రాహ్మణ సంఘంచే లక్ష బిల్వార్చన

అత్తిలి – నవంబర్ 3 ( ప్రభాత వార్త ): అత్తిలి ఉమా సిద్దేశ్వర స్వామి వారి ఆలయం లోకార్తిక మాసం సందర్భంగా బ్రాహ్మణ సంఘం చే 47 వ వార్షిక లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. లక్ష బిల్వార్చన తో పాటు అమ్మవారికి కుంకుమ పూజలు , సూర్య నమస్కారాలు శాంతి కళ్యాణం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. బ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు బుడంపాటి వెంకట రమణ కార్యదర్శి విఠాల బాలాజీ కోశాధికారి దువ్వూరి రామకృష్ణ గౌరవాధ్యక్షుడు పమ్మి గోపాల కృష్ణ మూర్తి , సలహాదారు తాడిమేటి జయసూర్య తదితరులు పాల్గొన్నారు.

## కార్తీకమాసంలో శివారాధన చేస్తే ముక్తి కలుగుతుంది - మంత్రి పార్థసారథి



చాట్రాయి, నవంబర్ 3, ప్రభాతవార్త : కార్తీక మాసంలో శివారాధన చేస్తే ముక్తి కలుగుతుందని రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మాత్యులు కొలుసు పార్థసారథి అన్నారు. ఆదివారం చాట్రాయి మండలం, పోలవరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా కోటేశ్వరస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రజానీకం సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర జిల్లా నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి అని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు చెప్పారు. ప్రజలందరికీ సకలశుభాలు కలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షింస్తున్నట్లు ఆయన అన్నారు. ఉమా కోటేశ్వరస్వామి ఆశీస్సులతో రాష్ట్రంలోని,జిల్లాలోని ప్రతీ కుటుంబం సుఖ సంతోషాలతో, అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలాషించారు. అదేవిధంగా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాలకు అమలుకు ప్రజలు సహకరించాలని కోరారు. గత ఎన్నికలలో పార్ధసారధి గెలుపొంది,రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం దక్కాలని ఈ గ్రామ ప్రజలు ఉమా కోటేశ్వర స్వామిని మొక్కు కోగా ఆ మొక్కు లో భాగంగా మంత్రిని దేవాలయానికి తీసుకోనివచ్చి పూజలు నిర్వహించి తమ మొక్కును గ్రామస్థులు తీర్చుకొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# అభివృద్ధి సంక్షేమమే ప్రధాన ఏజెండా -మంత్రి పార్థసారథి



చాట్రాయి, నవంబర్ 3, ప్రభాతవార్త : ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపడంతో పాటు పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించటమే ప్రధాన ఏజెండాగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మాత్యులు కొలుసు పార్థసారథి అన్నారు. ఆదివారం చాట్రాయి మండలంలోని పోలవరం,చాట్రాయి, చనుబండ గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయటంతో పాటు గుంతలు పూడ్చే కార్యక్రమానికి మంత్రి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా చనుబండలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు సమర్ధవంతమైన పాలన అందించగలరని ఒక విజన్ ఉన్న నాయకుడిని ఆయన కొనియాడారు. రాష్ట్రం గత ఐదేళ్లలో అధోగతి పాలు అయిందని పాలనను గాడిలో పెట్టేందుకే నానా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. పరిపాలన చేతకాని వ్యక్తులు రాష్ట్రాన్ని పాలిస్తే తిరుగమనం తప్ప అభివృద్ధి ఏ విధంగా ఉంటుందని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో రోడ్లన్నీ గుంతల మయంగా తయారయ్యాయని మరమ్మతులు చేయాలని సంకల్పంతోనే గుంతల పూడిచే కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టినట్లు చెప్పారు. వచ్చే ఏడాది జనవరి నాటికి రాష్ట్రంలో ఏ రోడ్డు గుంతలతో కనపడకూడదని ముఖ్యమంత్రి మంత్రులకు, ఎమ్మెల్యేలకు, అధికారులకు ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. అదేవిధంగా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి నెరవేర్చుకుంటూ వస్తున్నారని మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ బండలు అందిస్తామని నాడు హామీ ఇస్తే నేడు ఆ పథకానికి కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చామని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో వెనుకంజ వేసే ప్రసక్తే లేదని దీనిలో ప్రజలకు ఎటువంటి సందేహం వద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాబోయే ఐదేళ్లలో రాష్ట్రాన్ని ప్రగతి పదంలో పయనింప చేస్తారని చెప్పారు. నూజివీడు నియోజకవర్గ ప్రజలు ఎంతగానో ఆదరించి తనని భారీ మెజారిటీతో గెలిపించారని వారందరికీ రుణపడి ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. నూజివీడు నుండి పోటీకి దిగుదామంటే ఇక్కడ గెలుపు అసాధ్యమని ముఖ్యంగా చాట్రాయి మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోటని అందువల్ల గెలవడం కష్టమని చాలామంది చెప్పారని కానీ చాట్రాయి మండల ప్రజలు తనకు అఖండ మెజారిటీ ఇచ్చారని చెప్పారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పెద్ద పాలేరుగా పని చేసి రుణం తీర్చుకుంటారని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలకు ఎవరికి ఇటువంటి ఇబ్బంది కలిగినా స్వయంగా తనను కలిసి తన దృష్టికి తీసుకురావచ్చు అని చెప్పారు. నూజివీడు నియోజకవర్గాన్ని నందనవనంగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానని చాట్రాయి మండల అభివృద్ధికి అహర్నిశలు పాటుపడతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మందపాటి బసవ రెడ్డి, మోరంపూడి శ్రీనివాసరావు, బొట్టు రామచంద్రరావు, అత్తులూరి శ్రీనివాసరావు, మరిడి చిట్టిబాబు, బొట్టు లక్ష్మణరావు, బొట్టు వరలక్ష్మి, ఇజ్జిగాని వెంకటేశ్వరరావు, పానుగల్ల కోటేశ్వరరావు, పలగాని దుర్గారావు, మాదాసు చంద్రకళ, మండలపు జగదీష్, చల్లగుల్ల రాజారత్నం, యర్రోజు రాంప్రసాద్,కొత్తపల్లి రామదాసు, వెల్ది రాజా తదితరులు పాల్గొన్నారు.

# తాహసిల్దార్ కార్యాలయంలో జరుగుతున్న తీరుపై ఫైర్

### - మంత్రి సారథి ఎదుట తెలుగు తమ్ముళ్లు ఆగ్రహం - పార్టీకి నష్టం కలుగుతోందంటూ మంత్రికి ఫిర్యాదు



చాట్రాయి, నవంబర్ 3, ప్రభాతవార్త : చాట్రాయి తాహసిల్దార్ కార్యాలయంలో పరిపాలన విధానం సరిగ్గా లేదంటూ తెలుగు తమ్ముళ్లు రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మాత్యులు కొలుసు పార్థసారథి ఎదుట ఆగ్రహంతో ఊగిపోయారు. మండల పర్యటనలో భాగంగా చాట్రాయి లో సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మందపాటి బసవ రెడ్డి ఇంట్లో తాహసిల్దార్ కార్యాలయంలో జరుగుతున్న వ్యవహారాలపై తెలుగు తమ్ముళ్లు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కార్యాలయంలో నిత్యం ఒక వ్యక్తి అక్కడే ఉంటూ కార్యకలాపాలు సాగిస్తున్నారని దీనికి తహసిల్దార్ వత్తాసు పలుకుతున్నారని దీనిపై చర్యలు తీసుకోవాలంటూ మంత్రికి విన్నవించారు. చాట్రాయి కి చెందిన కంపసాటి చెన్నారావు కార్యాలయంలో ఆధిపత్యం ప్రదర్శిస్తూ తెలుగుదేశం నాయకులకు కూడా విలువ ఇవ్వకుండా ఇష్టానుసారుగా వ్యవహరిస్తున్నారని దీనిపై తీసుకోవాలంటూ మంత్రికి విన్నవించారు. ఇటీవల మందపాటి బసవరెడ్డి తహసిల్దార్ కార్యాలయానికి వెళితే ఇష్టానుసారంగా బూతులు మాట్లాడుతూ అవమాన పరుస్తున్నప్పటికీ తాహసిల్దార్ నిమ్మకు నీరు ఎత్తినట్లు ఉన్నారని ఈ వ్యవహారంపై విచారణ జరిపించి తాహసిల్దార్ పై చర్యలు తీసుకుని కార్యాలయంలో అందరికీ పనులు జరిగే విధంగా ఆదేశాలు జారీ చేయాలని తెలుగు తమ్ముళు డిమాండ్ చేశారు. చాట్రాయి లో రెవెన్యూ కు సంబంధించిన ఏ పని ఉన్న తన ద్వారా వెళ్లారని చెన్నారావు పట్టుపడుతున్నారని దీనిపై ఇటువంటి చర్యలు తీసుకుంటారో చెప్పాలంటూ మంత్రిని కోరారు. తహసిల్దార్ వచ్చిన నాటి నుండి నేటి వరకు నిత్యం చెన్నారావు కార్యాలయంలోనే ఉంటున్నాడని ఇది వాస్తవమా కాదా అనే విషయాన్ని మీరే తెలుసుకోవాలంటూ మంత్రికి తెలియచెప్పారు. దీనిపై స్పందించిన మంత్రి సారథి మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయం ఏ ఒక్కరి సొత్తు కాదని ప్రజలందరికీ ప్రయోజనం జరిగే విధంగా ఉండాలని చట్ట విరుద్ధంగా కార్యక్రమాలు ఉంటే చర్యలు తప్పవని ఆయన హామీ ఇచ్చారు. ఈ వ్యవహారం గతంలోనే తన దృష్టికి వచ్చిందని మందలించటం కూడా జరిగిందని తీరు మారకుంటే చర్యలు తప్పవని ఈ విషయంలో ఎవరినీ ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అనేక గ్రామాల తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, భారీగా పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీలపై రేలంగి లో ధర్నా.



అత్తిలి – నవంబర్ 3 ( ప్రభాత వార్త ):పెంచిన విద్యుత్ చార్జీలు రద్దు చేయాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రేలంగి గ్రామంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కేతగోపాలం మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలపై విద్యుత్ చార్జీలు ట్రూ అప్ చార్జీల పేరుతో 6 ,014 వేల కోట్లు భారాన్ని ప్రజలపై వేశారని ఇది గత 2022 సంవత్సరాల నుంచి వచ్చిన నష్టాన్ని ప్రజలపై వేయడం దారుణమని అన్నారు .అదేవిధంగా నిత్యవసర వస్తువులు ధరలు పెరిగి ప్రజలు కొనుగోలు శక్తి తగ్గి ఆదాయాలు తగ్గి ఇబ్బందులు పడుతున్నారని పెరిగిన ధరలను అరికట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజలపై వేసే భారాలను తగ్గించకపోతే రాబోయే కాలంలో సిపిఎం పార్టీ ప్రజలు సమీకరణతో ఉద్యమాలను నిర్వహిస్తారని అన్నారు . ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.వీ. ప్రతాప్ జిల్లా కమిటీ సభ్యులు జుత్తిగ నరసింహమూర్తి ఇరగవరఒ మండల సిపిఎం పార్టీ కన్వీనర్ కామన మునిస్వామి, ఇల్లందుపర్తి సత్యనారాయణ ,నీలాపు ఆంజనేయులు, పిల్లి కోటేశ్వరరావు గుత్తుల రామాంజనేయులు, దంపన పోయిన విజయలక్ష్మి దంపన పోయిన కనికేశ్వరరావు ,జోగి సత్యనారాయణ కొప్పిశెట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పంచరామాలకు ఆర్టీసీ బస్సులు ఏర్పాటు



పెనుమంట్ర – ప్రభాతవార్త :కార్తీకమాసం సందర్భంగా పంచారామాలు దర్శించుటకు నరసాపురం డిపో నుండి పంచారామాలకు రెండు బస్సు ఏర్పాటు చేస్తున్నట్లు నరసాపురం డిపో మేనేజర్ సత్తి సుబ్బాన్న రెడ్డి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీకమాసం అంత ప్రతి ఆదివారం పంచారామాలకు బస్సులు నడుపుచున్నామని తెలిపారు. ఆదివారమే కాకుండా ఏ రోజున అయిన సరే యాత్రలకు నరసాపురం డిపో నుండి బస్సులు నడుపుటకు సిద్ధముగా ఉన్నామన్నారు. నరసాపురం నుంచి బయలుదేరి అమరావతి ,అమరావతి నుండి సామర్లకోట, ద్రాక్షారామం, భీమవరం, పాలకొల్లు. ఐదు పుణ్యక్షేత్రాలు ఒకేరోజు దర్శించుటకు అవకాశాన్ని కల్పించుచున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని సుబ్బన్న రెడ్డి తెలిపారు. ఆదివారం 19.30 గంటలకు బయలుదేరి సోమవారం ఒకేరోజు ఐదు పుణ్యక్షేత్రాలు దర్శించ వచ్చుని తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని సుబ్బన్న రెడ్డి కోరారు.

# బాలుర వసతి గృహాన్ని సందర్శన -డిసెంబర్ 14న జాతీయ లోక్ అదాలత్

### - ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్న ప్రసాద్



ప్రభాతవార్త ఏలూరు/నవంబర్. 2 :రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్న ప్రసాద్ ఏలూరు శనివారపు పేటలోని బాలుర వసతి గృహాన్ని శనివారం సందర్శించి, వసతి గృహాల పరిశుభ్రత, నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతలో రాజీ పడవద్దని, బాల్యంలో మంచి పోషక ఆహారాన్ని అందించాల్సిన బాధ్యత వ్యవస్థలపై ఉందని సూచించారు, అలాగే విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలను ప్రోత్సహించి వారి మానసిక ఆరోగ్య పరిరక్షణకు మానసిక వికాసాన్ని పెంపొందించేలాగా చూడాలని సూచించారు. డిసెంబర్ 14వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నారని ఈ జాతీయ లోక్ అదాలత్ నందు రాజీయోగ్యమైన అన్ని సివిల్ మరియు క్రిమినల్ కేసులను రాజీ చేసుకోవచ్చు అని ఈ అవకాశాన్ని వినియోగించుకుని కక్షి దారులు కేసుల నుండి విముక్తి కాగలరని సూచించారు.

# కార్తీక వన సమారాధన కార్యక్రమాలతో అందరిలో ఐక్యత

### - భీమవరం హౌసింగ్ బోర్డు కాలనీ ఫ్రెండ్స్ వారి కార్తీక వన సమారాధన



భీమవరం నవంబర్ 3 ప్రభాతవార్త :కార్తీక మాసంలో నిర్వహించే కార్తీక వన సమారాధన కార్యక్రమాలు ప్రజల్లో ఐకమత్యాన్ని పెంపొందించడానికి దోహద పడతాయని హౌసింగ్ బోర్డు కాలనీ అసోసియేషన్ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సరిపీడకల రామారావు, వేంకటేశ్వర స్వామి దేవస్థానం అధ్యక్ష, కార్యదర్శులు కంతేటి వెంకటరాజు, కుక్కల బాల, జనపాటి మధుసూధన్ రావు అన్నారు. భీమవరం మార్కెట్ యార్డు సమీపంలోని ఎస్టేట్ లో భీమవరం హౌసింగ్ బోర్డు కాలనీ ఫ్రెండ్స్ వారి కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా కార్తీక దామోదర పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వన సమారాధన నిర్వహించడం వల్ల ప్రజల్లో భక్తి భావం స్నేహ భావం పెరుగుతుందని, ప్రజలంతా ఐకమత్యంతో ఒకరికొకరు కలసి మెలసి జీవించడానికి దోహదం చేస్తాయన్నారు. కాలనీలోని మహిళలు చిన్నారులు వృద్దులు తరలివచ్చి స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో పెన్నాడ శ్రీను, అల్లం రమేష్ దంపతులు, కృష్ణారావు, చెరుకువాడ రంగసాయి, సయ్యపురాజు సూర్యనారాయణ రాజు, అల్లూరి బంగారరాజు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# విజిలెన్స్ అంశాలకు అవగాహన



ప్రభాతవార్త నరసాపురం :'విజిలెన్స్ అంశాలపై అవగాహన ' స్థానిక శ్రీ వై ఎన్ కళాశాల సామాజిక సేవా విభాగం, ఐ. క్యూ. ఎ.సి. మరియు నెహ్రూ యువ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో అవినీతి నిరోధక మరియు ఇతర విజిలెన్స్ అంశాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరసాపురం అదనపు ఎస్.పి. ఎన్.బి. ఎం.మురళీకృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేసి మట్లాడుతూ, ' విజిలెన్స్ అనగా తనిఖీ చేయడమనే అర్థం వస్తుందని, ఇవి చాలా రకాలుగా ఉన్నాయని, అందులో ముఖ్యంగా అవినీతి అనేది ఈ రోజున సమాజంలో అన్ని చోట్ల ఉందని, ఈ అవినీతి ఉద్యోగస్తులలోనే కాక అన్ని రంగాలలో ఉంటుందని, దానిని పారద్రోలే విషయంలో సామాన్య జనం మరియు యువకులైన మీరంతా ముందుండాలని, తీసుకునే వారుంటే ఇచ్చేవాడు ప్రక్కవాడిని కొట్టైన మనకు అందిస్తారని, తద్వారా సమాజం అవినీతి కూపంగా మారుతుందని, అదే విధంగా సైబర్ క్రైమ్, ర్యాగింగ్, బాల్య వివాహాలు, డ్రగ్స్, కస్టమ్స్ వంటి ఎన్నో అంశాలపై ఈ అవినీతి ఉందని, దానిపై అవగాహన కలిగి ఉండాలని, సమాజంలో మీ ఇంటి చుట్టు ప్రక్కల జరుగుతున్న విషయాలపై మీరు దృష్టి సారించి మాకు తెలియచేయాలని, దానికి మీరు ఈ టోల్ ఫ్రీ నంబర్లకు 14400 అవినీతి నిరోధక శాఖ, 112 పోలీసు శాఖ, 181 బాల్యవివాహాలు, 1930 సైబర్ క్రైమ్ గురించి తెలియచేయాలని, అదేవిధంగా విద్యార్థులంతా లైసెన్స్ కలిగి ఉండాలని, సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోశాధికారి పోలిశెట్టి శ్రీ రఘు రామారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కనకా రావు, పి.జి.అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఆర్. పార్థ సారథి, డీన్ డాక్టర్ గంధం శ్రీ రామకృష్ణ, సామాజిక సేవా విభాగం సమన్వయ కర్త భీమడోలు ప్రసాద్, హెచ్. ఆర్. డి. డైరెక్టర్ డాక్టర్ చినమిల్లి శ్రీనివాస్ నెహ్రూ యువ కేంద్రం వాలంటీర్ కోసూరి రాజేష్, ఎన్.ఎస్.ఎస్. సోమేశ్వరి, యాకోబు, సారంగపాణి, రాంబాబు, ప్రభాకర్, సుబ్బారావు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ మహమ్మారితో పర్యావరణ పరిరక్షణకు దెబ్బ



భీమవరం నవంబర్ 3 ప్రభాతవార్త : ప్లాస్టిక్ మహమ్మారి పర్యావరణ కాలుష్యంతో ప్రజారోగ్యలు దెబ్బతింటాయని, ప్రతి ఒక్కరూ చేతి సంచులనే వాడాలని రైతు బజారు ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ కళ్యాణ్ కుమార్ అన్నారు. భీమవరం రైతు బజార్ లో శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ప్లాస్టిక్ సంచులు, ప్లాస్టిక్ వస్తువులను వాడ వద్దంటూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం క్యాన్సర్ లాంటి వ్యాధులు రావడానికి పలు కారణాలున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం ప్లాస్టిక్ నిషేధంపై ప్రచారాలతో పాటు జరిమానాలు కూడా విదిస్తున్నారని అన్నారు. చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ప్లాస్టిక్ ను నిషేధించాలని అన్నారు. కార్యక్రమంలో వైవిఎల్ మూర్తి, ఆర్ సత్యనారాయణ, రైతులు నాగరాజు, సత్యనారాయణ, రాముడు, ఆళ్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకోసం వితరణ



భీమవరం నవంబర్ 3 ప్రభాతవార్త : కార్తీక మాసం సందర్భంగా భీమవరం పంచారామ క్షేత్రమైన శ్రీ సోమేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు అన్నదాన నిమిత్తం 78 క్వింటాళ్ల ట్రిబుల్ సెవెన్ బస్తాలను ఆలయ ఈవో కుప్రభుత్వ మాజీ విప్, మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు అందించారు.ముందుగా స్వామివారికి, పార్వతి దేవికి, అన్నపూర్ణ అమ్మవారికి గ్రంధి సునీల్, రవితేజ లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకమాసాన్నిపురస్కరించుకొని ప్రతిరోజు కూడా భక్తులు పెద్ద ఎత్తున ఈ పంచారామానికి తరలి వస్తున్న నేపథ్యంలో వారందరికీ కూడా స్వామివారి ప్రసాదాన్ని అందించాలనే సంకల్పంతో బియ్యాన్ని అందిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రామకృష్ణంరాజు, ఆలయ ప్రధాన అర్చకులు కందుకూరి సోంబాబు, నల్లం రాంబాబు, నందమూరి ఆంజనేయులు, సమతం తాతాజీ,లీల, తానాల రామకృష్ణ, నల్లంరఘు, మద్దాల సత్యనారాయణ , సభాపతి తదితరులు పాల్గొన్నారు.

# సోమవరం అటవీ భూములు సాగు భూములుగా మారుతున్నాయా?

### - యదేచ్ఛిగా అమ్మకాలు జరుగుతున్నాయా?
### - దీనిలో పాత్రధారులు ఎవరు సూత్రధారులు ఎవరు?



ప్రభాతవార్త చాట్రాయి : ఎన్నో ఏళ్ల నుండి చాట్రాయి మండలంలోని సోమవరం గ్రామంలో ఉన్న భూములు అటవీ భూములని చెప్పుండగా నేడు పట్టా భూములుగా మారుతున్నాయనే ఆరోపణలు సర్వత్రా వినవస్తున్నాయి. సుమారు 50 సంవత్సరాల నుండి భూదందా దారులు ఈ భూములు పై కన్ను వేసి పట్టా భూములుగా మార్చేందుకు శత విధాలుగా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. కానీ రెవెన్యూ అధికారులు అటవీ శాఖ అధికారులు పలుమార్లు జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి అటవీ భూమి గానే తేల్చేశారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా రాజకీయ నాయకులు తమ పలుకుబడిని ఉపయోగించి ఎమ్మెల్యే మంత్రి స్థాయి నుండి సిఫార్సులు చేసి రికార్డులు తారుమారు చేసేందుకు ఎన్నో ప్రయత్నాలు చేశారు. అయితే ఈ గ్రామంలో సుమారు 300 ఎకరాలకు పైగా అటవీ భూమి ఉన్నట్లు రికార్డులో ఉంది. కాగా గత వైసీపీ ప్రభుత్వంలో సోమవరం గ్రామంలోని సుమారు 36 ఎకరాల భూమిని పట్టా భూమిగా మార్చినట్లు అప్పట్లో ఈ ప్రాంతంలో కోడై కూసింది. అటవీ భూములు పట్టా భూములుగా మారుతున్నాయని ఇందుకోసం మండలంలో వివిధ గ్రామాల్లో ఉన్న అటవీ భూములు సాగు చేసుకుంటున్నా రైతులు కూడా పట్టా భూములుగా మార్చుకునేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు.కానీ ఆనాడు ఎవరు సిఫార్సు చేశారో తెలియదు కానీ 36 ఎకరాల భూమి పట్టా భూమిగా మార్గంతో పాటు పట్టాదారు పాస్ పుస్తకాలు కూడా భూస్వామి చేతికి వచ్చాయి. అయితే దీనిపై అప్పట్లో ఫిర్యాదులు రావడంతో పట్టాదారు పాసుపుస్తకాలు ఉన్నప్పటికీ ఆన్లైన్లో 1బి,అడంగల్ రాకుండా చేశారు. కానీ నేడు అదే భూమి ఆన్లైన్లో పట్టా భూమిగా చూపించడంతోపాటు మరొకరి పేరు నా రిజిస్ట్రేషన్ కూడా చేయించినట్లు తెలుస్తోంది. ఇందుకోసం కొంత సొమ్ము చేతులు మారాయిని ఈ వ్యవహారంలో ఎవరెవరు పాత్ర ఉన్నదా అనేది చర్చనీయాంశంగా మారింది. దీనిలో పట్టదారులు సూత్రధారులు ఎవరనేది అంతుపట్టకుండా ఉంది.భూస్వామి సదరు భూమికి లింకులు తీసుకురావాలని ఉద్దేశంతో వేరొకరి పేరున రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలుస్తోంది. తిరిగి వారి పేరున కూడా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందేందుకు దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. ఈ వ్యవహారంలో పెద్దల పాత్ర ఉందని లక్షలు చేతులు మారటం వల్లే అటవీ భూమి పట్టా భూమిగా మారిందని ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. దీనిపై ఉన్నతాధికారులు దిష్టిసారించి విచారణ చేపడితే అసలు వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని పలువురు అంటున్నారు.

# మార్టేరులో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించండి



పెనుమంట్ర, నవంబర్–03, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు సెంటర్లో పాలకొల్లు రోడ్డు కనకదుర్గమ్మ గుడి వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణం వల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడడంతో అధికారులు దానిని మరలించారు. అయిన ప్రతి రోజు సాయంత్రం అయ్యేసరికి ట్రాఫిక్ నియంత్రణ లేకపోవడం వల్లన లారీలు వ్యాన్లు కూడా ఇరుకు రోడ్డులో వెళ్ళడం వల్లన విపరీతమైన ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికార యంత్రాంగం వెంటనే స్పందించి శివరావుపేట రోడ్ లో మోటార్ సైకిల్ కి మాత్రమే అనుమతి ఇవ్వాలని, పెద్ద వాహనాలు వెళ్ళకుండా చేయాలని పోలీసులను కోరుతున్నారు. ఈ పని జరుగుతున్న పది రోజులు, గూడెం రోడ్ లో బస్టాండ్ దగ్గర ఉన్న చిన్న వ్యాపారస్తులను వేరే చోటకి తరలించాలని వాహనదారులు కోరుతున్నారు.

# ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు సద్వినియోగం చేసుకోవాలి -ఎమ్మెల్యే చిర్రి



జీలుగుమిల్లి, నవంబర్–03, ప్రభాతవార్త: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అందించే సూపర్ సిక్స్ పథకంలో భాగంగా సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు అన్నారు. దీపం – 02 పథకంలోని ఉచిత గ్యాస్ సిలిండర్లు ను శనివారం స్థానిక శ్రీ చిన్నయ్య సూరి హెచ్ పి గ్యాస్ కార్యాలయం వద్ద మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తే కూటమి ప్రభుత్వంలో ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. పోలవరం నియోజకవర్గం అభివృద్ధి కోసం రూ. 20.00 కోట్లు మంజూరు చేశారని అన్నారు.

# 'కిల్లర్' మూవీ నుంచి హీరోయిన్ ఫస్ట్‌లుక్, మోషన్ పోస్టర్ విడుదల

పలు సూపర్ హిట్ సీరియల్స్, సినిమాల్లో నటించి పాన్ ఇండియా వీక్షకుల ఆదరణ పొందడంతో పాటు సోషల్ మీడియా ఎంతో క్రేజ్ తెచ్చుకున్న హీరోయిన్ జ్యోతి పూర్వజ్. ఆమె ప్రధానపాత్రలో 'శుక్ర', 'మాటలురాని మౌనమిది', 'ఏ మాస్టర్ పీస్' వంటి డిఫరెంట్ సినిమాలతో మూవీ లవర్స్ దృష్టిని ఆకట్టుకుంటున్న దర్శకుడు పూర్వాజ్ 'కిల్లర్' అనే సైన్స్ ఫిక్షనల్ యాక్షన్ థ్రిల్లర్ మూవీని రూపొందిస్తున్నారు. ఏ యూ అండ్ మెర్జ్ ఎక్స్ ఆర్ సంస్థతో కలిసి థింక్ సినిమా బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పూర్వాజ్ ప్రజయ్ కామత్, ఎ. పద్మనాభ రెడ్డి ఈ కొలాబరేషన్‌లో నిర్మాణమవుతున్న



రెండవ చిత్రమిది పూర్వాజ్ 'కిల్లర్' చిత్రంలో ఒక కీలకపాత్రలో. ఈ రోజు 'కిల్లర్ పార్ట్ 1 డ్రీమ్ గర్ల్' మూవీ నుంచి జ్యోతి పూర్వజ్ క్యారెక్టర్ ఫస్ట్‌లుక్‌తో పాటు మోషన్ పోస్టర్ రిలీజ్ చేశారు. 'కిల్లర్' మూవీ మోషన్ పోస్టర్ ఎలా ఉందో చూస్తే - చేతిలో గొడ్డలి పట్టుకున్న పవర్‌ఫుల్ వుమెన్ రోబోను పరిచయం చేశారు. ఆ రోబో జ్యోతి పూర్వజ్ క్యారెక్టర్‌గా మారడం ఆసక్తికరంగా వుంది. జ్యోతి పూర్వజ్ క్యారెక్టర్ లుక్‌లో ఆమె ఒక భుజానికి వెజిటేబుల్స్ బ్యాగ్, మరో చేతిలో గొడ్డలి పట్టుకుని ఉంది. అద్దంలో ఆమె రిఫ్లెక్షన్ పవర్‌ఫుల్ వుమెన్ రోబోను చూపిస్తోంది. మోషన్ పోస్టర్‌లో చూపించిన ఎలిమెంట్స్ అన్నీ 'కిల్లర్' మూవీపై క్యూరియాసిటీ క్రియేట్ చేస్తున్నాయి.

# 'మట్కా' ట్రైలర్ లాంచ్



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ఎవైటెడ్ మూవీ 'మట్కా' నవంబర్ 14న థియేటర్లలో రానుంది. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్‌ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీకి టీజర్, ఫస్ట్, సెకండ్ సింగిల్స్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. మెగాస్టార్ చిరంజీవి 'మట్కా' ట్రైలర్‌ని లాంచ్ చేశారు. 'సర్కస్‌లో బఫ్ఫూన్స్‌ని చూసి జనం అంతా నవ్వుతారు. చప్పట్లు కొడతారు, కానీ ఒక చిన్న కర్ర పట్టుకుని పులుల్ని సింహాల్ని ఆడించేవాడు ఒకడు ఉంటాడు. అలాంటి వాడే వీడు. రింగ్ మాస్టర్ అనే డైలాగ్‌తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం గ్రిప్పింగ్‌గా సాగింది. 1950-80 బ్యాక్ డ్రాప్‌లో సాగే ఈ కథలో వరుణ్ డిఫరెంట్ క్యారెక్టరైజేషన్, గెటప్ ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేశాయి. వాసు క్యారెక్టర్‌లో వరుణ్ తేజ్ పలికిన డైలాగులు డైనమెట్స్‌లా పేలాయి. 'వేలు తీసుకుని వదిలేయాడానికి నేను ద్రోణాచార్యుడ్ని కాదు మట్కా కింగుని. నీలాంటి మంచోళ్ల వల్లే టైమ్‌కు పంటలు పండుతున్నాయి. కానీ నా లాంటి చెడ్డోళ్ల వల్ల ఓ పదిమంది కడుపులు నిండుతున్నాయి. నేచర్ బ్యాలెన్స్ అనే డైలాగ్స్ అదిరిపోయాయి. డైరెక్టర్ కరుణకుమార్ గ్రిప్పింగ్ నెరేషన్‌తో మట్కాని యూనివర్సల్ అప్పీ ఉండే సినిమాగా ప్రజెంట్ చేశారని అర్ధమవుతుంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో వరుణ్ తేజ్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం ట్రైలర్ మీ అందరికీ నచ్చిందని భావిస్తున్నాను. ఆడియన్స్‌కి ఒక కొత్త ఎక్స్‌పీరియన్స్ ఇవ్వడానికి మా టీమ్ అంతా చాలా ప్యాషన్‌తో సినిమాని చేయడం జరిగింది. నవంబర్ 14న ఈ సినిమా మీ ముందుకు వస్తోంది. ప్రతి ఒక్కరికి ఈ సినిమా నచ్చుతుందనే నమ్మకం ఉంది. ఫ్యాన్స్ అందర్నీ హ్యాపీ చేసే సినిమా అవుతుంది.ఆల్ ఆడియన్స్‌కి నచ్చే సినిమాఇది. నవంబర్ 14న థియేటర్స్‌లో కలుద్దాం మని అన్నారు.మీనాక్షిచౌదరి మాట్లాడుతూమట్కా ఒక స్పెషల్ ప్రాజెక్ట్. ఒక కొత్త వరల్డ్‌ని క్రియేట్ చేశాం. ఈ ప్రాజెక్ట్‌లో పార్ట్ చేసిన దర్శక నిర్మాతలకు థాంక్యూ. వరుణ్ పెంటాస్టిక్ కో స్టార్. చాలా అద్భుతంగా పెర్ఫామ్ చేశారు. టీం అందరికీ థాంక్యూ అన్నారు. డైరెక్టర్ కరుణకుమార్ మాట్లాడుతూ. వరుణ్ బాబుని మీరు ఎలా చూద్దామనుకుంటున్నారో. ఇలాంటి సినిమాలో చూద్దాం అనుకుంటున్నారో. ఆ ఎలిమెంట్స్ పుష్కలంగా ఉన్న సినిమా ఇది. 40ఏళ్ల క్రితం జరిగిన ట్రూ ఇన్సి డెంట్‌ని బేస్‌చేసుకుని తీసిన సినిమా ఇది.అంతా ఈ సినిమాలో చూపించడానికి 100 పర్సెంట్ నా ప్రయత్నం చేశాను. హీరో, టెక్నీషియన్స్, నిర్మాతలు అందరూ సహకరించారు.అన్నారు.


# 'అమరన్' టీంని ప్రశంసించిన రజనీకాంత్



ప్రిన్స్ శివకార్తికేయన్, సాయిపల్లవి నేషన్ ప్రైడ్ బ్లాక్ బస్టర్ 'అమరన్'. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహించిన ఈచిత్రాన్ని ఉలగనాయగన్ కమల్‌హాసన్. ఆర్. మహేంద్రన్ సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి నిర్మించారు. నితిన్ ఫాదర్ సుధాకర్ రెడ్డి, సిస్టర్ నిఖిత రెడ్డి ఈ చిత్రాన్ని తెలుగులో శ్రేష్ట్ మూవీస్‌బ్యానర్ ద్వారా గ్రాండ్‌గా విడుదల చేశారు. దీపావళి కానుకగా అక్టోబర్ 31న విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి ఘన విజయాన్ని సాధించి సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. తాజాగా సూపర్‌స్టార్ రజనీకాంత్'అమరన్' చిత్రంపై ప్రశంసల జల్లు కురిపించారు.

ఈ చిత్రాన్ని ప్రత్యేకంగా వీక్షించిన రజనీకాంత్.. సినిమాని నిర్మించిన తన మిత్రుడు కమల్‌హాసన్ ఫోన్ చేసిన అభినందించారు. అద్భుతమైన చిత్రాన్ని నిర్మించారని మెచ్చుకున్నారు. అలాగే, హీరో శివకార్తికేయన్, దర్శకుడు రాజ్‌కుమార్, నిర్మాత ఆర్. మహేంద్రన్, సినిమాటోగ్రాఫర్ సాయిలని ప్రత్యేకంగా కలిశారు. సినిమా కథ, కథనం, యాక్టర్స్ పెర్ఫార్మెన్స్ అద్భుతంగా వున్నాయని టీమ్ అందరినీ ప్రశంసించారు.

# 9న 'గేమ్ ఛేంజర్' టీజర్ విడుదల



గ్లోబల్‌స్టార్ చరణ్, సెన్సే షనల్ డైరెక్టర్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్' మీదున్న అంచనాలు రోజురోజుకీ పెరుగుతునా న్నయి. అనిత సమర్పణలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్ బ్యానర్స్‌పై దిల్‌రాజు, శిరీష్, నిర్మిస్తోన్న ఈ సినిమాలో కియారా ఆద్వాని హీరోయిన్‌గా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతి సందర్భంగా జనవరి 10న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో విడుదల చేస్తున్నారు.

డిఫరెంట్ ప్రమోషనల్ ప్లానింగ్‌తో మూవీపై అంచనాలు పెరుగుతున్నాయి. తాజాగా ఈ మూవీ టీజర్‌డేట్‌ను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. నవంబర్ 9న 'గేమ్ ఛేంజర్' టీజర్‌ను విడుదల చేస్తున్నారు. దీంతో మెగాభిమానులు, సినీ ప్రేక్షకుల్లో ఎగ్జయిట్‌మెంట్ మరింత పెరిగింది. టీజర్ రిలీజ్ అనౌన్స్‌మెంట్ పోస్టర్ గమనిస్తే రైల్వే ట్రాక్‌పై రామ్‌చరణ్ కూలింగ్ గ్లాస్ పెట్టుకుని లుంగీ, బనియన్‌తో పక్కామాస్‌లుక్‌లో కూర్చున్న రామ్‌చరణ్‌ను చూడొచ్చు.

మ్యాజిక్ డైరెక్టర్ తమన్ లుక్‌ఉన్న పోస్టర్‌ను పోస్ట్ చేసి గేమ్ ఛేంజర్‌లో ట్రైన్ ఫైట్ ఉండబోతుందని, ఆ ఫైట్ అందరి అంచనాలను మించేలా ఉంటుందని చెప్పటంతో అంచనాలు నెక్ట్స్ లెవల్‌కు చేరుకున్నాయి.మూవీ నుంచి ఇప్పటికే వదిలిన పోస్టర్స్, 'జరగండి జరగండి..' 'రా మచ్చా మచ్చా' సాంగ్స్‌కు ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ వచ్చాయి. డైరెక్టర్ శంకర్ లార్జర్ దాన్ లైఫ్ సినిమాలను తెరకెక్కించటమే కాకుండా, ఆ సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ ఎలా ఉంటుందో చూడాలని మెగాభిమానులు, మూవీ లవర్స్ 'గేమ్ ఛేంజర్' కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటి వరకు ఆయన తెరకెక్కించిన సినిమాలను మించేలా 'గేమ్ ఛేంజర్'ను ఆయన రూపొందిస్తున్నారు. పవర్‌ఫుల్ రోల్‌లో చరణ్‌ను ప్రెజెంట్ చేస్తున్నారు శంకర్. రామ్‌చరణ్ కెరీర్‌లో హయ్యెస్ట్‌గా గేమ్ చేంజర్ సినిమా నార్త్ ఇండియా డిస్ట్రిబ్యూషన్ రైట్స్‌ను ఎఎ ఫిల్మ్ ఫ్యాన్సీ రేటుకిసొంతం చేసుకుంది. ఈ భారీ చిత్రానికి తమన్ సంగీత సారథ్యం వహిస్తున్నారు. ప్రముఖ ఆడియో కంపెనీ సారేగమ ఈ సినిమా ఆడియో రైట్స్‌ను ఫ్యాన్సన ప్రైజ్‌కి దక్కించుకుంది.



న్యూ లుక్
అవనీత్ కౌర్

# 8న రానున్న 'రహస్యం ఇదం జగత్'



ఇటీవల తమ ప్రమోషన్ కంటెంట్‌తో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న చిత్రం రహస్యం ఇదం జగత్, సైన్స్‌ఫిక్షన్ అండ్ మైథాలాజికల్ థ్రిల్లర్ రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో నేటి తరం ప్రేక్షకలను అలరించే ఎన్నో ఆసక్తికరమైన విషయాలు వున్నాయి. ఈ చిత్ర ప్రమోషన్ కంటెంట్ చూస్తే అర్థమవు తోంది. మన పురాణాలు, ఇతిహాసాల గురించి శ్రీచక్రం గురించి చర్చిస్తూ ఒక కొత్త అనుభూతిని కలిగించడానికి రాబోతోన్న చిత్రం రహస్య ఇదం జగత్. నవంబర్ 8న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. రాకేష్ గలేబి, స్రవింతి పత్తిపాటి, మానసవీణ,భార్గవ్ గోపీపాథం ముఖ్య తారలుగా రూపొందుతున్న ఈ చిత్రాన్ని సింగిల్ సెల్ యూనివర్స్ ప్రొడక్షన్ పతాకంపై కోమల్ ఆర్ భరద్వాజ్ దర్శకత్వంలో పద్మ రావినూతుల, హిరణ్య రావినూతలు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవల విడులైన ఈ చిత్రం టీజర్‌కు, ట్రైలర్‌కు, అనూహ్యమైన స్పందన వస్తోంది. కాగా ఈ చిత్రం కథానాయికలు స్రవంతి పత్తిపాటి, మానస వీణలు పాత్రికేయులు ముచ్చటించారు. మానస వీణ మాట్లాడుతూ ఇది నా తొలి ఫీచర్ పిలిం. అడిషన్‌లో అరుణి అనే ఆచార్యపాత్రకు సెలక్ట్ చేశారు. ఈ పాత్ర పర్సనల్‌గాకూడా ఎంతో నచ్చింది.ఇంత మంచి అవకాశం ఇచ్చిన దర్శకుడికి కృతజ్ఞతలు, అన్నారు. స్రవంతి పత్తిపాటి మాట్లాడుతూ, నేను ప్రస్తుతం అమెరికాలో జాబ్‌చేస్తున్నాను. ఈ చిత్రం కోసం చాలా ఛాలెంజ్‌లు ఫేస్ చేశాంఈ చిత్రం నటిగా నాతోపాటు అందరికీ మంచి పేరు తీసుకొస్తుంది అన్నారు.

# 'ధూం ధాం' ట్రైలర్ లాంచ్



చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'ధూం ధాం'. సాయికుమార్, వెన్నెల కిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్‌పై ఎంఎస్‌రామ్‌కుమార్ నిర్మిస్తున్నారు. 'ధూం ధాం' సినిమాను లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా దర్శకుడు సాయికిషోర్ మచ్చా రూపొందిస్తున్నారు. గోపీ మోహన్ స్టోరీ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. ఈ నెల 8వ తేదీన ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఈ రోజు స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడి చేతుల మీదుగా 'ధూం ధాం' సినిమా ట్రైలర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ, 'ధూం ధాం' సినిమా ట్రైలర్ తన చేతుల మీదుగా రిలీజ్ చేయడం సంతోషంగా వుంది. ఫుల్ ఔట్ అండ్ ఎంటర్ ట్రైనర్ ట్రైలర్ ఆకట్టుకుంది. ఇండస్ట్రీలోని 80 పర్సెంట్ ఆర్టిస్టులు ఈ సినిమాలో నటించారు. ట్రైలర్ ఆద్యంతం ఫన్ అందించింది. టీమ్ అందరికీ ఆల్‌ది బెస్ట్ చెబుతున్నారు. ఈ నెల 8న సినిమా రిలీజ్ అవుతోంది. మీ అందరి సపోర్ట్ దక్కుతుందని కోరుకుంటున్నా. ధూం ధాం సినిమాకు మంచి రెవెన్యూ రావాలి. చేతన్‌కు నా బెస్ట్ విశేస్ అందిస్తున్నా అన్నారు.

'ధూం ధాం' సినిమా ట్రైలర్ ఎలా ఉందో చూస్తే-భూపతి ఫ్యామిలీ కాబోయే అల్లుడిగా ఎన్ఆర్ఐ వెన్నెల కిషోర్ అడుగు పెట్టడంతో ట్రైలర్ ఆయన కజిన్‌గా హీరో చేతన్ ఆరంగేట్రం చేస్తాడు. పెళ్లి ఇంట హీరోతోపాటు వెన్నెల కిషోర్ చేసిన హంగామా కావాల్సినంత ఫన్ క్రియేట్ చేసింది. హీరో ప్రేమకథకు అతను ఈ ఊరికి రావడానికి సంబంధం ఏంటి? తండ్రిని ప్రాణంగా ప్రేమించే కొడుకు ఆయనకోసం ఏం చేశాడు. అనేది ట్రైలర్‌లో ఆసక్తికరంగా చూపించారు. గోపీసుందర్ కంపోజ్ చేసిన చాట్‌బస్టర్ సాంగ్స్ ట్రైలర్‌కు ఆకర్షణగా నిలిచాయి. ఇలా ఎంటర్‌టైన్, లవ్, ఎమోషన్స్, సూపర్ హిట్ మ్యూజిక్‌తో సాగిన 'ధూం ధాం' ట్రైర్ థియేటర్‌లో చూసేందుకు కావాల్సింత ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తోంది.

# 'క' సక్సెస్ మీట్



యంగ్ టాలెంటెడ్ కిరణ్ అబ్బవరం లెటెస్ట్ మూవీ 'క' బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేస్తుంది. దీపావళి విన్నర్‌గా ఈ సినిమాను ట్రేడ్ వర్గాలు డిక్లేర్ చేస్తున్నాయి. 'క' సినిమాలో నయన్‌సారిక, తన్వీరామ్ హీరోయిన్స్‌గా నటించారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ విలేజ్ బ్యాక్ డ్రాప్ యాక్షన్ థ్రిల్లర్ కథతో 'క' సినిమాను రూపొందించారు. చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో బ్యానర్‌పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో నిర్మించారు. 'క' సినిమాను తెలుగులో ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి రిలీజ్ చేశారు. ఆడియెన్స్ నుంచి 'క సినిమా సూపర్బ్ రెస్పాన్స్ తెచ్చుకుం టోంది. ఈ సినిమా రెండు రోజుల్లో 13.11 కోట్ల రూపాయల గ్రాస్ కలెక్షన్స్ సాధించింది. ఈ నేపథ్యంలో చిత్ర సక్సెస్ మీట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీవోపీ విశ్వాస్ డేనియల్ మాట్లాడుతూ, క సినిమాకు వస్తున్న రెస్పాన్స్ చాలా సంతోషాన్నిస్తోంది. హీరో కిరణకు నేను ఎంతో కృతజ్ఞతలు చెబుతున్నా. మరో డీవోపీ సతీస్‌రెడ్డిని నా ఆత్మలా భావిస్తాను. డైరెక్టర్స్ సుజీత్, సందీప్, సుజీత, నేను క్లోజ్ ఫ్రెండ్స్. ఈ సినిమాకు ఎంతో కష్టపడి వర్క్ చేశామన్నారు.సతీష్ మాట్లాడుతూ, మామూవీని ఇంత పెద్ద హిట్ చేసిన ఆడియెన్స్‌కు థాంక్స్. ప్రొడ్యూసర్ గోపివల్లే మేమంతా ఇంత బాగా వర్క్‌చేయగలిగామన్నారు. నిర్మాత చింతాగోపాల కృష్ణ రెడ్డి మాట్లాడుతూ, 'క' సినిమా టీమ్ అంతా ప్రాణం పెట్టి పనిచేశారు. నేనేనా ఇంత పెద్ద సూపర్‌హిట్ చేశానినపిస్తోంది అన్నారు. డైరెక్టర్ సందీప్ మాట్లాడుతూ,క సినిమాకు ఘన విజయాన్ని ఇచ్చిన ఆడియెన్స్‌కు థాంక్స్ అన్నారు. డైరెక్టర్ సుజిత్.. ఫస్ట్‌టైమ్ డైరెక్టర్స్ అయిన మాకు బ్లాక్ బస్టర్ దక్కడం ఆనందంగా వుంది. అన్నారు. హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ, 'క' సినిమా మాకు ఘన విజయాన్ని అందించి ఈ దీపావళి పెద్ద పండగ ఇచ్చారు. తెలుగు ఆడియెన్స్ అందరికీ థాంక్స్. 'క' సినిమా విజయం నాకుగౌరవాన్ని తీసుకొచ్చింది. 'క' సినిమాకు తప్పకుండా సీక్వెల్‌చేస్తారుఅన్నారు.

# ఘనంగా 'లక్కీభాస్కర్' చిత్ర విజయోత్సవ సభ

వైవిధ్యభరితమైన సినిమాలు, పాత్రలతో దేశవ్యాప్తంగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్. తెలుగులో హ్యాట్రిక్ విజయాన్ని సాధించారు. మహానటి, సీతారామం, వంటి విజయవంతమైనచిత్రాల తర్వాత దుల్కర్ సల్మాన్ నటించిన చిత్రం 'లక్కీ భాస్కర్' . ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మించారు. ఈ చిత్రానికి వెంకీ అట్లూరి దర్శకత్వం వహించారు. మీనాక్షి చౌదరి కథానాయిక, జివి ప్రకాష్‌కుమార్ సంగీత దర్శకుడు. దీపావళి కానుకగా అక్టోబర్ 31వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదలైంది. ఈ సినిమా పట్ల ఎంతో నమ్మకంగా ఉన్న నిర్మాతలు, అక్టోబర్ 30వ తేదీ సాయంత్రం నుంచే ప్రీమియర్ షోలు ప్రదర్శించారు. నిర్మాతల నమ్మకం నిజమై మొదటి షో నంచే ఈ సినిమాకి పాజిటివ్ టాక్ లభించింది. రోజురోజుకి వసూళ్లను పెంచుకుంటూ సంచనల విజయం దిశగా దూసుకుపోతోంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం విజయోత్సవ సభను ఘనంగా నిర్వహించింది.

చిత్ర బృందంతో పాటు ప్రముఖ నిర్మాత దిల్‌రాజు, ప్రముఖ దర్శకులు నాగ్ అశ్విన్, హను రాఘవపూడి తదితరులు ఈ వేడుకలో పాల్గొన్నారు.

ఈ వేడుకలో నిర్మాత దిల్‌రాజు మాట్లాడుతూ, ముందుగా నాగవంశీకి శుభాకాంక్షలు. లక్కీభాస్కర్ చూసిన తర్వా వెంకీ అట్లూరిపై గౌరవం పెరిగింది. ప్రేమకథలతో దర్శకుడిగా తన ప్రయాణాన్ని మొదలు పెట్టిన వెంకీ, సార్ సినిమా నుంచి రూట్ మార్చారు. తను రాసిన డైలాగ్స్‌కు, క్యారెక్టర్ హ్యాండిల్ చేసిన విధానానికి హ్యాట్సాఫ్. హీరోయిన్ మీనాక్షి చక్కగానటించింది. టీం అంతా కష్టపడి ఒక క్లాసిక్ సినిమా ఇచ్చారు అన్నారు.

దర్శకుడు నాగ్ అశ్విన్ మాట్లాడుతూ, వెంకీ దుల్కర్ కలిసి లక్కీభాస్కర్ చేయడం అది ఇంతటి ఘనవిజయం సాధించడం సంతోషంగా ఉంది. మీనాక్షికి మంచి పాత్ర లభించింది. జివి ప్రకాష్ అద్భుతమైన సంగీతం అందించారు. లక్కీభాస్కర్ టీం అందిరికీ కంగ్రాట్స్ అన్నారు.



దర్శకుడు హను రాఘవపూడి మాట్లాడుతూ, తెలుగులో దుల్కర్ ఫస్ట్ హ్యాట్రిక్ కొట్టారు. తొందరగా సెకండ్ హ్యాట్రిక్ స్టార్ట్ చేయానికోరుకంటున్నాను. మా అమ్మగారు లక్కీభాస్కర్ సినిమా చూసి నువ్వెప్పుడు ఇలాంటి సినిమా తీస్తావురా అని అడిగారు. ప్రేమకథలు కాదు, ఇలాంటి పనికొచ్చే సినిమాలు తీయాలని చెప్పారు. 70-80 వయసున్న వారు ఇలామాట్లాడం చాలా గొప్పవిషయమన్నారు. కథానాయకుడు దుల్కర్ సల్మాన్ మాట్లాడుతూ, శ్రీనాథ్ మాగంటి, శశిధర్, రాజ్‌కుమార్ కసిరెడ్డి, మహేష్ , రిత్విక్, బెనర్జి, సాయికుమార్‌తో కలిసి నటించడం సంతోషంగా ఉంది. తెలుగు ప్రేక్షకులనన్ను ఎంతో ఆదరిస్తున్నారు. వెంకీ చూడడానికి కుర్రాడిలా ఉన్న ఎంతో ప్రతిభ వుంది. అందుకే ఇలాంటి గొప్ప సినిమాలు చేస్తున్నాడు.లక్కీభాస్కర్ సినిమాకు , ఇందులోని పాత్రలకు ప్రాణం పోసిన వెంకీకి థాంక్స్ అలాగే ఈ సినిమాలో భాగమైనన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలని అన్నారు.

కథానాయకి మీనాక్షిచౌదరి మాట్లాడుతూ, ఈ సినిమాలో భాగం కావడం గౌరవంగా భావిస్తున్నాను. టీం అందరం ఎంతో కష్టపడి పనిచేశాము. ఆకష్టానికి తగ్గ ఫలింగా ప్రేక్షకుల నుంచి స్పందన చూసి సంతోషంగా వుంది.నాకు ఈ అవకాశం ఇచ్చిన వంశీకి, సితార ఎంటర్టైన్మెంట్స్‌కి కృతజ్ఞతలు, దుల్కర్‌తో నటించడం ఆనందంగా వుంది. చిత్ర బృందానికి, మీడియాకి ప్రేక్షకులకు థాంక్స్ అన్నారు.

సాయికుమార్ మాట్లాడుతూ, లక్కీభాస్కర్ ఇంతటి విజయం సాధించడం చాలా ఆనందంగా ఉంది. సినిమా బాగుందని ఎన్నో ఫోన్లు మెసెజులు వస్తున్నాయి. మమ్ముట్టితో నటించలేకపోయాను. కానీ దుల్కర్‌తో నటించడం చాలా సంతోషంగా వుంది.లక్కీభాస్కర్ విజయం సాధించింది. తదుపరి సినిమా హ్యాట్రిక్ విజయం సాధించాలని కోరుకుంటున్నాను. జివి. ప్రకాష్ అద్భుతమైన సంగీతం అందించారు అన్నారు.

# మాటలు, ఫైట్లు, చప్పట్లు !



ఏడు పదుల వయసులో నడవడానికీ ఇబ్బంది పడుతుంటారు. అప్పలమ్మ మాత్రం చిరంజీవి, మహేష్‌బాబు, ప్రభాస్.. ఇలా తెలుగు సినిమా హీరోలందరి డైలాగులు చెప్పేస్తుంది. వారిలానే ఫైటింగ్ చేసి విలన్లను చితక్కొట్టేస్తూ.. యూట్యూబ్ స్టార్‌గా గుర్తింపు తెచ్చుకుంది.


శ్రీకాకుళం జిల్లా, కవిటి మండలం పెద్ద కర్రివానిపాలెం.. అప్పలమ్మ సొంతూరు. వీరిది మత్స్యకార కుటుంబం. కూలి పనులు చేస్తూ, భర్త తెచ్చే చేపలను ఊరూరా తిరిగి అమ్ముకుని జీవనం సాగించేది. వీరికి ఇద్దరు కొడుకులు, ఒక కూతురు. అందరికీ పెళ్లిళ్లు చేసేసి, బాధ్యతలు పూర్తయ్యాక. కొన్నేళ్లుగా వయోభారంతో ఇంటికి పరిమితమయ్యింది. అసలు కథ ఆ తర్వాతే మొదలైంది. మూడేళ్ల క్రితం ఆమె మనవడు శివ. అప్పలమ్మతో సరదాగా వీడియోలు తీసి సోషల్ మీడియాలో షేర్ చేయగా వాటికి మంచి ఆదరణ వచ్చింది. తర్వాత నుంచి కాస్త పెద్ద వీడియోలు, సినిమా ఫైట్ల అనుకరణ సీన్లు తీయడం మొదలెట్టారు. అప్పుబాబు అఫీషియల్ యూట్యూట్ ఛానల్ ప్రారంభించి అందులో వీటిని పెడుతున్నారు. శివ దర్శకత్వంలో అప్పలమ్మ. వీరి పక్కింటబ్బాయి బాలు, అవసరం మేరకు ఊళ్లో పిల్లలు, యువకులు నటిస్తారు. అప్పలమ్మ వీడియోలు చూసి.. ఇలాగే నటించు ఈ రంగంలో ఎదుగుతావంటూ ఫోన్లు చేసి చెబుతుంటారు కొందరు. అవకాశాలు వస్తే సినిమాల్లో నటిస్తా. కానీ నాకంటే నా మనవడికి మంచి అవకాశాలు రావాలని కోరుకుంటున్నా. ఈ వయసులో ఇవన్నీ అవసరమా నటిస్తుంటే సిగ్గేయదా.. అని నా తోటోళ్లు అడిగితే. సిగ్గు చిన్నప్పుడే పోయిందని సరదాగా బదులిస్తా అని చెప్పే అప్పలమ్మకు నటన హుషారు తెస్తుందట. రోజూ ముఖానికి రంగులు వేసుకోవడం, టీషర్టులూ, షర్టులూ వేసుకోవడం, ఆయుధాలు పట్టుకోవడం. ఇసుకలో, ఇతర ప్రాంతాల్లో ఎక్కువగా నడవడమూ అప్పలమ్మ కష్టమే. కొన్నిసార్లు కాళ్లు, చేతులు నొప్పి పుడతాయి. అయినా, మందులు వేసుకొనైనా నటిస్తుంటుంది. డైలాగుల్లో కొన్ని ఇంగ్లీషు పదాలు వస్తాయి. అవి చెప్పడానికీ ప్రయత్నిస్తుంది. వీరి ఛానల్ ఈమధ్యే లక్ష సబ్‌స్క్రైబర్లను దాటేసింది. పిల్లలతో సరదాగా వీడియోలు చేస్తుంటే తెలియకుండానే రోజు గడిచిపోతుంది. నీవల్లే మన ఊరి పేరు చాలా మందికి తెలిసిందని చాలామంది అంటుంటారు. అలాంటప్పుడు నా కష్టమంతా మర్చిపోతా అని సంతోషంగా చెబుతుంది అప్పలమ్మ. ఆరోగ్యం సహకరించినన్ని రోజులు నటిస్తూనే ఉంటానంటోన్న ఈ బామ్మ ప్రయాణం స్ఫూర్తిదాయకమే కదా.

# ఎనిమిది దేశాల్లో దౌత్యవేత్తగా..



**దాయాది దేశం పేరు వింటే కోపగించుకునేవారు కొందరైతే.. వణికిపోయేవారు ఇంకొందరు. అలాంటిది కొన్నేళ్లు ఆ దేశంలో జీవించాల్సి వస్తే? ప్రతి నిమిషం నిఘా నీడలో గడపాల్సి వస్తే.. ఎలా ఉంటుంది. అయిన వాళ్లకు దూరంగా.. మన అనుకునే వాళ్లు లేనిచోట ఎలా జీవించారో రుచి ఘనశ్యామ్ పంచుకున్నారు. ఇంతకీ ఎవరీమె? ఆ సంగతులేంటి అంటే..**

సైకాలజీలో ఎంఎ చేశాక సివిల్స్‌పై దృష్టిపెట్టారు రుచి. ఈమెది భోపాల్ 22 ఏళ్ల వయసులో ఐఎఫ్ఎస్ (ఇండియన్ ఫారెన్ సర్వీసెసస్) సాధించారు. నలభై ఏళ్ల కెరియర్‌లో దౌత్యవేత్తగా ఎనిమిది దేశాల్లో పనిచేశారీమె. అయితే 1997-2000 మధ్య పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌లో పనిచేయడం మాత్రం సవాలే! అక్కడ పనిచేసిన తొలి భారత మహిళ కూడా రుచినే. ఆ అనుభవాలను యాన్ ఇండియన్ ఉమన్ ఇన్ ఇస్లామాబాద్ అనే పుస్తక రూపంలో తీసుకొచ్చారు. ఇస్లామాబాద్ హైకమిషన్‌లో ఇలా చేరానంతే ఎక్కడికి వెళ్లినా కనీసం ఇద్దరు ఐఎస్ఐ ఏజెంట్లు నా కారును అనుసరించేవారు. అక్కడ మీ కదలికలు గమనిస్తున్నామనే కాదు..ఎవరినీ మాతో మాట్లాడొద్దు అన్న సంకేతమిస్తూనేట్లే అనిపించేది. స్నేహితులు, తెలిసిన వాళ్ల ఇంటికి వెళుతున్నా వాళ్ల తీరంతే మేమేం మాట్లాడుకుంటున్నామో వినేవారు. హైకమిషన్‌లో పనిచేసే బంట్రోతు, తోటమాలిని సైతం ప్రశ్నించడం పేరుతో తీసుకెళ్లేవారు. ఫోన్ ట్యాపింగ్, ఇంట్లో తెలియకుండా మైక్స్ ఉండుండొచ్చు. పనిచేసేవారికీ సీక్రెట్ మైక్‌లుండే అవకాశముంది. ఒకసారి అది బయటపడింది కూడా. వ్యక్తిగతమున్ని దానికే అవకాశమిచ్చేవారుకాదు. చాలా కోపమొచ్చేది. అయితే భయం లేదు. అప్పటికి నాకు 37 ఏళ్లే. కానీ సిరియా, నేపాల్,బెల్జియం వంటి చోట్ల 15 ఏళ్లు పనిచేసిన అనుభవం సాయపడింది.






నాతోపాటు మావారు ఏఆర్ ఘనశ్యామ్, ఇద్దరబ్బాయిలు అనికేత్, అనంత్‌లూ వచ్చారు. పిల్లలకు 11, 8 ఏళ్లే! వాళ్లని అక్కడ కుదురుకునేలా చేయడం పెద్ద సవాలుగానే తోచింది. టీచర్ భారత్‌కి వ్యతిరేకంగా ఏదైనా చెప్పడం ఆలస్యం.. తరగతిలో లేచి నిలొచ్చని వాదనకు దిగేవారు. పాకిస్థాన్‌పై భారత్ ఓడిపోలేదని చెప్పాన్నేను. కానీ అక్కడ 1965 యుద్ధంలో భారత్ ఓడిందని టీచర్ చెప్పారు. ఇది తప్పంటారు వాళ్లు. దీంతో టీచర్ల నుంచి ఫిర్యాదు. నిజానికి చరిత్రను మార్చి పాఠాలు చెప్పేవారక్కడ. వివాదాలకు వెళ్లకుండా ఆ విషయాన్ని పిల్లలకు అర్థమయ్యేలా చెప్పడం కష్టమనిపించేది. ఇంతా ఒకెత్తయితే మేమక్కడ ఉన్నప్పుడే కార్గిల్ యుద్ధం జరిగింది. దీనికితోడు 1998లో భారత్ ఆపరేషన్ శక్తి' పేరుతో అణుపరీక్ష నిర్వహించింది. పాకిస్థాన్ దీన్ని వ్యతిరేకించింది. పోటీగా అణుపరీక్షలూ నిర్వహించింది. అయినా కోపం చల్లారక భారత ఎంబసీలో ఉద్యోగులపై దాడికి దిగారు. ఒకతను తీవ్రగాయాల పాలయ్యారు. ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని ఉన్న సందర్భాలివి. 1999 డిసెంబరులో మన విమానాన్ని ఉగ్రవాదులు హైజాక్ చేశారు. 191 మంది ప్రయాణీకుల్ని విడిచిపెట్టాలంటే డబ్బుతోపాటు 36మంది పాకిస్థాన్ ఖైదీలను అప్పగించాలని షరతు పెట్టారు. మావారు ట్రేడ్ అండ్ ఎకానమీ విభాగంలో పనిచేస్తున్నారు. భారత్ నుంచి బృందం వచ్చేలోగా మధ్యవర్తిత్వం నిర్వహించాలని ఆయన్ని పంపారు. భయానికి గురిచేసే సంఘటనే. కానీ ఇంటెలిజెన్స్ ఆఫీసర్లు రంగంలోకి దిగాక ముగ్గురు పాకిస్థాన్ ఖైదీలను అప్పగించి మనవాళ్లందరినీ సురోఇతంగా తీసుకురాగలిగారు అని గుర్తుచేసుకుంటారు రుచి.

# బిర్యానీ ఆకులో ఎన్నో ప్రయోజనాలు



బిర్యానీ.. పేరు చెబితే చాలు మన ముఖం వెలిగిపో తుంది. నోట్లో నీళ్లూరతాయి. నవాబుల హైదరాబాదీ బిర్యానీ దగ్గర్నుంచి.. కుండ బిర్యానీ వరకూ ఏదైనా సరే.. ఎప్పుడెప్పుడు తిందామా అన్నంత ఊరిస్తుంది. ఆ ఘుమఘుమలకు అసలైన కారణం బిర్యానీ ఆకు. ఇదిపేరుకు బిర్యానీ ఆకే అయినా..కిచిడీ, ఫ్రైడ్ రైస్, మసాలా కూరల్లోనూ వేసి.. వాటి రుచి మరింత పెరిగేలా చేస్తాం. ఇది సువాసనలు గుప్పించడమే కాదండోయే ఇందులో బోలెడన్ని ఔషధ గుణాలూ ఉన్నాయి. మొట్టమొదట ఆ సువాసన.. నోట్లో ద్రవాలు ఊరించి, తినాలనిపించేలా చేస్తుంది. ఇది జీర్ణ ప్రక్రియను మెరుగుపరుస్తుంది. ఆకలిని పెంచుతుంది. మధుమేహం నుంచి ఉపశమనం కలిగిస్తుంది. శ్వాసకోశ సమస్యలను, ఫంగల్ ఇన్ఫెక్షన్లను, క్యాన్సర్లను నివారిస్తుంది. సూక్ష్మక్రిములను నశింపచేస్తుంది. జుట్టు ఎరిగేందుకు తోప్పదుతుంది. గుండె, మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. మానసిక ఒత్తిడి, ఆందోళనలను తగ్గిస్తుంది. ఇందులోని యాంటీఆక్సిడెంట్స్ రోగనిరోధక శక్తిని పెంచుతాయి. నొప్పి, వాపు, మంటలు తగ్గుతాయి. బిర్యానీ ఆకులో ఎన్ని సుగుణాలో కదూ !








# మిర్చిని ఇలా పేర్చి చూడండి !

కూర, చారు, పచ్చడి.. దేని రుచినైనా పెంచేస్తుంది మిర్చి. ఉండేది వేలెడంతే, కారంలో మట్టుకు తగ్గేదే లేదు. కొరికామంటే.. నసాళానికి అంటుతుంది. ఆ ఘాటైన మిర్చిని ఇలా అందంగా పేర్చారు. ముచ్చటేస్తోంది కదూ! నచ్చితే మీరూ ఇలా అమర్చి చూడండి!
















# జీవన సూత్రాలు పాటిస్తే..

యవ్వనం లోలా ఉండాలని ఏ మహిళకు ఉండదు చెప్పండి. కానీ కొంతమంది ఏళ్లు గడిచినా చిన్న వాళ్లలా కనిపిస్తే.. కొందరినేమో త్వరగా వృద్ధాప్యం పలకరిస్తుంది. ఇది వారి వంశ పారంపర్యమేమో అనుకుంటాం. కానీ కొన్ని జీవన సూత్రాలు పాటిస్తే ఎవరైనా వయసును తగ్గించు కోవచ్చు అంటున్నారు నిపుణులు. అవేంటంటే..

**చన్నీటి స్నానం :** సీజన్ ఏదైనా చల్లటి నీళ్లతో స్నానం చేస్తే వచ్చే లాభాలు అనేకం. ఇది మెటబాలిజాన్ని పెంచటమే కాదు. రక్త ప్రసరణనూ వృద్ధి చేస్తుంది. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచి, యవ్వనంగా కనిపించేలా చేస్తుంది.

ఉపవాసం.. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో ఉపవాసం ఉంటూనే ఉంటాం. వారంలో ఒక రోజు తప్పనిసరి చేసుకోండి. జీర్ణవ్యవస్థకు ఇలా అప్పుడప్పుడే విశ్రాంతినిస్తే.. చర్మంలో కొత్త కణాల వృద్ధి జరుగుతుంది. దీంతో వృద్ధాప్య ఛాయలూ త్వరగా ఏర్పడవు. అలానే మైండ్‌ఫుల్ **ఈటింగ్..** అంటే తినే ప్రతి ముద్దనీ ఆస్వాదిస్తూ తినాలట.ఇదీ మనల్ని నిత్య యవ్వనంగా ఉంచుతుంది.

కళలతో.. మీకు డ్యాన్స్ చేసే అలవాటు ఉందా లేదా సంగీత వాద్యాలేమైనా వాయించగలరా? లేదంటే నేర్చుకోండి. ఎందుకంటే క్రమం తప్పకుండా నాట్యం చేసేవాళ్లు శారీరకంగానే కాదు..మానసికంగానూ ఫిట్‌గా తయారవుతారు. ఇక సంగీతంలోప్రవేశం ఉంటే.. కాగ్నిటివ్ సామర్థ్యం పెరిగి, కొత్త ఆలోచనలకీ ఆస్కారం ఉంటుంది.

**కృతజ్ఞతలు చెప్పండి..** ఈ తీరు ఆశావహ దృక్పథాన్ని ఏర్పరుస్తుంది. ఉత్సాహంగా ఉరకలు వేసే మనసు యవ్వనానికి ప్రతీకే కదా! పోనీ ఒత్తిడి లేకపోయినా ఆ ప్రభావం శరీరం మీద సానుకూల ప్రభావం చూపుతుంది. ఇదీ మేలు చేసేదే! అందుకే ఎప్పుడూ నవ్వుతూ ఉండండి. కొత్త పరిచయాలు ఏర్పరచుకోండి. నలుగురితోనూ మంచి బంధాలు వారి ఆయుష్షు పెరగటమే కాదు. వృద్ధాప్యమూ త్వరగా దరిచేరదట.

# దోశ ప్రింటర్



ప్రింటర్ అవసరమైన కథనాలు కాపీలు తీస్తాం. అది మనందరికీ తెలి సిందే! దోశలు కూడా అలా తీయొచ్చు అంటే దోశ బొమ్మల ప్రింటవుట్ కాదండోయ్. అసలైన దోశలే. ఇదెక్కడి చోద్యం అనుకుంటు న్నారా? అలాంటి పరికరం నిజంగానే ఉంది మరి. ఇందులో పిండిని లోడ్ చేస్తే చాలు. 360 డిగ్రీల ఫుడ్ గ్రేడ్ కోటెడ్ రోలర్ లోంచి నిమిషంలో దోశలు డౌన్‌లోడ్ అవు తాయి. ఎంత మందం గా కావాలి. ఏ మాత్రం వేగాలి మొదలైన కంట్రోల్ బటన్‌లు కూడా ఉన్నా యి. దీన్ని కొను క్కున్నా మంటే చెమటలు కక్కుతూ దోశలు వేయాల్సి పనేలేదు. ఎంచక్కా మీట నొక్కితే చాలు. కరకరలాడే దోశలు వచ్చేస్తాయి.

# కార్తికమాసం



స్నాన, దాన జపాలు, పూజలు, ఉపవాస వ్రతాలు, దీపాలు వెలిగించడం, వనభోజనాలు వంటి వాటిని చేయడం వల్ల జన్మజన్మల పాపాలను ప్రక్షాళన చేసి అనంతమైన పుణ్యఫలాలను ప్రసాదించే మహిమాన్వితమైన మాసం 'కార్తికమాసం'. చాంద్రమానం ప్రకారం కార్తికమాసం ఎనిమిదవది. శరదృతువులో రెండవ మాసం. ఈ మాసంలోని పూర్ణిమనాడు చంద్రుడు కృత్తికా నక్షత్ర సమీపంలో సంచరిస్తూ ఉండడం వల్ల ఈ మాసానికి 'కార్తికమాసం' అని పేరు వచ్చింది. అని స్కంద పురాణంలో పేర్కొనబడింది. అంటే 'కార్తీకమాసానికి సమానమైన మాసం లేదు. శ్రీమహావిష్ణువుకు సమానమైన దేవుడు లేదు. వేదముతో సమానవమైన శాస్త్రము లేదు గంగతో సమానమైన తీర్థము లేదు అని అర్థం. శివునికి ప్రీతిపాత్రమైన మాసం కార్తీక మాసం. ప్రతి ఏటా దీపావళి వెళ్ళిన మరుసటి రోజు నుంచి అతి పవిత్రమైన కార్తిక మాసం ప్రారంభమవుతుంది. ఈ మాసంలో భక్తులంతా నిత్యం భోళాశంకరుని నామాన్ని స్మరిస్తూ ఉంటారు. పురాణ కాలంనుంచీ ఈ మాసం ఓ ప్రత్యేకతను సంతరించుకుంది. హరిహరాదులకు ప్రీతిపాత్రమైన ఈ మాసంలో భక్తకోటి యావత్తు కఠిన నిష్ఠతో చేపట్టే నోములకు ఎంతో ప్రాధాన్యం ఉంది. ఈ మాసంలో పాఢ్యమి, చవితి, పౌర్ణమి, చతుర్దశీ, ఏకాదశి, ద్వాదశి తిథుల్లో శివపార్వతుల అనుగ్రహం కోసం మహిళలు పూజలు చేస్తుంటారు. హరిహరాలకు ప్రతీకరం ఈ కార్తీక మాసం. మన భారతీయ సంస్కృతిలో కార్తీకమాసం వచ్చింది అంటే ఆ నెల రోజులు పండుగదినాలే! అందులోను కార్తీకమాసం ఈశ్వరారాధానకు చాలా ముఖ్యమైనది. దేశం నలుమూలలా ఉన్న వివిధ ఆలయాలలో రుద్రాభిషేకాలు, రుద్రపూజ, లక్ష బిల్వదళాలతో పూజలు, అమ్మవారికి లక్షకుంకుమార్చనలు, విశేషంగా జరుపుతూ ఉంటారు. అలా విశేషార్చనలు జరిపే భక్తులకు సదాశివుడు ప్రసన్నుడై కొంగుబంగారంలా సంతోషం కలిగిస్తాడు. కాబట్టి ఆ స్వామికి ఆశుతోషుడు అనే బిరుదు వచ్చింది. ప్రతి ఈశ్వరాలయంలో ఆ రుద్ర నమకం మంత్రభాగం మారుమోగిపోతూ, ప్రతిధ్వనిస్తూ ఉంటుంది. హిందువుల గృహాలలో ఆదిత్యమంబికా విష్ణుగణనాథం మహేశ్వరం అనే పంచాయతన దేవతలను విశేషంగా ఆరాధిస్తారు.

ఆధ్యాత్మికం

# ఇంట్లో చోటు వృథాకాకుండా..



**ఒకేసారి ఇంటికి కావాల్సిన వస్తువులు హోల్‌సేల్‌గా కొంటుంటాం.** దీంతో ఇల్లంతా. సామాన్లతో నిండిపోయి ఇరుకు అనిపిస్తుంది. అయినా.. ఇంటిని విశాలంగా కనిపించేలా చేయొచ్చు. ఇంట్లో ఉండే కొన్ని చోట్లను వృథా కాకుండా వినియోగిస్తే చాలు.

డూప్లెక్స్ ఇల్లల్లో పై అంతస్తుకి వెళ్ల డానికి ఉండే మెట్ల కింద స్థలాన్ని ఖాళీగా వదలకూడదు. ఆ చోటు ఎత్తుబట్టి ఆ ఖాళీలో గోడకు మూడు నాలుగు అలమరలొచ్చేలా ఏర్పాటు చేయాలి. వీటిలో పిల్లల బొమ్మలు, ఇంటికి ఉపయోగించే టూల్స్, స్టేషనరీ బాక్సులు, అత్యవసరానికి వెంటనే తీసుకోగలిగే లా సర్దాలి. వ్యర్థంగా ఉండే ఈ చోటును ఉపయోగకరంగా మార్చితే చాలు. అలాగే ఫర్నిచర్‌లోనే సామాన్లుంచేలా సౌకర్యాలున్నాయిప్పుడు. సోఫా, మంచం వంటివాటికి సొరుగులుండేలా తీసుకుంటే వాటిలో దుప్పట్లూ, పాత దుస్తులూ, అదనపు తలగడలూ, బొంతలు వంటివన్నీ పెట్టేయొచ్చు. వీటికంటూ ప్రత్యేక బీరువా అవసరం ఉండదు.

**సీలింగ్ కింద..** గతంలో సీలింగ్ కిందగా గదిలో ఓ వైపుగా వచ్చేలా అటక ఉండేది. ఫాల్స్ సీలింగ్ వచ్చాక ఆ ప్రాంతంలో సామాన్లనుంచ దానికి ఇప్పుడు వీలుండటం లేదు. వంటింటి అలమరల పై సీలింగ్‌కు కిందగా రెండు అరలొచ్చేలా పొడవైన షెల్ఫ్ ఏర్పాటు చేయాలి. ఎప్పుడోకానీ వాడని పెద్ద పాత్రలు, హోల్‌సేల్‌గా తీసుకునే వంటింటి సరకులను ఇందులో సర్దేయొచ్చు. వంటిల్లు ఇరుకుగా అనిపించదు.

కిచెన్‌లో... వంటింటి దిమ్మ గోడకు సరిపడా ప్లైవుడ్ అటాచ్‌చేసి రంధ్రాలు చేస్తే చాలు. చిన్నచిన్న స్టాండ్స్ తగిలించి గరిటెలు, ఫోర్క్స్, స్పూన్లు పెట్టుకోవచ్చు. దుంపలు, ఉల్లిపాయలు, అల్లం ఉంచిన బుట్టలను తగిలించొచ్చు. అలాగే స్నానాలగదిలో చిన్న అలమర ఉంటే టవల్స్, క్లీనింగ్ లిక్విడ్స్, షేవింగ్ సామాను, సోప్స్ ఉంచొచ్చు.

**తలుపు వెనుక ...** పడకగది తలుపు వెనుక చిన్న స్టాండు అటాచ్ చేస్తే మరుసటి రోజు ధరించాల్సిన దుస్తులను ఐరన్ చేసి తగిలించేయొచ్చు. అలాగే మ్యాచింగ్ బ్యాగ్, పాదరక్షలు వంటివి కూడా భద్రపంచొచ్చు. చిన్న అద్దం, దువ్వెన వంటివి ఉంచితే మంచిది. అలాగే ఫ్రిజ్ ఉంచిన చోట పక్కగా ఉన్న గోడను చిన్న షెల్ఫ్‌లా మార్చేస్తే లెటర్స్ దినపత్రికలు, అత్యవసర బిల్స్‌కు చోటు దొరుకుతుంది. **అడుగున ..** వంటింటి క్యాబినెట్స్ అడుగున చిన్న సొరుగుల ఏర్పాటు ఉంటే డిష్‌టవల్స్ అత్యవసరానికి కావాల్సిన కవర్లు ఉంచొచ్చు. అలాగే సింకు కిందభాగాన్ని ఖాళీగా ఉంచకుండా స్టోరేజ్‌గా మార్చొచ్చు.

# అటుకుల కేక్



కావల్సినవి :... మైదా పిండి - 3 కప్పులు, అటుకులు-ఒకటిన్నర కప్పులు (నానబెట్టి గుజ్జులా చేసుకోవాలి. అరటిపండు - 2 (ముక్కలు చేసు కోవాలి), పంచదార - 2 కప్పులు పీనట్ బటర్, బటర్ - పావు కప్పు చొప్పున, బేకింగ్ సోడా-2 టీ స్పూన్లు, పాలు- 2 కప్పులు వెనిలాఎసెన్స్ - అర టీ స్పూన్ .

తయారీ విధాన మిలా... ముందుగా మిక్సీ బౌల్లో పంచదార వేసుకుని పొడి చేసుకుని, అందులో బటర్, పీనట్,అరటిపండు ముక్కలు వేసుకుని మెత్తగా పేస్ట్‌లా చేసుకోవాలి. ఒక బౌల్లోకి ఆ మిశ్రమాన్ని తీసుకుని.. అందులో బేకింగ్ సోడా, పాలు, మైదాపిండి, అటుకుల పేస్ట్ ఒకదాని తర్వాత ఒకటి వేసుకుని బాగా కలపుకోవాలి. అనంతరం నచ్చిన షేప్‌లో కేక్ మేకర్ తీసుకుని.. అందులో ఈ మిశ్రమం వేసుకుని సుమారు 45 నిమిషాల పాటు ఓవెన్ బేక్ చేసుకోవాలి. ఆ కేక్‌ని కాస్త చల్లారనిచ్చి.. నచ్చిన విధంగా క్రీమ్, ఫ్రూట్స్‌తో డెకరేట్ చేసుకుని,కట్ చేసుకుని చేసుకుంటే సరిపోతుంది.




# సబలెంక శుభారంభం

**ఢిల్లీ:** మహిళల టెన్నిస్ సంఘం (డబ్ల్యూటీఏ) ఫైనల్స్ టోర్నమెంట్‌లో ప్రపంచ నంబర్ వన్, బెలారస్‌కు చెందిన అరైనా సబలెంక శుభారంభం చేసింది. రియాద్‌లో జరిగిన తొలి రౌండ్ పోరులో సబలెంక 6-3, 6-4తో చైనా స్టార్, ఏడో సీడ్ జెంగ్ కిన్‌వెన్‌ను వరుస సెట్లలో ఓడించింది. రెండు సెట్లలోనూ టాప్ సీడ్ జోరుకు ఎదురే లేకుండా పోయింది. చైనా ప్రత్యర్థిపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన సబలెంక 1 గంటా 24 నిముషాల్లో మ్యాచ్‌ను గెలిచింది. నంబర్ వన్ ప్లేయర్ 3 ఏస్‌లు సంధించి ఒకే ఒక్క డబుల్ ఫాల్ట్ చేయగా, జెంగ్ కిన్‌వెన్ 4 డబుల్ ఫాల్ట్‌లు చేసింది. 8 ఏస్‌లు సంధించినప్పటికీ టాప్ సీడ్ జోరుకు చతికిల పడింది. ఓవరాల్‌గా వీళ్లిద్దరూ ముఖాముఖంగా తలపడిన ఐదు సార్లు కూడా బెలారస్ స్టారే విజయం సాధించింది. ఈ ఏడాదే నాలుగు సార్లు చైనా ప్రత్యర్థిని ఓడించింది. ఈ సీజన్‌లో ఆస్ట్రేలియా ఓపెన్ ఫైనల్లో విన్‌వెన్‌ను ఓడించి గ్రాండ్ స్లామ్ గెలిచిన సబలెంక యూఎస్ ఓపెన్ క్వార్టర్ ఫైనల్లో చైనా ప్లేయర్‌కు ఇంటిదారి చూపింది. ఇటీవల సొంతగడ్డ వూహాన్‌లోనూ కిన్‌వెన్‌కు సబలెంక చేతిలో నిరాశే ఎదురైంది. ఈ గ్రూప్‌లోని తర్వాతి రెండు మ్యాచ్‌లలో జాస్మిన్ పావొలిని, ఎలెనా రైబాకీనాలపై గెలిస్తే సబలెంక వరల్డ్ నంబర్ వన్ స్థానానికి ఎలాంటి ఢోకా ఉండదు.



# తొలి టెస్టులో భారత్‌పై ఆస్ట్రేలియా విజయం

**ఢిల్లీ:** ఆస్ట్రేలియా టూర్‌ను భారత్-ఎ జట్టు ఓటమితో ఆరంభించింది. మెక్‌కే వేదికగా ఆస్ట్రేలియా-ఎ జట్టుతో జరిగిన తొలి అనధికారిక టెస్టులో 7 వికెట్ల తేడాతో టీమిండియా పరాజయం పాలైంది. 225 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా కేవలం 3 వికెట్లను మాత్రమే కోల్పోయి ఛేదించింది. ఆస్ట్రేలియా బ్యాటర్లలో కెప్టెన్ మెక్‌స్వీనీ 88 పరుగులు, బ్యూ వెబ్‌స్టర్ 61 పరుగులతో అర్థ సెంచరీ చేసి అజేయంగా నిలిచి మ్యాచ్‌ను ఫినిష్ చేశారు. భారత్ బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ, మానవ్ సుత్తార్, ముఖేష్ కుమార్ తలా వికెట్ మాత్రమే సాధించారు. ఇక సెకండ్ ఇన్నింగ్స్‌ల భారత్-ఎ జట్టు 100 ఓవర్లలో 312 పరుగులకు ఆలౌట్ అయింది. సాయి సుదర్శన్ 200 బంతుల్లో 103 పరుగులు, 9 ఫోర్లు చేసి అద్భుతమైన సెంచరీతో చెలరేగాడు. అలాగే దేవదత్ పడిక్కల్ 199 బంతుల్లో 88 పరుగులు, 6 ఫోర్లుతో రాణించాడు. వీరిద్దరూ క్రీజులో ఉన్నప్పుడు భారత్-ఎ 2 వికెట్లు నష్టానికి 226 పరుగులతో పటిష్ట స్థితిలో కనిపించింది. కానీ ఆ తర్వాత లోయార్డర్ బ్యాటర్లు చేతులెత్తేయడంతో ఆస్ట్రేలియా ముందు భారత్ భారీ స్కోర్‌ను ఉంచ లేకపోయింది. అంతకు ముందు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 107 పరుగులకు ఆలౌట్ కాగా, ఆస్ట్రేలియా జట్టు 195 పరుగులు చేసింది. ఇక ఇరు జట్ల మధ్య రెండో అనధికారిక టెస్టు ఈ నెల 7వ తేదీన మెల్‌బోర్న్ వేదికగా ప్రారంభం కానుంది.

## ఇండియన్ సూపర్ లీగ్‌లో..
# గోవా ఫుట్‌బాల్ క్లబ్ గెలుపు
### బెంగళూరు క్లబ్‌కు భంగపాటు

**ఢిల్లీ:** ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్)లో తిరుగులేని ఆధిక్యం ప్రదర్శిస్తున్న బెంగుళూరు ఫుట్‌బాల్ క్లబ్‌కు భంగపాటు ఎదురైంది. ఐఎస్ఎల్-2024 సీజనులో భాగంగా మార్గవ్‌లో జరుగుతున్న ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో ఓటమి లేకుండా సాగుతున్న బెంగుళూరు జట్టు 0-3తో గోవా ఫుట్‌బాల్ క్లబ్ చేతిలో ఘోర పరాజయం పాలైంది. సీజనులో రెండో విజయం నమోదు చేసుకున్న గోవా జట్టు తరపున అర్మాండో సాడికు 63వ నిముషంలోను, బ్రిసన్ ఫెర్నాండెస్ 72వ నిముషంలోను, డెజాన్ డ్రాజిక్ 90+3వ నిముషంలో తలా ఒక గోల్ చేశారు. భారత్ జాతీయ ఫుట్‌బాల్ జట్టు కోచ్ మనోలో మార్క్వెజ్ శిక్షణలో బరిలోకి దిగిన గోవా ఫుట్‌బాల్ క్లబ్ జట్టు మ్యాచ్‌పై సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శించింది. నిర్ణీత సమయంలో గోవా 19 షాట్లు ఆడగా, బెంగుళూరు బుల్స్ 8 షాట్లు ఆడింది. లక్ష్యంపైకి 5 షాట్లు సంధించిన గోవా ఫుట్‌బాల్ క్లబ్ జట్టు అందులో మూడింటిని గోల్ పోస్ట్‌లోకి పంపించింది. కాగా ఇప్పటి వరకూ 7 మ్యాచ్‌లు ఆడిన బెంగుళూరు ఫుట్‌బాల్ క్లబ్ జట్టు అందులో 5 విజయాలు, ఒక పరాజయం, ఒక డ్రాతో 16 పాయింట్లు ఖాతాలో వేసుకుని పట్టిక అగ్ర స్థానంలో కొనసాగుతోంది. మరోవైపు 7 మ్యాచ్‌ల్లో 2 విజయాలు, 2 పరాజయాలు, 3 డ్రాలు నమోదు చేసుకున్న గోవా ఫుట్‌బాల్ క్లబ్ జట్టు 9 పాయింట్లతో పట్టికలో 5వ స్థానంలో కొనసాగుతోంది.






## టీమిండియాకు ఘోర పరాభవం
# సొంత గడ్డపై వైట్‌వాష్
### సిరీస్‌ను 3-0తో దక్కించుకున్న న్యూజిలాండ్

**ఢిల్లీ:** సొంత గడ్డపై టీమిండియా ఘోర పరాభవాన్ని మూటగట్టుకుంది. న్యూజిలాండ్‌తో మూడో టెస్టులోనూ ఓడి స్వదేశంలో జరిగిన టెస్టులో తొలిసారి వైట్‌వాష్‌కు గురైంది. న్యూజిలాండ్ నిర్దేశించిన 147 పరుగుల లక్ష్య ఛేదనలో భారత్ 121 పరుగలకే కుప్పకూలింది. రిషబ్ పంత్ 64 పరుగులు చేయడం మినహా మిగిలిన వారు ఎవరూ రాణించ లేదు. దీంతో భారత్ 25 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. న్యూజిలాండ్ బౌలర్లలో అజాజ్ పటేల్ 6 వికెట్లు, గ్లెన్ ఫిలీప్ 3 వికెట్లు, మ్యాట్ హెన్రీ 1 వికెట్ పడగొట్టారు. కాగా తొలి రెండు మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించిన న్యూజిలాండ్ 3-0తో ఈ సిరీస్‌ను దక్కించుకుంది. కాగా లక్ష్యం చిన్నదే అయినప్పటికీ పిచ్ పూర్తిగా బౌర్లకు సహకరించడం వల్ల పరుగులు రావడం కష్టమైంది. ఇన్నింగ్స్ ప్రారంభంలో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ 11 పరుగులు, 2 ఫోర్లు బాది ఊపు మీద కనిపించాడు. ఇక బౌలర్లను ఒత్తిడిలోకి నెట్టే క్రమంలో భారీ షాట్‌కు ప్రయత్నింఇ క్యాచౌట్‌గా వెనుదిరిగాడు. దీంతో 13 పరుగులకే భారత్ తొలి వికెట్‌ను కోల్పోయింది. తర్వాత శుభ్‌మన్ గిల్ 1 బంతిని అంచనా వేయడంలో విఫలమై క్లీన్ బౌల్డ్ అయ్యాడు. కాసేపటికే స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ 1 పరుగు, యశస్వి జైస్వాల్ 5 పరుగులు, సర్ఫరాజ్ ఖాన్ 1 పరుగు చేసి పెవిలియన్‌కు క్యూకట్టారు. దీంతో భారత్ 29 పరుగులకే 5 వికెట్లు కోల్పోయింది.




ఈ సమయంలో పీకల్లోతు కష్టాల్లో ఉన్న టీమిండియాను రిషబ్ పంత్ ఆదుకున్నాడు. జడేజా 64 పరుగులతో కలసి 42 పరుగుల విలువైన భాగస్వామ్యం నిర్మించాడు. దీంతో భారతన కోలుకుందని అనిపించింది. కానీ అజాజ్ పటేల్ బౌలింగ్‌లో జడ్డూ ఔటయ్యాడు. ఆ తర్వాత కాసేపటికి రిషబ్ పంత్ కూడా పెవిలియన్ చేరాడు. ఇక పంత్ ఔటయ్యాక టీమిండియా వికెట్లు టపటపా కూలాయి. దీంతో భారత్ తొలిసారి స్వదేశంలో టెస్టు సిరీస్‌లో వైట్‌వాష్‌కు గురైంది. అంతకు ముందు 9 వికెట్ల నష్టానికి 171 పరుగులతో మూడోరోజు ప్రారంభించిన న్యూజిలాండ్ మరో3 పరుగులకే ఆఖరి వికెట్‌ను కూడా కోల్పోయింది. రెండో ఇన్నింగ్స్‌లో విల్ యంగ్ 51 పరుగులతో ఒక్కడే రాణించాడు. దేవన్ కాన్వే 22 పరుగులు, రచిన్ రవీంద్ర 4 పరుగులు, డారిల్ మిచెల్ 21 పరుగులు, టామ్ బ్లండెల్ 4 పరుగులు, గ్లెన్ ఫిలీప్ 26 పరుగులు, ఇష్ సోధి 8 పరుగులు, మ్యాట్ హెన్రీ 10 పరుగులు చేసి తేలిపోయారు. టీమిండియా బౌలర్లలో జడేజా 5 వికెట్లు, అశ్విన్ 3 వికెట్లు, వాషింగ్టన్ సుందర్, ఆకాశ్ దీప్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు.

# ఈ వారం మార్కెట్‌కు 5 ఐపిఒలు

**ముంబై, నవంబరు 3:** మార్కెట్ స్థితిగతులతో సంబంధం లేకుండా ప్రతివారం కొత్త ఐపిఒలు క్యూ కడుతూనే ఉన్నాయి. ఎన్నో అంచనాల మధ్య వస్తున్న కొన్ని ఐపిఒలు ఇన్వెస్టర్లకు చేదు అనుభవాన్ని మిగిలిస్తుంటే, కొన్ని చిన్న కంపెనీలు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. వచ్చే వారం కూడా మరో 5 ఐపిఒలు ప్రైమరీ మార్కెట్లోకి వచ్చేందుకు సిద్ధమయ్యాయి. అందులో స్విగ్గీ సహా మరో నాలుగు మెయిన్ బోర్డు ఐపిఒలు కాగా, ఎన్ఎంఇ సెగ్మెంట్‌కు చెందిన ఐపిఒ ఒకటి ఉంది. ఆఫ్కాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఈ వారం స్టాక్ ఎక్ఛేంజీల్లో లిస్ట్ కానుంది. ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగ్గీ ఐపిఒ రూ.11,327 కోట్ల ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ నవంబరు 6 నుంచి 8 వరకు అందుబాటులో ఉంటుంది. ధరల శ్రేణిని రూ.371-390గా కంపెనీ నిర్ణయించింది. తాజా షేర్ల జారీ ద్వారా రూ.4,499 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా 17.5 కోట్ల షేర్లు కంపెనీ విక్రయించనుంది. ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను అనుబంధ సంస్థలు, టెక్నాలజీ, బ్రాండ్ ప్రమోషన్‌కు పెద్ద మొత్తంలో ఖర్చు చేయనుంది.




పునరుత్పాదక రంగానికి చెందిన ఆక్మే సోలార్ హోల్డింగ్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ నవంబరు 5న ప్రారంభమై 8న ముగియనుంది. ధరల శ్రేణిని రూ.275-389గా నిర్ణయించింది. తాజా షేర్ల జారీ ద్వారా రూ.2,395 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా రూ.505 కోట్లవిలువైన షేర్లు మొత్తం కలిపి రూ.2900 కోట్లు సమీకరించనుంది. ఐపిఒ నిధులను రుణాలు తిరిగి చెల్లింపుల కు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు కంపెనీ వినియోగించనుంది. ఆరోగ్య సేవల రంగంలో టెక్నాలజీ ఆధారిత సేవలందించే సాగిలిటీ ఇండియా ఐపిఒ రూ.2,107 కోట్లు మార్కెట్ల నుంచి సమీకరించనుంది. 5న సబ్‌స్క్రిప్షన్ ప్రారంభంకానుంది. ధరల శ్రేణిని రూ.28-30గా నిర్ణయించింది.

పూర్తి ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లను విక్రయించనున్నారు. ఇష్యూ వల్ల కంపెనీకి ఎలాంటి నిధులూ రావు. ప్రముఖ ప్రైవేటు బీమా సంస్థ నివా బుపా హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ రూ.2,200 కోట్లు సమీకరించాలనే లక్ష్యంతో 7న సబ్‌స్క్రిప్షన్‌కు వస్తోంది. 11న ముగుస్తుంది. రూ.800 కోట్లు తాజా షేర్ల జారీ ద్వారా రూ.1400 కోట్లు ఆఫర్ ఫర్ సేల్ రూపంలో సమీకరించనున్నారు. నాలుగు మెయిన్‌బోర్డు ఐపిఒలతో పాటు నీలమ్ లెనిన్స్ ఎస్ఎంఇ సెగ్మెంట్‌లో ఐపిఒకు రానుంది.

# జివిఎ లక్ష్యసాధనకు భారత్‌లో కొలువులు పెరగాలి
### గోల్డ్‌మ్యాన్‌శాక్స్ నివేదిక

**న్యూఢిల్లీ, నవంబరు 3:** భారత్‌లో స్థూలవిలువల జోడింపు (జివిఎ) పెరిగి 6.5శాతానికి రావాలన్న లక్ష్యం విధిస్తే 2025నుంచి 2030 వరకూ కూడా పది మిలియన్ల కొత్త ఉద్యోగాలు సృష్టించాల్సి ఉంటుందని గోల్డ్‌మ్యాన్‌శాక్స్ వెల్లడించింది. అలాగే సబ్సిడీతో కూడిన పక్కాగృహాలు, రియల్ ఎస్టేట్‌రంగానికి మేలు చేస్తాయని, 80శాతం కార్మికశక్తిని రియాల్టీ రంగమే వినియోగించుకుంటున్నదని, నిర్మాణరంగం పుంజుకుంటే ఉపాధి అవకాశాలు అవే పెరుగుతాయని గోల్డ్‌మాన్ శాక్స్ అంచనావేసింది. ద్వితీయ, తృతీయశ్రేణి నగరాల్లో ఐటి హబ్‌లను ఏర్పాటుచేయడం ద్వారా గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు ఏర్పాటు చేసి వృత్తినైపుణ్యాలను పెంచాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. చిన్న నగరాల్లో వీటిని ఏర్పాటు చేయడం వల్ల ప్రథమ శ్రేణి అర్బన్ కేంద్రాలపై ఒత్తిడి తగ్గుతుందని, ఇప్పటివరకూ ఉపాధి అవకాశాలు లేని ప్రాంతాల్లోకూడా ఉపాధి లేదా ఉద్యోగావకాశాలు పెరుగుతాయని అంతర్జాతీయ రేటింగ్స్ సంస్థ అభిప్రాయపడింది. కార్మిక అనుసంధానిత ఉత్పత్తిరంగాలకు అంటే టెక్స్‌టైల్స్, ఫుడ్‌ప్రాసెసింగ్, ఫర్నిచర్ రంగాల్లో చేపట్టే కీలక కార్యాచరణతో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. తద్వారా తక్కువ, మధ్యస్థాయి నైపుణ్యాలున్న వర్కర్లకు కూడా ఉద్యోగాలు లభిస్తాయి. అలాగే ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకాలను మూలధన వ్యయం అధికంగా ఉన్న పరిశ్రమలకు అనుసంధానం కూడా చేయాలని, తద్వారాటెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్, టాయ్స్, తోళ్ల ఉత్పత్తులకు కూడా అందిస్తే ఆర్థిక వృద్ధి మరింత వేగవంతం అవుతుందని అంచనావేసింది. భారత్‌లో వాస్తవానికి 67శాతం ఉద్యోగాలు ఉత్పత్తి, కార్మిక అనుసంధానిత రంగాల్లోనే ఉన్నాయి. గడచిన రెండు దశాబ్దాల్లో భారత్ 19.6 కోట్ల ఉద్యోగాలను కల్పించినట్లు ప్రకటించింది. వీటిలో మూడింట రెండొంతులు గత దశాబ్దంలోనే జరిగాయని చెప్పింది. వ్యవసాయరంగం నుంచి నిర్మాణరంగం, సేవా రంగాలకు కార్మికులు ఎక్కువ వలసలు కూడా వెళ్లారు. మొత్తం ఉద్యోగాల్లో 13 శాతం నిర్మాణరంగంలోనే ఉన్నారు. అలాగే రియల్‌ఎస్టేట్, మౌలికవనరులు రంగంలో ఎక్కువ పెట్టుబడులు కూడా పెరుగుతాయని గోల్డ్‌మాన్‌శాక్స్ అంచనావేసింది. కార్మిక భాగస్వామ్యం 50నుంచి 2024నాటికి 60శాతానికి కూడా పెరిగింది. ఎక్కువగా మహిళా కార్మిక భాగస్వామ్యం పెరిగింది. మొత్తంగాచూస్తే స్థూల విలువల జోడింపు పెరగాలంటే అదనపు ఉపాధి అవకాశాలు తప్పనిసరి అని గోల్డ్‌మ్యాన్‌శాక్స్ అంచనావేసింది.




## వాణిజ్యం

# భారత్ ఆర్థికవృద్ధి 6.8%
### యుఎన్‌సిటాడ్ అంచనా

**ముంబయి, నవంబరు 3:** భారత్ ఆర్థిక వ్యవస్థ 2024 సంవత్సరంలో 6.8 శాతం వృద్ధి నమోదు చేస్తుందని ఐక్య రాజ్యసమితి వాణిజ్యం, అభివృద్ధి విభాగం గుర్తించింది. 2024లో వెలువరించిన తాజా వాణిజ్య వృద్ధి నివేదికలో భారత్ వివరాలను పొందుపరిచింది. ప్రస్తుతవిస్తరణ అనేది ప్రభుత్వ, ప్రైవేటు పెట్టుబడులు, వినియోగరంగంలో కూడా భారీ వ్యయాలు కనిపిస్తుండటంతో ఆర్థికవృద్ధి పెరిగే అవకాశాలున్నాయని, వీటికితోడు సేవలరంగ ఎగుమతులు కూడా భారీగా వృద్ధి చెందుతున్నందున ఆర్థికవృద్ధి 6.8శాతానికి చేరుతుందని వెల్లడించింది. వచ్చే ఏడాది ఇదే తీరుతో 6.3శాతం వరకూ వెళుతుందని కూడా అంచనావేసింది. ఆ తర్వాత ఉత్పత్తులను అనుసరించి వృద్ధి సూచీలు నమోదవుతాయని వెల్లడించింది. రసాయనాలు, ఫార్మాస్యూటికల్స్ వంటి వాటిలో వృద్ధినమోదవుతుంది. కరెంటుఖాతా లోటు కూడా కొంతమేర కుదించుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. శిలాజ ఇంధనాల దిగుమతి బిల్లులు కొంత మేర పెరిగే అవకాశం ఉందని అంచనా. ఇంధన వినియోగంలోనే ప్రపంచంలో మూడో అతిపెద్ద దేశంగా ఉన్న భారత్ దేశీయ శిలాజ. ఇంధనాలు, ద్రవరూప ఇంధనాలు సరఫరా కారణంగా ఆర్థికవృద్ధి పెరిగే అవకాశం ఉందని అంచనావేసింది. అలాగే ద్రవ్యోల్బణం కూడా ఈ ఏడాది చివరినాటికి నాలుగుశాతంగా ఉంటుందని రిజర్వుబ్యాంకు అంచనాల అంచనాలకు అనుగుణంగానే ద్రవ్యోల్బణం ఉండవచ్చని కూడా యుఎన్‌సిటిఎడి(యుఎన్ సిటాడ్) అంచనావేసింది. తన బాండ్ల కొనుగోలుచేటును కూడా పునఃసమీక్షించి మానిటరీ పాలసీలో కొంత సరళీకృతవిధానాలు అంటే సడలింపులు ఇస్తే వృద్ధి మరింతగా పెరుగుతుందని, అంచనా వేసింది. గత ఏడాది భారత్ ఆర్థికవృద్ధి 7.7శాతంగా ఉంటుందని అంచనావేసింది. ఇటీవలి సంవత్సరానికి సంబంధించి జిడిపి వృద్ధిపరంగా ఆరుశాతంగా ఉంటుందని అలాగే ద్రవ్యోల్బణం నాలుగు శాతానికి మించి ఉండక పోవచ్చని యుఎన్‌సిటాడ్ అంచనా వేసింది.



# ఎన్ఎస్ఇ మొబైల్ యాప్ లాంచ్

**న్యూఢిల్లీ, నవంబరు 3:** నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ మొబైల్ యాప్‌ను లాంచ్‌చేసింది. దీంతో పాటు తన వెబ్‌సైట్ సేవల్ని మరింత మెరుగుపర్చింది. ఇప్పటి వరకు కేవలం ఆంగ్లంలోనే అందుబాటులో ఉన్న వెబ్‌సైట్ సేవల్ని మరిన్ని భాషలకు విస్తరించింది. తెలుగు సహా11 ప్రాంతీయ భాషల్లోకి అందుబాటులోకి తెచ్చింది. దీంతో ఇన్వెస్టర్లు సులభంగా డేటాను యాక్సెస్ చేసే సదుపాయం లభించింది. ఎన్ఎస్ఇ మొబైల్ అప్లికేషన్‌ను ఆండ్రాయిడ్, ఐఫోన్ యూజర్లు యాక్సెస్ చేయొచ్చు. పెట్టు బడిదారులు సురక్షితమైన సమాచారాన్ని యాప్ ద్వారా సులభంగా తెలుసుకోవచ్చు. ఇందులోనే ఇండెక్స్ ఓవర్‌వ్యూలు, మార్కెట్ అప్‌డేట్లు, ట్రేడింగ్ వాల్యూమ్‌లు, నిఫ్టీ50 పర్‌ఫార్మెన్స్ ఇండికేటర్లు, స్టాక్ సెర్చ్ క్యాపబులిటీస్, కస్టమైజ్డ్ వాచ్‌లిస్ట్లు ఇలా అనేక విషయాలు తెలుసుకోవచ్చు. దీంతో పాటు ఆప్షన్ ట్రేడింగ్‌కు సంబంధించిన కాల్స్, పుట్స్ లాంటి మొత్తం డేటా ఉంటుందని ఎన్ఎస్ఇ తెలిపింది. నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్‌లో తెలుగుతో పాటు అస్సోం, బెంగాలీ, కన్నడ, మలయాళం, ఒడియా, పంజాబీ, తమిళం, హిందీ, మరాఠీ, గుజరాత్ భాషల్లో అందుబాటులోకి వచ్చింది. వివిధ ప్రాంతాల్లోని పెట్టుబడిదారులకు ఎలాంటి భాషాపరమైన సమస్యలు ఎదురవ్వకుండా ఉండేందుకు ఈ మార్పులు సహాయపడనున్నాయి.




# 43% పెరిగిన మెటా ఇండియా నికరలాభాలు

**న్యూఢిల్లీ, నవంబరు 3:** ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా ఇండియా నికరలాభాలు 43శాతం పెరిగాయి. మెటా ఇండియా నికకరలాభం 504.93 కోట్ల రూపాయలుగా ఉంది. ఇక రాబడులపరంగా చూస్తే 9.3శాతం పెరిగాయి. 3034.8 కోట్లుగా ఉన్నట్లు వెల్లడించింది. గత ఏడాది మెటా రాబడులు 2775.7 కరోట్లుగా మాత్రమే ఉన్నాయి. వ్యాపార ప్రకటనల ద్వారా రాబడులు 24శాతం పెరిగి 22,730.7 కోట్లకు చేరాయి. అదే గత ఏడాది 18,308 కోట్లు మాత్రమే ఆర్జించింది. ఇక గతేడాది రాబడుల గణాంకాలు 6120 కోట్లుగా ఉన్నాయి. మెటా ఇండియాకు వ్యాపార ప్రకటనల ఆదాయమే వెన్నెముక. 1817.5 కోట్లుగా ఉంది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, మెసెంజర్లలో కూడా వాణిజ్య ప్రకటనల రాబడులు పెరిగాయి. వీటికి అనుబంధంగా ఉన్న థర్డ్‌పార్టీ సైట్లు, మొబైల్ అప్లికేషన్లలో కూడా యాడ్స్ డిస్ప్లే పెరుగుతూ రాబడులు కూడా మాతృసంస్థకు పెంచాయి. ఇక రాయల్టీ చెల్లింపులు 95.1శాతం పెరిగి 17,887 కోట్లుగా ఉన్నాయి. మౌలికనవరులపరంగా కూడా 89శాతం పెరిగి 2922.2 కోట్లుగా ఉన్నట్లు మెటా సంస్థ ప్రకటించింది. అలాగే మెటా ఇండియాకు మొత్తం వ్యయాలు కూడా రెండుశాతం పెరిగాయి. 2349.6 కోట్లుగా ఉన్నాయి. గత ఏడాది మొత్తంగా చూస్తే 2294.3 కోట్లుగా ఉన్నట్లు కంపెనీ ప్రకటించింది. ఉద్యోగుల ప్రయోజనాలు చెల్లింపులు కూడా 7.8శాతం పెరిగి 476.2 కోట్లుగా ఉన్నాయి. భారత్‌లో మరింతగా విస్తరించేందుకు వీలుగా మెటా సంస్థ ఉద్యోగులకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.